21-12Pg1exHNMWJQE.qxd:21-12Pg1exHNMWJQE.qxd 1/1/02 6:36 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 320 పేజీలు: 16 వెల: 8.00



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం


# వృద్ధిచేస్తే విషప్రచారమా!



శనివారం తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర అవార్డులు అందజేస్తున్న సిఎం చంద్రబాబు

అభివృద్ధి యజ్ఞానికి అడ్డుపడుతున్న రాక్షసులు

రుషికొండకు బోడిగుండుకొట్టి యోగాపై విమర్శలా?


పిపిపి గురించి తెలిసే మాట్లాడుతున్నారా?

వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

అనకాపల్లి జిల్లా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో సిఎం చంద్రబాబు

**తాళ్లపాలెం(అనకాపల్లి), డిసెంబరు 20 ప్రభాతవార్త:** రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పుతేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలుమురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69రాష్ట్రస్థాయి, 1,257జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర

>>2



శనివారం విశాఖలో మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి బండి సంజయ్

## మెరుగుపడిన 'గ్రీవెన్స్' నిర్వహణ



టిడిపి జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి లోకేష్

పార్టీ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలి: మంత్రి లోకేష్

**విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అందరికీ పార్టీనే సుప్రీం అని, పార్టీ ఆదేశాలను ప్రతిఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ టిడిపి జోనల్ కోఆర్డినేటర్లను

>>2

ఐదు జిల్లాల్లో రూ. 7,910 కోట్లతో నిర్మాణం: డిసిఎం పవన్



శనివారం పెరవలిలో 'అమరజీవి జలధార'కు శంకుస్థాపన చేస్తున్న డిసిఎం పవన్ తదితరులు

## జలధారతో తీరప్రాంతానికి లబ్ధి

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబరు 20,ప్రభాతవార్త:** అమరజీవి జలధార ద్వారా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల పరిధిలో 7,910 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో జరిగిన 'అమరజీవి జలధార' శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ ఈ ప్రాజెక్టుల ద్వారా వచ్చే 35ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చాలని సంకల్పించామని ముఖ్యంగా ఉమ్మడి గోదావరిజిల్లాల్లో తీర ప్రాంతం వెంబడి నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఎక్కువ శాతం తీరప్రాంతాలను కలిపేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. 2027 నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అమరుడైన పొట్టి శ్రీరాములుని సదా స్మరించుకోవాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు అమరజీవి జలధారగా నామకరణం చేశాం అన్నారు.ఉమ్మడి గోదావరి జిల్లాల్లో భూగర్భజలాలు కలుషితమైపోయాయని స్వచ్ఛమైన తాగు నీరు కావాలంటే డబ్బుపోసి కొనుక్కోవాల్సిన దుస్థితి

>>2

75 లక్షల మంది విద్యార్థులకు

## ఆరోగ్య పరీక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో సిఎం ముఖాముఖి

2లో



రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో సిఎం చంద్రబాబు



## దుబాయ్‌లో మంత్రి నిమ్మల

పలు కార్యక్రమాలకు హాజరు

**సచివాలయం, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రవాసాంధ్రుల ఆత్మీయతకు దుబాయి వేదికగా నిలిచింది. తెలుగు ఎన్నారైల ఆహ్వానం మేరకు రెండు రోజుల పాటు దుబాయిలో జరుగుతున్న పలు కార్యక్రమాల్లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ పాల్గొనున్నారు.శనివారం తెల్లవారు

>>2

31తో స్త్రీ పథకం

## ముగింపు

**విజయవాడ, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** నమోదు కాని సంస్థలు, కార్మికులను సామాజిక భద్రత పరిధిలోకి తీసుకొచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసి)స్ప్రీ పథకం- 2025 పథకం ఈ నెల డిసెంబర్ 31తో ముగియనుంది. జూలై 1న ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు పెద్ద సంఖ్యలో సంస్థలు, కార్మికులు పేర్లు నమోదు చేసుకున్నారు. ఏపీలో సుమారు 2.5 లక్షల మంది కార్మికులు ఈఎస్ఐసిలో చేరారని, దీంతో వారికి ఆరోగ్యసేవలు, సామాజిక భద్రత లభిస్తున్నాయని ESIC ఏపీ ప్రాంతీయ డైరెక్టర్ మల్ల రామారావు తెలిపారు. అలాగే, 2,000కు పైగా సంస్థల

>>2



## బీహార్ నుంచి బెంగాల్‌కు గంగలా బిజెపి ప్రవాహం

7లో

జంగిల్‌రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కలిగించాలి: ప్రధాని మోడీ



## మంచు ముంపు

పొగమంచు పొరల కింద కరుగుతున్న భారతం

ఢిల్లీలో పలు విమానాలు, రైళ్లు రద్దు

ఆగ్రాలో తాజ్‌మహల్ 'అదృశ్యం'

బెంగాల్‌లో ప్రధాని హెలికాప్టర్ దారిమళ్లింపు

ఉత్తరాదిలో చలి మరింత అధికం

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:**ఉత్తర భారతావనిని పొగమంచు కమ్మేసింది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు అలముకుంటోంది. రెండు మూడు అడుగుల దూరంలో ఎదురుగా ఏముందో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. పంజాబ్ నుంచి ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, బెంగాల్, అసోం తదితర రాష్ట్రాలలో చలి తీవ్రత పెరిగింది. అలాగే పంట వ్యర్థాల తగలబెట్టడంతో వాయుకాలుష్యం

>>2





ఎల్ఐసి వారి జీవన్ లాభ్

ఆకర్షణీయమైన రాబడులతోపాటు జీవిత బీమా రక్షణ

| పాలసీ గడువు | ప్రీమియం చెల్లింపు గడువు |
|---|---|
| 16 | 10 |
| 21 | 15 |
| 25 | 16 |

పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్ ప్లాన్

Plan No.: 736 UIN No.: 512N304V03

- కనీస జీవిత బీమా మొత్తం : ₹200,000/-.
- గరిష్ఠ జీవిత బీమా మొత్తం : పరిమితి లేదు
- కనీస ప్రవేశ వయసు : 8 ఏళ్ళు
- గరిష్ఠ ప్రవేశ వయసు : పాలసీ గడువు 25/21/16 ఏళ్ళకు 50/54/59 ఏళ్ళు

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

ప్రొడక్ట్‌లో అంచనావేసిన బోనస్‌ల యొక్క నష్ట కారకాలు గ్యారంటీ అయినవి కావు.
గత పనితీరు భవిష్యత్తు బోనస్‌లను సూచించాలని లేదు మరియు ఈ ప్రొడక్ట్‌లు పెట్టుబడులు, ఖర్చుల నిర్వహణ, మోర్టాలిటీ మరియు ల్యాప్స్‌ల పరంగా ఇన్సూరర్ యొక్క మొత్తం పనితీరుకు లోబడి ఉంటాయి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/P1/2024-25/52/Tel

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ లేదా దాని అధికారులు బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడిపెట్టడం, మొత్తాలను రిఫండ్ చేయడం లాంటి పనులు చేపట్టరు. ఇలాంటి ఫోన్ కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

21-12pg2exHMNWJQE.qxd:21-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1





పొగమంచు కారణంగా ప్రధాని ప్రయాణించిన హెలికాప్టర్‌ను కోల్‌కతాలోనే నిలిపిన అధికారులు



శనివారం తాళ్లపాలెం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర సభకు హాజరైన అశేష ప్రజానీకం



తాళ్లపాలెంలో పొడి, తడి చెత్త డబ్బాలను అందించి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# మంచు ముంపు

>> తీవ్రస్థాయిలో ఉంది. పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పదుకు పైగా విమానాలు రద్దు కాగా, పలు విమానాల రాకపోకలు ఆలస్య మవుతున్నాయి. అలాగే రైళ్ల రాకపోకలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీతోపాటు ఉత్తరాది రాష్ట్రాల్లో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. రోడ్డు రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఢిల్లీ - ఆగ్రా జాతీయ రహదారిపై పరిస్థితి దారుణంగా ఉంది. 50మీటర్ల దూరంలో ఉన్న వాహనం కూడా కనిపించని పరిస్థితి ఏర్పడింది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. మరో వైపు ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) పడిపోతుండటంతో జనం అనారోగ్యాలపాల వుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా స్కూళ్లకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో విద్యా సంస్థలలో ఎయిర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, అస్సాం తదితర ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధానంగా రైలు, రోడ్డు రవాణాపై తీవ్ర ప్రభావం పడింది. పలు రైళ్లు రద్దు కాగా, మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఓ వైపు పొగమంచు, మరోవైపు పెరిగిన చలితీవ్రతతో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రాని పరిస్థితి నెలకొంది. సాధారణ జనజీవనానికి తీవ్ర ఇబ్బంది పరిస్థితి నెలకొంది.

**తాజ్‌మహల్ అదృశ్యం:** అటు ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను పొగమంచు కప్పేసింది. పొగమంచు కారణంగా వ్యూపాయింట్ నుంచి తాజ్ అందాలను చూడలేకపోతున్నామని పర్యాటకులు వాపోతున్నారు. తాజ్ మహల్ అందాలను కనులారా వీక్షి చాలని వేల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న సందర్శకులు, పొగమంచు కారణంగా ఏమీ కనిపించకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. శనివారం ఉదయం పొగమంచు తాజ్ మహల్‌ను కమ్మేసిన దృశ్యాన్ని ఓ పర్యాటకుడు వీడియో తీసి సోషల్ మీడి యాలో పోస్ట్ చేశారు. వ్యూపాయింట్ నుంచి చూస్తే తెల్లటి పొగమంచు తప్ప తాజ్ కనిపించలేదని ఆయన పేర్కొన్నారు. ఆ వీడియో చూసిన నెటిజన్లు అక్కడ తాజ్ మహల్ ఎక్కడుందంటూ కామెంట్లు పెడుతున్నారు. శనివారం ఉదయం తాజ్‌మహల్ ప్రధాన ద్వారం వద్ద నిలబడినా లోపల ఉన్న కట్టడం కనిపించలేదు. దీంతో పర్యాటకులు దీనిని "తాజ్ మహల్ అనాలా? లేక 'ఫాగ్ మహల్ అనాలా?' అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు.

**ప్రధాని హెలికాప్టర్ మళ్లింపు:** ప్రధాని మోదీ శనివారం ఉదయం 11గం.ల సమయంలో కోల్‌కతా ఎయిం పోర్ట్ నుంచి నదియా జిల్లాలోని తహెర్‌పూర్‌కు హెలికాప్టర్లో బయలుదేరి వెళ్లారు. పొగమంచు కార ణంగా ల్యాండింగ్‌కు సాధ్యం కాలేదు. భారీ పొగమంచు కారణంగా విజిబిలిటీ తగ్గడంతో హెలికాప్టర్ కొద్దిసేపు అదే ప్రాంతంలో చక్కర్లు కొట్టి తిరిగి కోల్‌కతా విమానాశ్రయానికి వెళ్లాల్సి వచ్చింది. పొగ మంచు కమ్ముకుడటంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు.

## నేడు పల్స్ పోలియో: కాకినాడలో ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్

**విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఏపీలోని కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలని కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్‌లలో పోలియో చుక్క లు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందజేసిన 98,99,300 డోస్ లను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షి చేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు.

**పల్స్ పోలియోను విజయవంతం చేయాలి: మంత్రి సత్యకుమార్:** ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చి భాగస్వాములు కావాలని కోరారు. వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

# దుబాయ్‌లో మంత్రి నిమ్మల

>> జామున దుబాయ్ విమానాశ్రయానికి చేరుకున్న వీరికి ఏపి ఎన్నార్టీఎస్-ఎన్నారై డివిజన్, దుబాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. మొదటి రోజు దుబాయ్ ది ఫస్ట్ కలెక్షన్ బిజినెస్ హోటల్‌లో నిర్వహించిన 'గ్రీట్ అండ్ మీట్' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, టిడి జనార్దన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రెండో రోజు ఆదివారం దుబాయ్ తెలుగు మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లోనూ పాల్గొనున్నారు. ఈ సందర్భంగా అబుదాబిలోనూ మంత్రి నిమ్మల రామానాయుడికి తెలుగు ప్రజలనుంచి అపూర్వ ఆదరణ లభించింది. అక్కడ నివసిస్తున్న ప్రవాసులు ఆయనను ఆత్మీయంగా కలిసి, తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, జల వనరుల సమర్థ నిర్వహణపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రవాసులు ప్రశంసించారు. వారి సమస్యలు, సంక్షేమ అంశాలపై మంత్రి ఆసక్తిగా స్పందిస్తూ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రానికి దూరంగా ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని హృదయపూర్వకంగా కోరుకుంటున్న ప్రవాసుల భావోద్వేగాలను మంత్రి గుర్తించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో, ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ ఉపయోగపడేలా అమలవుతున్నాయని మంత్రి వివరించారు. మంత్రి నిమ్మల రామానాయుడితో జరిగిన ఈ భేటీ ప్రవాస తెలుగు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపగా, రాష్ట్రంతో తమ అనుబంధాన్ని మరింత బలపరిచిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మెరుగుపడిన 'గ్రీవెన్స్' నిర్వహణ

>> ఆదేశించారు. మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టిడిపి జోనల్ కోఆర్డినేటర్లతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. జవాబుదారీతనంలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ నిర్వహణ మెరుగుపడింది. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేలా జోనల్ కోఆర్డినేటర్లు చొరవ చూపాలి. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల అమలుతీరును క్షేత్రస్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు పర్యవేక్షి చాలి. ఏమైనా లోటుపాట్లు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలి. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అనుబంధ కమిటీల నియామకాలను త్వరితగతిన పూర్తిచేయాలి. మిగిలిన సంస్థాగత కమిటీల నియామకం కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాకు అదనంగా 200 నూతన పెన్షన్లు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. పింఛన్ల మంజూరు కోసం ప్రజలనుంచి దరఖాస్తులు అత్యధికంగా అందుతున్నట్లు జిల్లా కలెక్టర్ల సమీక్ష సమావేశంలో సీఎం దృష్టికి పలువురు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లాలో పింఛను అత్యవసరం అని భావించే వారిని గుర్తించి ఒక్కో జిల్లాకు 200 పింఛన్లను మంజూరు చేయాలని కలెక్టర్లకు సీఎం సూచించినట్లు తెలిసింది. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులతో కలిసి కలెక్టర్లు దరఖాస్తుల్లో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించినట్లు సమాచారం. నూతన పింఛన్ల మంజూరులో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, కేన్సర్ రోగులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. నూతన పింఛన్లను ఉగాది నుంచి అమల్లోకి వచ్చేలా అర్హుల ఎంపికప్రక్రియను సిద్ధం చేసేందుకు కలెక్టర్లకార్యాలయాల సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.

# వృద్ధిచేస్తే విషప్రచారమా!

>> అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు:** "ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదు" అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ:** "గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పరిశ్రమల హాబ్‌గా అనకాపల్లి:** "గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హాబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం తిలినితిశికు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

**ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది**

"కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. ఎస్ఐపీబీ ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో విగిశిది గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

## 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**తాళ్లపాలెం(అనకాపల్లి), డిసెంబరు 20 ప్రభాతవార్త:** చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని శనివారం సిఎం ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. డబ్బులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలతో మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. తల్లితండ్రులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థులపైనే ఆశలు పెట్టుకుంది. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. విద్యార్థులు నాలెడ్జి ఎకానమీలో భాగం కావాలి. మంచి ఉపాధి, ఉద్యోగాల్లో విద్యార్థులంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కొన్ని ఆలోచనలు అందరిలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయి. అలాంటి కార్యక్రమమే ముస్తాబు. అందుకే దీన్ని అన్ని చోట్ల అమలు చేయాలని నిర్ణయించాం." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జలధారతో తీరప్రాంతానికి లబ్ధి

>> వచ్చిందన్నారు.మళ్లీ తాము అధికారంలోకి వస్తాం మీ అంతు చూస్తాం అని కొంతమంది వైసీపీ నాయకులు బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారని పనులు చేస్తే కాంట్రాక్టర్లను జైల్లో పెడతామని బెదిరిస్తున్నారంటూ దుయ్యబట్టారు. వారందరికీ ఒకటే చెబుతున్నాం మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంటే కరెక్ట్ అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయడం చాలా సహజం.ఆ విమర్శలు నిర్మాణాత్మకమైన విమర్శలుగా ఉండాలి అంతే తప్పితే గీతదాటి మాట్లాడతాం అంటే చేతిలో గీతలు మాయమయ్యేలా చేస్తామని హెచ్చరించారు.కొంతమంది నాయకులు ఎంత దిగజారి రాజకీయాలు చేస్తున్నారంటే పిఠాపురంలో చిన్న పిల్లల మధ్య సామాజికవర్గాల పేరిట చిచ్చు పెట్టారు. అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా? రాజకీయం చేయడానికి వేరే దారులే లేవా ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నేను తగ్గాను కనుకే పల్లెపండగ 1.0 కార్యక్రమం చేయగలిగామని, 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు,లక్ష ఫామ్ పాండ్లు, 22,500 మినీ గోకులాలు నిర్మించగలిగాం.10వేల ఎకరాల ఉద్యానవన పంటలకు చేయూత ఇవ్వగలిగాం.నేను తగ్గి రాష్ట్రాన్ని పెంచాను కనుకే ఈ రోజు ఈ అభివృద్ధి అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.గత ప్రభుత్వ నిరక్ష్యం కారణంగా 2024లో జల్ జీవన్ మిషన్ గడువు ముగిసేనాటికి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడాల్సిన వేల కోట్ల నిధులు నిరుపయోగంగా మిగిలిపోయాయన్నారు.పథకం గడువు ముగియడంతో ఆ నిధులు మురిగిపోయాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నేను ఢిల్లీ వెళ్లి కేం ద్రంలో ఉన్న పెద్దలతోచర్చించాం. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు గడువు పొడిగించేందుకు ఒప్పిం చామ న్నారు.ఈ రోజు రాష్ట్రానికి ఇన్ని వేల కోట్లు తీసుకువస్తున్నామంటే దానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.ఆయన సంపూర్ణ సహకారంతో చంద్రబాబు అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు రెండవ దఫా విచారణ షురూ
### వరుస ప్రశ్నలతో ఎస్ఐబి మాజీ బాస్‌ను ఉక్కిరి బిక్కిరి చేసిన కొత్త సిట్ అధికారులు

**హైదరాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు రెండవ దఫా వి చారణ శనివారం మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎసిపి స్థాయి అధికారి నేతృత్వంలో సాగిన మొదటి విచారణలో ప్రభాకర్ రావు నుంచి ఆశించిన మేరకు సమాధానాలు రాని విషయం విదితమే. దీంతో సిటీ కొత్వాల్ సజ్జన్నార్ నేతృత్వంలో మరో సిట్ ఏర్పాటవడం విదితమే. ఇందులో ముగ్గు రు ఐపిఎస్ అధికారులతో పాటు సాంకేతిక అంశాలపై పట్టువున్న మరో ఐదుగురు అధికారులు వున్నారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావును మరో వార ం రోజుల పాటు తమ కస్టడీకి విచారణ నిమిత్తం ఇవ్వాలని పోలీసు శాఖ సుప్రీం కోర్టును కోరి అనుమతి పొందింది. ఈ అనుమతి శుక్రవారం నా డు రాగా వెంటనే సిట్ బృందం ప్రభాకర్ రావు విచారణపై ఎలా ముందుకు సాగాలనే దానిపై భేటీ అయ్యింది. అనంతరం శనివారం నాడు జూ బ్లీహిల్స్ ఎసిపి కార్యాలయంలో నిర్బంధించిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. దీని తరువాత సిట్ అధికారుల బృ ందం ప్రభాకర్ రావును ఏడు గంటల పాటు విచారించినట్లు తెలిసింది. మధ్యన ఒకసారి ఆయనను సిసిఎస్‌కు తరలించినట్లు సమాచారం. దీని త రువాత ఆయనను మళ్లీ జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి సుధీర్ఘంగా విచారించారని సమాచారం. మొదటి దఫా విచారణతో పోలిస్తే రెండవ దఫా విచారణలో ప్రభాకర్ రావును సిట్ అధికారులు వరుస ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఎలాంటి సంబ ంధం లేదని ప్రభాకర్ రావు చెబుతున్న మాటలను వమ్ము చేసే విధంగా సిట్ అధికారులు ఆయన ఎదుట ఆధారాలను వుంచారని తెలిసింది. సాం కేతికంగా ఈ కేసులో ప్రభాకర్ రావు దోషిగా వుండేలా ఈ ఆధారాలు వున్నాయని తెలిసింది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీ వి చారణకు సుప్రీం కోర్టు అనుమతించడం తెలిసిందే. ఆదివారం నాడు రెండవ రోజు విచారణ జరగనుంది. కాగా ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు ఆదే శాల మేరకు ఇంటి నుంచి భోజనంతో పాటు మందులు అందేలా చేశారు.

# బిజెపిలో చేరిన సీనియర్ నటి ఆమని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరింది. నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు.పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ తన మనసులోని మాటను పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు. మోదీ ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా, కేవలం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు.1992లో జంబలకిడిపంబ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆమని, ఆ తర్వాత తెలుగు చిత్రసీమలో అగ్ర నటిగా ఎదిగారు. శుభలగ్నం, మావిచిగురు, శుభ సంకల్పం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఈ నటి మిస్టర్ పెళ్లాం చిత్రంలో ఆమె నటనకు గాను ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది.

## రేపటి వరకే కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు గడువు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు, విలీన ప్రక్రియకు జిల్లాల నుంచి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపేందుకు ఆఖరి గడువు ఈ నెల 22వ తేదీగా ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉన్నతాధికారులకు గత రాత్రి మెమో జారీ చేశారు. గడువు దాటాక అందే ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోబోమని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## ఇండికేటర్లపై ఉన్నతస్థాయి కమిటీ

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** 2047 విజన్ లక్ష్యంగా కీ పర్ఫార్మెన్స్ ఇండికే టర్లపై ఉన్నతస్థాయి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులుగా ఆర్థికప్రణాళికశాఖ ముఖ్యకార్య దర్శి, ప్రణాళికశాఖ సంయుక్త కార్యదర్శి, సం బంధిత శాఖ కార్యదర్శి సభ్యులుగా కమిటీ పని చేస్తుంది. అన్ని శాఖల కెపిఐలపై ఈ కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన సూ చనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. నిర్దేశించిన కెపిఐ లక్ష్యాలను ఆయా శాఖలు సాధించేలా కమిటీ చూసుకోవాల్సి ఉంటుంది. 2047 నాటికి 42వేల డాలర్ల తలసరి సాధించడం, ప్రతియేటా 15శాతం వృద్ధిని సాధించడం లక్ష్యాలుగా నిర్దే శించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో 2047నాటికి రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపా లని కూడా నిర్దేశించుకున్నారు. ఈ అన్ని లక్ష్యాలుసాధించేందుకుగానూ శాఖలవారీ కెపిఐ లక్ష్యాలను కూడా నిర్దేశించారు. వీటిని సక్రమంగా సాధించేందుకుగానూ ఈకమిటీని ఏర్పాటు చేసి నట్లు సిఎస్ విజయానంద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## 31తో స్త్రీ పథకం ముగింపు

>> కు గత కాలపు బకాయిలు, పాత రికార్డుల పరిశీలన మినహాయింపుతో ఉపశమనం లభించిందన్నారు. 10మందికి పైగా ఉద్యోగులున్న సంస్థలకు వర్తింపు 10 మందికిపైగా ఉద్యోగులు ఉన్న ఫ్యాక్టరీలు, దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, థియేటర్లు, మాన్పవర్ ఏజెన్సీలు, ప్రైవేట్ విద్యాసంస్థలు తదితర సంస్థలు తప్పనిసరిగా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఈఎస్ఐసి అధికారులు సూచిస్తున్నారు.

## వారం - వర్జ్యం

21-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి ఉ.9.10
పూర్వాషాఢ రా.3.38, మూల కార్తె
వర్జ్యం : మ.12.14-1.57
దు.సా.4.08-4.53
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** ఇంటిలో తల్లి ఆరోగ్యం కొంతకలవర పెడుతుంది. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మిథునం:** శాస్త్ర, సాంకేతిక విషయాలయందు ఆసక్తి చూపుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. విందు,వినోదాలు

**సింహం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారు అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. వస్తు కొనుగోలు.స్వల్ప ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** సన్నిహితుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.వస్త్రలాభం.

**మకరం:** భూ సంబంధిత వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** సోదరుల నుండి స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. మిత్రుల కలయిక.

**మీనం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## నాణ్యమైన హెల్మెట్ ధారణపై విస్తృత ప్రచారం

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డుప్రమాదాల నివారణలోభాగంగా తిరుపతి నగరంలోజిల్లావ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ధరించి వాహనాలను నడపాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హితవుచేశారు. వాహనదారులు బాధ్యతతో ఈ హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్‌పై విస్తృత ప్రచారంలో భాగంగా శనివారం తిరుపతి జిల్లాలోని ఐటిసి పెట్రోల్ బంకు పోలీసులే నడుపుతున్న చోట నాణ్యమైన ఐఎస్ఐ మార్కు హెల్మెట్‌ల విక్రయ కేంద్రాన్ని ఎస్పీ సుబ్బరాయుడు ప్రారంభించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా,తిరుపతికి వచ్చిన యాత్రికులు కూడా ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ ధరించి బండి నడపాలని హితవు పలికారు.

# ఆ మూడురోజులే కీలకం!



- టోకెన్‌లున్నవారికే ఆలయంలోనికి అనుమతి
- జనవరి 2నుండి 8వరకు అందరూ దర్శనానికి రావచ్చు
- సకలసౌకర్యాలు.. పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో తలమునకలు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులు (ఈనెల 30,31-వైకుంఠ ఏకాదశి,ద్వాదశి,జనవరి 1)ఇప్పటికే జారీచేసిన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆ మూడురోజులు 1.75లక్షల టోకెన్లను ఇడిప్‌లో ఇప్పటికే గత నెలలో జారీచేసిన విషయం విదితమే. రాజ్యాంగహోదాలోని ప్రముఖులు, మాజీమంత్రులు, ఎంపిలు స్వయంగా వారి కుటుంబసభ్యులతో వస్తే వారికి వైకుంఠద్వార దర్శనాలనుకల్పించేందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఎంతో కీలకమైన ఆ మూడురోజులు దర్శన టోకెన్లు లేని భక్తులు తిరుమలకు వచ్చినా వారిని ఆలయంలోనికి అనుమతించరు. స్థానికంగా ఉన్న ఆలయాలు, పుణ్యతీర్థాలను సందర్శించుకోవచ్చు. ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకునేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగానే వారాంతం శుక్ర,శని,ఆదివారాలతోబాటు ప్రత్యేక పర్వదినాల్లో తిరుమలకు 1.50లక్షలమందికి పైగానే భక్తులు వస్తున్నారు. అలాంటిది పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ద్వారదర్శనాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తారు. వీరం దరికీ సాధారణ సర్వ దర్శనం కల్పించడం క్లిష్టమని భావించిన టిటిడి బోర్డు పూర్తిగా ఆన్‌లైన్ లోనే టోకెన్లు జారీ చేసింది. అ లాగే జనవరి 2వతేదీ నుండి 8వరకు రోజుకు 15వేల 300 రూపా యలు ప్రత్యేక దర్శనాలు టిక్కెట్లు, వెయ్యి శ్రీవాణి దర్శన టిక్కెట్లును ఇప్పటికే టిటిడి జారీచేసింది. ఇక స్థానిక భక్తులకు జనవరి 6,7,8తేదీలకు సంబంధించి వైకుంఠ దర్శనాలకు రోజుకు ఐదువేలమందికి 30వతేదీ ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తోంది. పది రోజులకు కలిపి సు మారుగా 9లక్షల మంది భకు_లకు దర్శనాలు చేయిం చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

**-జనవరి 2నుండి అందరికీ సర్వ దర్శనాలు:** తిరుమలేశుని ఆలయంలో ముక్తిమార్గం వైకుంఠద్వారం కోసం సామాన్యభక్తులు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక,కేరళ రాష్ట్రాలనుండి మహారాష్ట్ర నుండి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. ఇలా వచ్చే సామాన్యభక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు పూర్తిగా అన్ని రకాల దర్శనాలను, ఆఫ్ లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా రద్దుచేసింది. ఆస్థానంలో తిరుమలకు చేరుకున్న భక్తులను నేరుగా వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయం లోనికి అనుమతించ నున్నారు. ఏరోజుకారోజు సామాన్యభక్తులకు దర్శనాలు చేయించాలనే ప్రణాళికలు కూడా టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలతో, విజిలెన్స్ అధికారులతో కలసి కార్యాచరణ రూపొందించారు. ఈ నేపథ్యంలో జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు వైకుంఠద్వార దర్శనాలను సామాన్యభక్తులకు నిరంతరాయంగా, ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్ణయించారు. గత ఏడాది వరకంటే అమలైన విధానానికి భిన్నంగా ఈ ఏడాది పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేయడం విశేషం.

# మంచుపొగల మధ్య భారీ ప్రమాదం

## వాహనాలను ఢీకొన్న కారు - పామిడి శివార్లలో దుర్ఘటన
## వృద్ధదంపతుల మృతి - యువజంటకు తీవ్రగాయాలు



సంఘటనా స్థలంలో పూర్తిగా ధ్వంసమైన కారు

**పామిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** పట్టణ శివారు ప్రాంతం నీలూరు క్రాస్ జాతీయరహదారిపై శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకోగా కర్ణాటక చిక్‌బళ్ళాపూర్ వాసులైన ఏ.ఆర్.వెంకటాచార్ (66) అతని బార్య గీతమ్మ (58) దుర్మరణం చెందగా వారి కుమారుడు విష్ణు, డ్రైవర్ నరశింహ తీవ్రగాయాలపాలవ్వగా కోడలు అక్షిత స్వల్పగాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. సంఘటనకు సంబంధించి మృతుల బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి.. కర్ణాటక చిక్‌బళ్ళాపూర్ ప్రాంతం గావిగహళ్ళికి చెందిన ఏ.ఆర్.వెంకటాచార్ అతని బార్య గీతమ్మ వారి కుమారుడు కోడలు విష్ణు అక్షిత చిక్‌బళ్ళాపూర్ నుండి కారులో మంత్రాలయం వెళ్తుండగా నీలూరు క్రాస్ వద్ద వేకువజామున మంచుపొగలు అలుముకోవటం డ్రైవర్ నరశింహకు ముందు ఆగివున్న వాహనం కనిపించకపోవటంతో ఢీ వేగంగా ఢీ కొట్టడంతో కారు ముందుబాగం పూర్తిగా ద్వంసమైందన్నారు. ఘటనలో ఏ.ఆర్.వెంకటాచార్ అతని బార్య గీతమ్మ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ విష్ణు, నరశింహలను గుత్తి, అనంతపురం ప్రభుత్వాసుపత్రులకు తరలించి పోస్టుమార్టం నిమిత్తం మృతి చెందిన వారి మృతదేహాలను పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విష్ణు, నరశింహలు అపస్మారక స్థితిలో ఉన్నారని తెలిపారు. ఏ.ఆర్.వెంకటాచార్ వారి ప్రాంతంలోని ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు కాగా విష్ణు బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అని తెలియజేశారు. వేకువజామున దట్టంగా అలుముకున్న పొగమంచే ప్రమాదానికి ప్రధాన కారణం అంటూ పలువురు చర్చించుకుంటుండటం గమనార్హం. విషయం తెలుసుకున్న అనంతపురం ఎస్పీ జగదీష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన జరిగిన తీరుపై డిఎస్పీ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ రవిప్రసాద్‌ను అడిగి తెలుసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎబిసిడి అవార్డులు

- పోలీసు ప్రధాన కార్యాలయంలోఎబిసిడి పురస్కారాల కార్యక్రమం
- విజేతలను సత్కరించిన డిజిపి హరీశ్ కుమార్ గుప్తా
- మూడు త్రైమాసికాలకు గాను 13 కేసులను ఉత్తమమైనవిగా ఎంపిక

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు ఏబీసీడీ అవార్డులును డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ప్రకటించారు.ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు డీజీపీ స్వయంగా వాటిని అందజేసారు.గత మూడు త్రైమాసికాలకు గాను 13 కేసులను ఉత్తమమైనవిగా ఎంపిక చేసారు.సంబంధిత కేసులను సమర్ధవంతంగా నిర్వహించిన అధికారులకు అవార్డులు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో నేర పరిశోధన విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు 2025 సంవత్సరానికి గాను "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్" (ఏబీసీడీ) పురస్కారాలను ప్రదానం చేశారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా విజేతలకు అవార్డులతో పాటు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఏడాది మూడు త్రైమాసికాలకు సంబంధించి నేర పరిశోధనలో ఉపయోగించిన సాంకేతిక పద్ధతులు, వినూత్న విధానాలపై సీఐడీ డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో 4, రెండో త్రైమాసికంలో 4, మూడో త్రైమాసికంలో 5 చొప్పున మొత్తం 13 కేసులను అత్యుత్తమమైనవిగా ఎంపిక చేశారు. ఈ కేసులను ఛేదించడంలో విశేష ప్రతిభ చూపిన అధికారులను ఏబీసీడీ అవార్డులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. నేర పరిశోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మిగతా సిబ్బందికి కూడా స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రౌడీషీటర్లపై పిడి చట్టం



## డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ, డిసెంబరు 20.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి రౌడీషీటర్ కదలికలపై నిఘా పెట్టామని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. వారు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ మేరకు డీజీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది..కరడుగట్టిన రౌడీషీటర్లపై పీడీచట్టం ప్రయోగించబోతున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రౌడీల రాష్ట్ర బహిష్కరణకూ చర్యలు చేపడుతున్నట్లు డీజీపీ హరీష్ గుప్తా తెలిపారు. ఎన్ని కేసులు నమోదు చేసినా, ఎన్నిసార్లు అరెస్టు చేసినా తీరు మార్చుకోకుండా పదే పదే నేరాలకు పాల్పడుతున్న కరడుగట్టిన రౌడీషీటర్లపై రాష్ట్ర ప్రభుత్వం పీడీ చట్టం (ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం1986 (ప్రమాదకర కార్యకలాపాల నియంత్రణ చట్టం) ప్రయోగిస్తోంది. ఏదైనా కేసులో అరెస్టు చేసినా కొన్ని రోజులకే బెయిల్‌పై బయటకు వచ్చేసి పేట్రేగిపోతున్న రౌడీలను ఏడాదిపాటు ముందుగానే నిర్బంధించేందుకు ఈ చట్టాన్ని వాడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ సుమారు 220 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టాన్ని ప్రయోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,518 మంది రౌడీలు ఉండగా ఈ ఏడాది 153 మందిపై పీడీ చట్టం ప్రయోగించారు. అత్యధికంగా బాపట్ల జిల్లాలో 36 మందిపై, ఎన్టీఆర్ జిల్లాలో 23, గుంటూరులో 20, విశాఖపట్నంలో 14, ప్రకాశంలో 12, పల్నాడు, నెల్లూరుల్లో చెరో 10 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టం ప్రయోగించారు. 11,728 మందిని బౌండోవర్ చేశారు. నంద్యాల, కర్నూలు, కృష్ణా, అన్నమయ్య, చిత్తూరు, కాకినాడ, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కరిపైనా ఈ చట్టం ప్రయోగించలేదు. గత ఆరు నెలల్లో కనీసం మూడు తీవ్ర నేరాల కేసులు నమోదైన రౌడీషీటర్లను గుర్తించి, వారిలో కరడుగట్టిన వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తున్నారు. ఈ చట్టం ప్రకారం నాటుసారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాల తయారీ, సరఫరా, రవాణా, ఎగుమతి, దిగుమతిదారులు, విక్రయదారులు, బందిపోటు దొంగతనాలకు పాల్పడే ముఠాలు, మానవ అక్రమరవాణాదారులు, భూకబ్జాదారులు, ఇతర వ్యవస్థీకృత, తీవ్ర నేరాలకు పాల్పడేవారిని ముందస్తుగా నిర్బంధించేందుకు అవకాశముంది. ఎస్పీల సిఫార్సుల మేరకు కలెక్టర్లు, పెద్ద నగరాల్లో నేరుగా పోలీస్ కమిషనర్లే పీడీ యాక్ట్ కింద ఉత్తర్వులిస్తున్నారు. వాటికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిస్తోంది. ఎవరిపైనైనా ఈ చట్టాన్ని ప్రయోగిస్తే వారు గరిష్ఠంగా ఏడాదిపాటు జైల్లో ఉండాల్సిందే. బెయిల్‌కూ అవకాశం ఉండదు.

# ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

- కూటమి పాలనలో అన్ని మతాలకు సమన్యాయం - క్రైస్తవ సోదరులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు: పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య



ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా క్రిస్టమస్ వేడుకల్లో మాట్లాడుతున్న పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో అత్యంత సంతోషకరంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవ మత ప్రబోధకుల మధ్య పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, తదితర నాయకుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బైబిల్ సందేశం ఇచ్చిన వాఖ్యోపదేశకులు దైవ వాక్యాన్ని విపులంగా వివరించి ఆహుతులందరికీ ప్రభువు ఈ లోకానికి వచ్చిన ప్రాశ్చిత్తాని వివరించారు. "ఇదిగో ప్రజలందరికీ కలుగుబోవు మహా శుభవార్త.. దావీదు పట్టణమందు రక్షకుడు నేడు మీ కొరకు పుట్టియున్నాడు ఆయనే ప్రభువైన క్రీస్తు" అని వ్యాఖ్య సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ పాటలు పాడగా.. ఆవరణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు లౌకిక వాదానికి (సెక్యులరిజం) ప్రాధాన్యత ఇస్తున్నారని, అన్ని మతాలను సమ దృష్టితో చూస్తున్నారని పేర్కొన్నారు. మతాల విషయంలో మైనార్టీ, మెజారిటీ అన్న వ్యత్యాసం చంద్రబాబు గారి ఆచరణలో ఉండదని వివరించారు. చంద్రబాబు గారి పాలనలో అన్ని మతాల వారు నిర్భయంగా గుండెల మీద చేతులు వేసుకొని ఉండొచ్చని తెలియజేశారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులు ఆరాధించే ప్రభువు ఏసుక్రీస్తుని ఆయన బోధనలు సర్వధా ఆచరణీయమని తెలియజేశారు. అన్ని మతాల వారికి కూటమి ప్రభుత్వంలో సమ న్యాయం లభిస్తుందని.. ప్రత్యర్థుల మాయ మాటలు నమ్మొద్దని వ్యాఖ్యానించారు. పిల్లి మాణిక్య రావు , ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకలకు ఇంత ఉవ్వెత్తున క్రైస్తవ సోదరులు తరలి రావడం తెలుగుదేశం పార్టీ పట్ల వారికి ఉన్న అభిమానం తెలియజేస్తుందన్నారు. చివరిగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాస్టర్ కుమార్ ముగింపు ప్రార్థన చేసి ఆహుతులందరికీ ఆశీస్సులు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. వచ్చిన వారందరికీ మీఠాయిలు పంచి ఒకొరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలతో పాటు, పాస్టర్స్, పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ నరేంద్ర బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాకెట్ ప్రయోగాల్లో ఇస్రో సెంచరీ

## - శ్రీహరికోట వేదికగా 24న ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం

**సూళ్లూరుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త** అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో సెంచరీ మైలురాయిని చేరుకోనుంది. ఈ నెల 24న ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా బ్లూబర్డ్ ఉపగ్రహ ప్రయోగం ఇందుకు మార్గం సుగమం చేయనుంది. అమెరికాలోని టెక్సాస్‌లో గల ఎఎస్‌టి స్పేస్ మొబైల్ రూపొందించిన బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహం శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ నెల 24న ఉదయం 8 గంటల 50 నిమిషాలకు నింగిలోకి పంపేందుకు ఇస్రో సన్నాహాలు చేస్తోంది. ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ద్వారా 6,500 టన్నులు బరువు ఉన్న బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టనున్నారు. ఇస్రో చరిత్రలో అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ఇందుకు దోహదపడుతుంది. సాలిడ్ స్ట్రాపాన్ మోటార్లు (ఎస్200), ఒక లిక్విడ్ కోర్ స్టేజ్ (ఎల్110), ఒక క్రయోజనిక్ అప్పర్ స్టేజ్ (సి25) వంటి మూడు దశలు గల రాకెట్ ఇది. 640 టన్నుల లిఫ్ట్ ఆఫ్ ద్రవ్యరాశి, 43.5 మీటర్ల ఎత్తు, జియో సింక్రొనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జిటిఓ)కు 4,200 కిలోల పేలోడ్ సామర్థ్యం కలిగి ఉంటుంది. ఎల్‌విఎం3 రాకెట్ గతంలో చంద్రయాన్-2, చంద్రయాన్-3, 72 ఉపగ్రహాలను మోసుకెళ్లి వన్ వెబ్ మిషన్‌ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. నవంబర్ 2వ తేదీన ఎల్‌విఎం3-ఎం5 ద్వారా సీఎంఎస్03 ఉపగ్రహాన్ని రోదశిలోకి విజయవంతంగా పంపి ఉన్నారు. ప్రస్తుతం ఎల్‌విఎం3-ఎం6 ద్వారా బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని భూస్థిర కక్ష్యలోకి పంపుతున్నారు.

# ఎంజిఎన్‌ఆర్ఇజిఎ పేరు మార్పు గాంధీని అవమానపర్చటమే :సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరు మార్పు, సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపి, పార్లమెంట్ సాక్షి గా మహాత్మా గాంధీని అవమానించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పేద ప్రజల ఉపాధిని దెబ్బ తీయడానికి, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్లుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారన్నారు.

# రాజకీయపార్టీల ప్రతినిధులు బిఎల్ఎజాబితా ఇవ్వాలి

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినియోజకవర్గంలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు బూత్‌లెవల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరునమోదు అధికారిణి,కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆమె శనివారం సమావేశం నిర్వహించారు. బూత్‌లెవల్ ఏజెంట్ల .జాబితాను వీలైనంత త్వరగా అందజేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అదికారిణి కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సురేష్‌బాబు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆళ్వార్ల దివ్యప్రబంధ పాశురాలు పారాయణం



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి ముందు 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను తిరుమలేశుని ఆలయంలో జీయంగార్లు పారాయణం చేస్తున్నారు. ఎంతోపవిత్రమైన శనివారం సాయంత్రం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో పెద్దజీయంగారు, చిన్నజీయం గారు, వేదపండితులు అధ్యయనోత్సవాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు ఈ అధ్యయనోత్సవాలు మొదలవుతాయి. పగల్‌పత్తు,రాపత్తుగా పిలుస్తారు. ఈ వేడుకల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వేదపండితులు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో గోవిందనామంతో మార్మోగిన ఆధ్యాత్మిక నగరం



**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో సర్వ మానవాళి శ్రేయస్సుకోరుతూ రాయల సీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపట్టే నగరసంకీర్తన నిరంతరాయంగా కొనసాగుతోంది. పవిత్రమైన ధనుర్మాసంలో శనివారం వేకువజాముప గోవిందరాజస్వామి ఆలయం పరిసరాల్లో భజనకళాకారులు, రంగస్థలి కళాకారులు భక్తితో ఆధ్యాత్మిక వాతావరణంలో భజనలు చేశారు. నగరం భక్తితో పులకించింది. ధనుర్మాసంలో వివిధ వేషధారణలు ధరించి కళాకారులు ఉదయం వేళ నగరసంకీర్తన,మంగళవాయిద్యాలతో ప్రజలను ఆధ్మాత్మికచింతన వైపు తీసుకురావడం శుభపరిణామంగా మారింది.అనంతరం నగరసంకీర్తనతో ప్రసాదాలు పంచిపెట్టారు. రాయలసీమ రంగస్థలిఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, భజనమండళ్ళ కళాకారులు తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సుశీల,మునికుమారి, పద్మ, కల్పన, ఉషారాణి, భారత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మలవాసురెడ్డి, మునినాథరెడ్డి, కస్పాపద్మనాభం, రాజశేఖర్‌రెడ్డి తదితరులు తిరునామం ధరించి భజనలు చేసుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో కదిలారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## శ్రీవారి సేవలో పరిపూర్ణానందస్వామి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం శనివారంఉదయం తిరుపతి జిల్లా ఏర్పేడులోని వ్యాసాశ్రమం మఠాధిపతి పరిపూర్ణానందగిరిస్వామి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు ఆలయ సాంప్రదయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గువాహతిలో 25 ఎకరాల్లో టిటిడి దివ్యక్షేత్రం

### - అసోం భక్తులకు చేరువగా శ్రీవేంకటేశ్వరస్వామి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాం నాయకుడు..కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను దేశవిదేశాల్లోనూ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో తల పెట్టిన తిరుమల తిరుపతిదేవస్థానం అందుకు అనుగుణంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాసింది. అస్సాం రాష్ట్రం గౌహతిలో 25 ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని,ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని నిర్మించేందుకు సహకారం అందిస్తామని అస్సాం ప్రభుత్వం టిటిడికి లేఖ ద్వారా తెలియజేసింది. త్వరలోనే అవసరమైన ప్రణాళికలు,కార్యాచరణ సిద్ధంచేసే దిశగా టిటిడి అడుగులు వేయనుంది. దేశంలోని ఈశాన్యరాష్ట్రాలలో శ్రీవారి ఆలయాలను నిర్మించే దిశగా కీలక ముందడుగు వేసింది. గౌహతి నగరంలో శ్రీవేంకటేశ్వర దివ్యక్షేత్రం నిర్మాణానికి అవసరమైన 25ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌహతి సమీపంలోని సిల్చార్ ,డిబ్రూడ్‌నగరాల్లో 25 ఎకరాలు కేటాయిస్తున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వశర్మద్వారా ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది తెలిపారు. ఈశాన్యరాష్ట్రాల్లో గౌహతి ప్రధాన కేంద్రంగా ఉన్నందున భక్తుల సౌకర్యాలు,నిత్యఅన్నదానం,ధార్మిక కార్యక్రమాలు నిర్వహణకు దివ్యక్షేత్రం నిర్మాణానికి 25 ఎకరాల భూమిని కేటాయించింది. భూమి కేటాయింపుకు సంబంధించి విధివిధానాలు పూర్తిచేసి ఈశాన్యభారతదేశంలో తొలి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంలో సమన్వయం చేసుకుంటామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్,చలపతిరావు కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై కలగాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. దేవదేవునిఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. శనివారం ఉదయం నైవేద్యవిరామసమయంలో సిఇఒ ముఖేశ్‌కుమార్‌మీనా, ఇండియన్ రిసైటర్ మొరారి బాపు, రాష్ట్రగ్రంధాలయసంస్థ సభ్యురాలు మాగట్ల పద్మజ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

## నేటి పల్స్‌పోలియో చుక్కలకు టిటిడి సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చిన యాత్రికుల్లో 0-5ఏళ్లలోపు చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయించేందుకు టిటిడి సిద్ధమైంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను టిటిడి ఆరోగ్యవైద్య విభాగం ద్వారా చేపట్టారు. యాత్రికుల్లో,స్థానికుల్లో పల్స్‌పోలియో చుక్కలుపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం తిరుమల బాలాజీనగర్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచనలతో తిరుమల అశ్విని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్జ్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

# పసిపిల్లల 'అదృశ్యం'తో తల్లడిల్లుతున్న తల్లులు

**ఘంటా విజయకుమార్**

ఏపీలో పాపం,పుణ్యం తెలియని పసిపాపలను పొత్తిళ్ల నుంచి ఎత్తుకుని(కిడ్నాప్) చేసుకుని పోతున్న ముఠాలు రోజురోజుకు చెలరేగిపోత్తున్నాయి.నేరుగా ఆస్పత్రుల్లో ప్రసూతి వార్డుల నుంచి పిల్లలను అపహరించుకుని పోతున్నారు. తల్లి దండ్రులు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నప్పుడే పుట్టిన బిడ్డల నుంచి మూడు,నాలుగేళ్ల పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారు.వీరిలో కొందరి ఆచూకీ పోలీసులు కిడ్నాప్‌కు గురైన పిల్లల తల్లి దండ్రుల సమాచారం మేరకు గుర్తిస్తే కొందరు ఏళ్ల తరబడి ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థిలుంటున్నాయి. ప్రభుత్వం అనాధ శరణాయాలను నుంచి పిల్లలు, కీలకంగా ఆడపిల్లలు అదృశ్యమవుతున్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నుంచి పిల్లల కిడ్నాప్ ఉదాంతాలు బయట పడుతున్నాయి.పిల్లలను అపహరించి ఎవ్వరికో ఒక్కరి దత్తత నివ్వడం,లేదా కొన్ని అసాంఘిక శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితులున్నాయి.రాష్ట్రంలో పునరుత్పత్తి పరిస్థితులు అధికంగా ఉన్న నేపథ్యంలో వారు అక్రమ మార్గాల్లో బిడ్డలను కొనుగోలు చేస్తున్నారు. నిజానికి ఏపీలో దాదాపు 65, 16 ఎన్‌హెచ్ రహదారులపై కొందరిని గమనిస్తే మైనర్‌బాలికలు నెలలు నిండని పసిపిల్లతో భిక్షాటన చేస్తుంటారు. వీరిని గట్టిగా బెదిరిస్తే తాము బిడ్డలనుఅనాధలు ఎవ్వరో వదిలి పెడితే తెచ్చుకుని పెంచుకుంటున్నామని బుకా యిస్తారు. ఇటువంటి వారి నుంచి ఎన్టీఆర్ జిల్లాలో ఉత్త రాంధ్రకు చెందిన శ్రామిక జంట తమ బిడ్డను తీసుకుని వెళ్ళారు. ఇటువంటి ముఠాలు పిల్లలతో రోడ్లపై తిరుగుతుంటే పోలీసుగాని, ఐసిడిఎస్‌గాని స్పందించే పరిస్థితి ఉండదు.ఎవ్వరైనా జాలితో ఫిర్యాదు చేస్తే నాటకీయ వాతావరణం సృష్టించి పిల్లలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే తాజాగా పోలీసులు కొన్ని కేసుల్లో చురుగ్గా వ్యవహరించి కిడ్నాప్‌కు గురైన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు చేర్చిన ఘటనలు ఉన్నాయి. ఇక్కడో విషయం ఉత్తరాది రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పిల్లలను అపహరించి మాతృశోకాన్ని మిగులుస్తోన్న ఈ ముఠా మూలాలను వెలికితీసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రాంతంలో విక్రయించిన నలుగురు శిశువులను కూడా త్వరిగతిన కాపాడేందుకు బృందాలు అప్పట్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఢిల్లీ, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకువచ్చి విక్రయిస్తూ ఈ ముఠా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పటికే సరోజిని 19 మందిని విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. రాచకొండ పోలీసు కమిషనరేట్,



ముంబైలలో ఆమెపై పలు పోలీసు కేసులున్నాయి. ఈమెకు 17 మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం ఉందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. ఈ ముఠాలోని కీలక వ్యక్తులను గుర్తించేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం కూడా తీసుకుంటామని వెల్లడించారు. సరోజినిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శిశువులను విక్రయించిన వారే కాకుండా కొనుగోలు చేసిన వారిపైనా కేసులు తప్పవనిఆయన స్పష్టం చేశారు. బలగం సరోజిని వయసు 31ఏళ్లు.7వ తరగతివరకు చదువుకుంది. ఇప్పటికే శిశువిక్రయ కేసులో అరెస్టు అయి జైలుకెళ్లి వచ్చింది. అయినా ఆమె తన నేరప్రవృత్తిని మార్చుకోలేదు. తనకు ఇద్దరు పిల్లలున్నప్పటికీ శిశు విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడం తీవ్ర మైన నేరంగా భావిస్తున్నట్లు విజయవాడ పోలీసులుతెలిపారు.

పిల్లలను విక్రయిస్తున్న ముఠాలో ప్రధాన నిందితురాలుబలగం సరోజినీతో సహామరో నలుగురిని అరెస్టు చేశామని నిందితుల నుంచి ఆరుగురు పిల్లలను రక్షించామని పోలీసు అధికారులు చెబుతున్నారు. పిల్లలను ఢిల్లీ నుంచి రూ.లక్ష రూపాయలకు కొని రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మార్చి1న విజయవాడలో ఈ ముఠాను అరెస్టు చేయగా ఇప్పటివరకు పిల్లలవిక్రయం కేసులో 10మందిని అరెస్టు చేసినట్లు సీపీ వెల్లడించారు. సరోజినీతోపాటు షేక్ ఫరీనా అనే వ్యక్తి ముఠాలో ఉన్నట్లు ఇద్దరిపై పీడీయాక్ట్ నమోదు చేయనున్నట్లు సీపీ తెలిపారు. ముంబై నుంచి ముగ్గురు వ్యక్తుల ద్వారా లక్ష రూపాయలకు సరోజిని కొని ఇక్కడ అమ్ముతోందని తెలిపారు. ఆరుగురు శిశువులను విక్రయించిన క్రమంలో పోలీసులు చాక చక్యంగా ముఠాలోని సభ్యులను పట్టుకున్నారు. పిల్లలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు జరిపారు. ఆరుగురు చిన్నారులను అక్ర మార్కుల చేతుల్లో నుంచి క్షేమంగా కాపాడారు. ఈ ముఠాపై మొత్తం 3 కేసులు నమోదు చేసినట్లు సీపీ వెల్లడించారు. ఈఏడాది మార్చిలో పసి పిల్లల్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఘరానా లేడీ ముఠాను విజయవాడ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఏడుగురు శిశువులను విక్రయించిన క్రమంలో పోలీసులు చాకచక్యంగా ముఠాలోని కొందరు సభ్యులను పట్టుకున్నారు. ముగ్గురు శిశువులను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు జరిపారు. ముగ్గురు చిన్నారులను అక్ర మార్కుల చేతుల్లో నుంచి క్షేమంగా కాపాడారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. మాతృశోకాన్ని మిగులుస్తోన్న ఈ ముఠా మూలాలను వెలికితీసేందుకు విజయవాడ పోలీసుకమి షనర్ ఎస్.వి రాజశేఖర్‌బాబు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. తాజాగా విక్రయించిన నలుగురు శిశువులను కూడా త్వరిగతిన కాపాడేందుకు బృందాలు విస్తృతంగా గాలింపు చేప ట్టాయి. వారి నుంచి ఓ మగ శిశువుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నా రు. చిన్నపిల్లల విక్రయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న పాత నేరస్తురాలు బలగం సరోజినితోపాటు అజిత్‌సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ ఫరీనా, షేక్ సైదాబీ, ప్రకాశ్‌నగర్‌కు చెందిన కొవ్వరపు కరుణ శ్రీ, పెదాల శిరీషలను అరెస్టు చేశారు. సితార ప్రాంతానికి చెందిన సరోజిని సులభంగా డబ్బులు సంపాదించేందుకు సంతానంలేని వారికిపిల్లలను విక్రయిస్తే ఎక్కువ ఆదాయం పొంద వచ్చని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ సూచించింది. అప్పటి నుంచి ఆమె ద్వారా ఢిల్లీకి చెందిన ప్రీతి కిరణ్, అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ అనే వ్యక్తులను పరిచయం చేసుకుని వారి సహాయంతో అక్కడి నుంచి విజయవాడకు పిల్లలను తీసుకువచ్చి విక్రయాలు ప్రారంభించింది. తనతోపాటు తన బంధువులు ఇద్దరిని, మరికొందరిని పిల్లల విక్రయాలకు తరలించేందుకు తన బృందంలో చేర్చుకుంది. ఒక్కో శిశువును డిమాండ్ ఆధారంగా లక్షనుంచి రెండు లక్షలరూపాయలకు విక్రయిస్తారు.పిల్లలు లేని వారిని, సంతానలేమితో బాధ పడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని వారి నుంచి నాలుగు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు బేరం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీపీ రాజశేఖరబాబు తెలిపారు.తల్లికి రోడ్డు ప్రమాదం జరిగిందని కిడ్నాప్ చాకచక్యంగా తప్పించుకున్న బాలిక ఢిల్లీ,అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకొచ్చి విక్రయించడమే ఈ ముఠా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పటికే సరోజిని 19మందిని విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు.రాచకొండ పోలీసు కమిషనరేట్, ముంబైలలో ఆమెపై పలుపోలీసు కేసులున్నాయి. ఈమెకు 17 మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం ఉందని విజయవాడ సీపీ తెలిపారు.కీలక వ్యక్తులను గుర్తించేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారంకూడా తీసుకుంటామని వెల్లడించారు. సరోజినిపై పీడీయాక్ట్ కింద కఠినచర్యలుతీసుకుంటామన్నారు. శిశువులను విక్రయించిన వారే కాకుండా కొనుగోలు చేసిన వారిపైనా కేసులు తప్పవని స్పష్టం చేశారు. ●

ఏడో తరగతి వరకు చదివిన 31 ఏళ్ల బలగం సరోజిని శిశువిక్రయకేసులోనే అరెస్టు అయి జైలుకెళ్లి వచ్చింది. అయినతన నేరప్రవృత్తిని మార్చుకోలేదు. తనకు ఇద్దరు పిల్లలున్నప్పటికీ శిశు విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడంతీవ్రమైన నేరంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.విశాఖజిల్లా పాడేరులో పిల్లలనుఎత్తుకెళ్లే ముఠాను పోలీసులు అరెస్టుచేశారు.10 మంది సభ్యులుగల ముఠాను అరెస్టు చేసిన పాడేరు పోలీసులు.వారి బారినుంచి నలుగురు పిల్లలను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుల నుంచి రూ.4.2లక్షలు,3 వాహనాలు, 9చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల2న విశాఖ ఏజెన్సీ డుంబ్రిగూడమండలంలో మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన వలస కూలీలు ఆరుబయట నిద్రిస్తుండగా వారి నుంచి మూడు నెలలచిన్నారిని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సెప్టెంబర్18న అరకులోయలోనూ 8నెలల చిన్నారి అపహరణకు గురి కావటంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తును ముమ్మరం చేశారు.కిడ్నాప్‌లు జరిగిన తీరు,ప్రాథమికసమాచారం మేరకువిశాఖ కేజీహెచ్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గాపని చేస్తున్న నీలపు మని ప్రధాన ముద్దాయి అని తేలింది. మనీతోసహా 10 మంది ముఠాగా ఏర్పడి ఆరుబయట నిద్రిస్తున్నపిల్లలతోపాటు, యాచ కుల పిల్లలను అపహరించి పిల్లలులేని వారికి విక్రయించాలని పథకంరచించారు.చాకచక్యంగా కేసును చేధించిన పోలీసులుప్రధాన నిందితురాలు నీలపుమని,ఆమెకు సహకరించిన మరో ఐదురుగురిని అదుపులోకి తీసుకున్నారు.తాజాగా విజయవాడలో పిల్లలను విక్రయించే ముఠాలను పట్టుకున్నారు.పిల్లల విక్రయాల నియంత్రణలో తల్లిదండ్రులుబాధ్యతగా వ్యవహరించాలి.ఈ విషయంలో ఐసిడిఎస్, పోలీసులు, ప్రసూతి వైద్యశాలలు నిర్వహకులు అప్రమత్తంగా వ్యవహరించాలి.

కేరళ

# 'ఎర్ర' కోటకు బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒడలు బండ్లు, బండ్లు ఓడల వుతాయంటారు. కేరళ రాజకీయాల్లో ప్రస్తుతం లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ఒడలన్నీ బండ్లవుతున్న దృశ్యం ఆశ్చర్యం కలిగిస్తోంది. దాదాపు 45 సంవత్సరాలుగా లెఫ్ట్‌కు కంచుకోటలుగా ఉన్న కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, గ్రామపంచాయతీలు అధికశాతం కూలిపోతున్నాయి. కొన్నిటికి పెద్దపెద్ద బీటలు పడుతున్నాయి. వచ్చే ఏప్రిల్, మే నెలలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు వామపక్షాల్లో, ముఖ్యంగా ముఖ్యమంత్రి పినరై విజయన్‌లో కలవరాన్ని కలిగిస్తున్నాయి. రాష్ట్ర మంతా తాజాగా జరిగిన స్థానిక ఎన్నికలు ఎల్డీఎఫ్‌కు చెమటలు పట్టిస్తే కాంగ్రెస్, బిజెపిపై పన్నీటి జల్లుకురిపించాయి. ఈనెల 9, 11 తేదీల్లో రాష్ట్రంలోని 6 మునిసి పల్ కార్పొరేషన్లు, 14 జిల్లా పంచాయతీలు, 87మునిసిపాలిటీలు, 152 బ్లాక్ పంచాయతీలు,941 గ్రామపంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు అధికార ఎల్డీఎఫ్‌కు చుక్కలు చూపించాయి. దాదాపు దశాబ్దం నుంచి అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్‌కు ప్రజలు అధిక స్థానాల్లో పట్టం కట్టడంతో వారి పరిస్థితి ఆశాజనకంగా మారింది. 'కమల' వికాసం కూడా ఆశాజనకంగానే ఉంది. గత 45 సంవత్సరాలుగా లెఫ్ట్‌కు పెట్టని కోటగా ఉన్న తిరువనంత పురం కార్పొరేషన్‌లో ఈసారి బిజెపి పాగావేయడం విశేషం. కార్పొరేషన్ లోని 101 వార్డులలో 50 గెలుచుకొని బిజెపి కాషాయపతాకాన్ని ఎగురవేసింది. తిరువనంతపురం పార్లమెంటు సీటుకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల ఆయన 'స్వరం'లో మార్పునకు నిదర్శనమా! అన్నట్లు ఆ పార్లమెంటు సీటులోని కార్పొరేషన్‌లో బిజెపి విజయం సాధించడంగమనించవలసిన అంశం. గత పార్లమెంటుఎన్నికల్లో ఒక్క సీటు, అంతకు ముందు ఒకేఒక్క అసెంబ్లీ సీటు మాత్రమే బిజెపికి ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో ఇంతవరకుదొరకని విజయం ఇప్పుడు ఏకంగా తిరువనంత పురంతో లభించడంతో ఆ పార్టీ తంతే గారెల బుట్టలో పడినట్లయింది. మిగిలిన కార్పొరేషన్లు మునిసిపాలిటీలలో కాంగ్రెస్‌విజయ ఢంకా మోగించింది. ఇటీవల బీహార్ ఎన్నికల్లో గట్టి దెబ్బతిన్న కాంగ్రెస్‌కు కేరళ ఫలితాలు గొప్ప ఊరటను కలిగించాయని చెప్పవచ్చు. మొత్తం 87 మునిసిపాలిటీలలో యుడిఎఫ్‌కు 54 లభించగా, ఎల్డీఎఫ్‌కు 28, ఎన్డీయేకు రెండు లభించాయి. 941 గ్రామపంచాయతీలలో యుడిఎఫ్‌కు 505 లభించగా ఎల్డీఎఫ్ కు 340, టిఐఇకి 64, ఎన్డీయే కు 26 లభించాయి. 14 జిల్లా



పినరై విజయన్

పంచాయతీల్లో మాత్రం ఎల్డీఎఫ్, యుడి ఎఫ్‌కు చెరో ఏడేసి స్థానాలు లభించడం విశేషం. ఇలా ఏ స్థాయిలో చూసినా ఎల్డీఎఫ్‌కు ఈ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం స్థానిక ఎన్నికల్లోనే ఎక్కువ కనిపిస్తుంది. అందుకే సాధారణంగా అధికార పక్షానికే గ్రామీణ ఓటర్లు పట్టం కడుతూంటారు. కానీ కేరళ స్థానిక ఎన్నికల్లో అందుకు భిన్నమైన దృశ్యం కనిపించింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో కొన్ని స్వర్ణాభరణాలు అదృశ్యం కావడం, అరెస్టయిన ఆలయ మేనేజ్‌మెంట్ బోర్డ్ అధ్యక్షుడు, సిపిఎం నేతపై పార్టీ ఎటువంటి చర్య తీసుకొనకపోవడం భక్తులకే గాక ప్రజల్లో కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించిందనే చెప్పాలి. అలాగే ముఖ్యమంత్రి విజయన్ పై అనేక ఆరోపణలు ఇటీవల వెలుగు చూశాయి. వాటిలో కొన్నిటికి సరైన ఆధారాలు లభించకపోయినా ప్రజలు మాత్రం ఆయన పట్ల వ్యతిరేకతతోనే ఉన్నట్లు కనిపిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 140 సీట్లలో యుడిఎఫ్ 99 గెలుచుకొని విజయబావుటా ఎగురవేసింది. యుడిఎఫ్‌కు 41, బిజెపికి ఒక్కటి (త్రిసూర్) మాత్రమే లభించాయి. కేరళలో ఇంతకాలం పోటీ ఎల్డీఎఫ్, యుడిఎఫ్ మధ్య మాత్రమే ఉంటోంది. కానీ స్థానిక ఎన్నికల్లో బిజెపి పుంజుకోవడంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మూడో ఫ్రంట్‌గా బరిలోకి దిగే సూచనలున్నాయి. సిపిఎం కంచుకోటల్లో కాంగ్రెస్, బిజెపి జెండాలు ఎగురుతూండడంతో కేరళలో గాలి ఎటు వీస్తున్నదో అర్ధమవుతోంది. కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఎక్కువగా ఉన్నా, ప్రజలు తిరిగి ఆ పార్టీకే ఆధిక్యత ఇస్తున్నారంటే సిపిఎం పట్ల ఎంత వ్యతిరేకత ఉన్నదో కూడా అర్థమవుతుంది. రెండు పర్యాయాలుగా ఎల్డీఎఫ్ అధికారంలో కొనసాగుతున్నా ప్రజల నాడిని పట్టుకోవడంలో విఫలమైందనే చెప్పాలి. తిరువనంతపురంలో వచ్చిన మొదటి మేయర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తారని బిజెపి అధిష్ఠానం విశ్వసిస్తోంది. అందువల్ల ఆ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడంలో సందేహం లేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ ప్రధానంగా ఎల్డీఎఫ్, ఎన్డీయేమధ్య ఉన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. జిల్లా పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలలో బిజెపి పట్టు పెంచుకోగలిగితే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన ఫలితాలు వస్తాయి.2024 లోక్ సభఎన్నికల్లో త్రిసూర్ సీటు బిజెపి సాధించినా ఇప్పుడు ఆ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ వశమైంది. ఈ మార్పును గమనించి బిజెపి తన వ్యూహాలను మార్చుకోవలసి ఉంటుంది. దేశంలో ప్రస్తుతం ఒక రాష్ట్రంలోనే వామపక్ష ప్రభుత్వం ఉంది. కమ్యూనిస్టు ప్రభుత్వం తిరిగి ఏర్పాటు కోసం పశ్చిమ బెంగాల్‌లోనూ, త్రిపురలోనూ జరిగిన ప్రయత్నాలు విఫలం కావడంతో కేరళ పైనే వామపక్ష వారులంతా ఆశలుపెట్టుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితే కొనసాగితే కొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు తక్కువే అని చెప్పాలి. సిఎం పినరై విజయన్ కూడా తనపై వచ్చిన ఆరోపణల నుంచి బయటపడవలసి ఉంది. ఏదిఏమైనా కేరళలో కూడా ఎర్రకోటలు భారీగానే బీటలు వారాయని చెప్పాలి. ●

నేపాల్

# పదవీచ్యుతి ప్రధానికే మళ్లీ పగ్గాలు!

**గన్ని మోహన్**

హిమాలయ దేశం నేపాల్‌లో పదవీచ్యుతుడయిన ప్రధాని కెపిశర్మ ఓలి పార్టీ చీఫ్‌గా మళ్లీ ఎన్నిక కావడం నేపాల్ రాజకీయాల్లో కొత్త పరిణామాలను తెచ్చిపెడుతోంది. జన్‌జడ్ ఉద్యమంతో అట్టుడికిపోయిన నేపాల్‌లో అప్పటి ప్రధానిగా ఉన్న కెపిశర్మ ఓలి గద్దెదిగేంతవరకూ కూడా యువత ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. చివరకు ఉద్యమానికి తలొగ్గిన కెపిశర్మ ఓలి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి రాజీనామా చేసారు. తదనంతరం ఉద్యమకారుల అభీష్టం మేరకే సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సుశీల కర్కి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నికలు సైతం నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. మార్చి 2026లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో మాజీ ప్రధాని నేపాల్‌లో ఎక్కువ ప్రాబల్యం ఉన్న పార్టీకి మళ్లీ చీఫ్‌గా ఎన్నిక కావడం రాజకీయ స్థితిగతులను మారుస్తున్నదనే చెప్పాలి. కమ్యూ నిస్టుపార్టీ ఆఫ్ నేపాల్ యునిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీ ఛైర్మన్‌గా భారీ ఓట్ల మెజార్టీతో అధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నారు. పార్టీ 11వ సర్వప్రతినిధుల సభలోనే ఈ ఎన్నిక జరిగింది. ప్రత్యర్థిగా మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి మద్దతున్న ఈశ్వర్ పోఖారెల్ పోటీ చేసినా కేవలం 584 ఓట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కెపిశర్మ ఓలి అయితే 1663 ఓట్లు సాధించి పోఖారెల్‌పై భారీ మెజార్టీని సాధించారు. అలాగే శంకర్ పోఖారెల్‌ను పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కెపిశర్మ ఓలి మూడోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయితే ప్రధాన కార్యదర్శిగా పోఖా రెల్ రెండోసారి ఎన్నిక కావడం ఇక్కడ చెప్పు కోదగిన అంశం. మొత్తం 19 మంది కార్యవర్గా నికి గాను 17 మంది కేవలం ఓలి ప్యానెల్ నుంచే ఎన్నికయ్యారు. అయితే పార్టీపైనా మళ్లీ ప్రభుత్వం పైనా ఓలి తన పట్టును నిరూపించు కోగలరని నేపాల్ రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. నేపాల్ చిత్రపటంలో భారత్‌లోని భూ భాగాలను తమవిగా చెప్పుకోవడం, నేపాల్ రాజ్యాంగంలో కూడా వీటిని తమవిగానే పేర్కొనే విధంగా సవరణలు చేయడంతోపాటు ఇటు చైనా వైపు మొగ్గుచూపించిన ఓలి అటు సంస్థాగతంగాను, పార్టీపరంగాను ఒడిదొడుకులు చవి చూసారు. దీనికితోడు ప్రభుత్వంలో పెచ్చుమీరిన అవినీతిపై, ఉపాధి కొరవడుతున్నదని గ్రహించిన యువత ఒక్కసారిగా ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. దశలవారీగా మారిన జన్‌జడ్ ఉద్యమానికి కెపిశర్మ ఓలి ప్రభుత్వం గద్దెదిగక తప్పలేదు.ఒక దశలో నేపాల్ మళ్లీ రాచరిక వ్యవస్థను కోరుకుంటున్నదన్న భావన కూడా జోరుగా ప్రచారం జరిగింది. 2008లో రాజరికం రద్దు చేయడానికి ముందు జ్ఞానేంద్రషా నేపాల్ చిట్టచివరి రాజుగా కొనసాగారు.అప్పటినుంచి ఈ మాజీ రాజు ఒక ప్రైవేటు పౌరుడిగానే జీవించారు. ముందు సోషల్ మీడియాను ఆసరాగా చేసుకుని అవినీతి నిరోధక సంస్కరణలు తీసుకురావాలని, బాధ్యతాయుతమైన ప్రభుత్వం కావాలని, సుపరిపాలన వంటివి రావాలని కోరుతూ ఉద్యమం నడిపితే ప్రభుత్వం సోషల్ మీడియాపై మొత్తం నిషేధం విధించింది. అవినీతి, అసమానతలు,రాజకీయ నాయకులవిలాస జీవితాలు, ఆర్థిక అసమానతలు పనిచేసే యువతకు భద్రత లేకపోవడం వంటి వాటిపై జెన్‌జడ్ ఉద్యమం ఉధృత స్థాయికి చేరింది. ముందు సోషల్ మీడియా నుంచి ప్రారంభమై తర్వాత సామూహిక నిరసనలు, హింసాత్మక ఆందోళనలుగా మారిపోయి నేపాల్ రావణకాష్టంగా మారిపోయింది. చివరకు జెన్‌జడ్ గ్రూపులు,ప్రభుత్వం మధ్య పది అంశాల ఒప్పందం జరగడంతో ఆందోళన శాంతించింది. అలాంటి తీవ్రస్థాయి ఉద్యమానికి శిరసు వంచిన కెపిశర్మ ఓలి ఇప్పుడు మళ్లీ పార్టీ ఛీఫ్‌గా ఎన్నిక కావడం నేపాల్ రాజకీయాలను కచ్చితంగా ప్రభావితం చేస్తుందనే చెప్పాలి. అయితే ఆయన అనుసరించే భారత్ వ్యతిరేక వైఖరి వల్లనే ఆయనపై అసమ్మతి, నిరసనలు పెరిగాయని చెప్పాలి. అలాగే కెపి శర్మ ఓలి ఇప్పుడు నేపాల్ సిపిఎన్-యుఎంఎల్‌చీఫ్‌గా వచ్చారంటే మళ్లీ అనిశ్చితి ఎదురవుతుందన్న సందేహాలు అక్కడి యువతను చుట్టుముడుతున్నాయి. ప్రస్తుత ప్రధాని కేర్‌టేకర్ సుశీలా కర్కి వ్యవహారశైలి కూడా ఇప్పుడు కీలకంగా మారుతుందనే చెప్పాలి. ఎందుకంటే ఉత్తరాఖండ్ ప్రాంత సరిహద్దు గ్రామాలు కాలాపానీ, లింపియాధురా, లిపులేక్ వంటివి తమవేనని చెప్పుకున్న నేపాల్ ఆనాడు చైనా వత్తాసుతోనే ఇదంతా చేస్తుందని భారత్ కూడా బహిరంగంగానే విమర్శించింది. నేపాల్ రాయబారికి కూడా ఇదే విషయం స్పష్టంచేసింది. ఏతావాతా నేపాల్‌కు ఆర్థికంగా కూడాసాయం చేసే భారత్‌ను దూరం చేసుకోకూడదని చెపుతున్నా కెపిశర్మ ఓలి మొండివైఖరితో కొనసాగడంతోనే పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ పార్టీ చీఫ్‌గా ఎన్నికయి నేపాల్‌లో తన పూర్వ ప్రాభవాన్ని కొనసాగించాలనుకుంటున్న ఓలికి రాజకీయ పరిస్థితులు అనుకూలిస్తాయా అన్నదే ఇప్పుడుసందేహం.అయితే పాలనా పరంగాను, దశాబ్దకాలంగా పార్టీ రాజకీయాల్లో దిట్టఅయిన కెపిశర్మఅందుకు అనుగుణంగా తన వైఖరిని మార్చుకోగలరని భావించవచ్చు. ఒక్క ఏడాదిలో అకస్మాత్తుగా ఎగిసిపడిన ఉద్యమ జ్వాలలు మూడు నెలల పాటు దేశాన్ని అతలాకుతలం చేసాయి. చివరకు మంత్రులు సైతం తలదాచుకోవాల్సిన పరిస్థితులు అలుముకున్నాయంటే ఆనాడు కెపిశర్మ అనుసరించిన వైఖరేనని చెప్పకతప్పదు. ఒక్క సోషల్ మీడియాతోనే నాయకత్వం అంటూలేని ఉద్యమం నడిచిందంటే అది నేపాల్‌లోనే అని కూడా చెప్పుకోవాలి. గత అనుభవాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తులో మరేఇతర ముప్పు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటారనే ఆశించాలి. మరీ ముఖ్యంగా భారత్‌తో ఆయన వైఖరి ఎలా ఉంటుందన్నదే ఆయన స్పష్టం చేయకపోతే మళ్లీ నిరసనలు, అసమ్మతి ఎదుర్కొనక తప్పదని నిస్సందేహంగా చెప్పగలం. ●



కెపిశర్మ ఓలి

# ఆదేశ సూత్రాలకు న్యాయబద్ధతే ఊపిరి!

**డా.జె. రవీంద్రనాథ్**

సోషలిస్టు భావన వాస్తవ రూపం దాల్చ డానికి రాజ్యాంగం నాల్గవ భాగంలో మన రాజ్యాంగ నిర్మాతలు ఆదేశ సూత్రాలను పొందు పరిచారు. ఆ రోజుల్లో జరిగిన చర్చల్లో డా. అంబేద్కర్ పాల్గొంటూ ఈ ఆదేశ సూత్రాలు తమ దిశ, సారంలో సోషలిస్టు కాని పక్షంలో, ఇంత కంటే సోషలిజం ఏమిటో నాకు అర్థం కాదు" అన్నారు.రాజ్యాంగంలో 39 (బి) ఆర్టికల్ ప్రకారం సమాజం భౌతిక వనరులపై యాజమాన్యం, నియంత్రణలు సమాజ శ్రేయస్సు అత్యున్నతంగా ఉండేలా పంపిణీకావాలి. ఇక 39 (సి) ఆర్టికల్ దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ సమాజ శ్రేయస్సుకు భంగకరంఅయ్యే విధంగా సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణ ఫలితాన్ని ఈయరాదని చెబుతోంది. ఆదేశ సూత్రా ల ఆధారంగానే దేశపాలన ఉండాలని అంబేద్కర్ భావన. వీటి అమలుకు తగు ఆర్థిక వనరులు లేవని, ఆ దిశలో సాగలేమని ఏ ప్రభుత్వమైనా చెప్పే అవకాశముంది. వీటి ఘనత ఎప్పుడు అర్థం అవుతుంది అంటే కుడి పక్షశక్తులు అధికా రం చేపట్టే ప్రయత్నాలు చేసేటప్పుడు అనికూడా పలికారు. నెహ్రూ సైతం ఆ రోజుల్లో జరిగిన చర్చల్లో సోషలిస్టు రాజ్యస్థాపన దిశగా భారత దేశం సాగుతుందని, ఏ విధమైన సోషలిజం అనేది వేరే విషయమని చెప్పారు. తొలి రోజుల్లో ఆర్థిక వనరులు అంతగా లేకపోవడంతో ఆదేశ సూత్రాలను అంటే న్యాయబద్ధం కానివని లేదా కోర్టులో వాటికోసం అడిగే అవకాశంలేదని భావించారు. కానీ ఈనాడు దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగై ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉన్నప్పు డు ప్రభుత్వం ఆదేశ సూత్రాలను పూర్తిగా అమలు చేసి సంక్షేమ రాజ్యభావనను సాకారం చేయగలదు. అయితే ప్రజాచైతన్యం డిమాండ్ చేయ నిదే ఇది జరిగే అవకాశం తక్కువ.పలు కేసుల్లో ఆదేశ సూత్రాల ప్రాముఖ్యతను సుప్రీం కోర్టు కాల క్రమేణా నొక్కి వక్కాణించింది. మొదట స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ చంపకం దొరైరాజన్ (1951) కేసులో ప్రాథమిక హక్కులది పై చేయి అని చెప్పింది. జి.బి.పంత్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ ఇతరులు (1970) కేసులో రాజ్యాం గం మూడు, నాలుగు భాగాల్లో పొందుపర్చిన సోషలిస్టు భావన రాజ్యాంగ వాస్తవ స్ఫూర్తిలో అమలు చేయాలని సుప్రీంకోర్టు తెలిపింది. కేశవానంద భారతి కేసు (1973)లో పార్లమెంటు కు రాజ్యాంగాన్ని మార్చేహక్కు ఉన్నామౌలిక స్వరూపం మార్చే వీలులేదని, ఆదేశ సూత్రాలకు, ప్రాథమిక హక్కుల మధ్య సమన్వయం ఉండాలని చెప్పింది. పిదప పాతుమ్మ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1978) కేసులో ఆదేశ సూత్రాల ప్రధాన ఉద్దేశం సాంఘిక ఆర్థిక లక్ష్యాల సాధన అనినుడివింది.ఇక మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1980) కేసులో కూడా ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల మధ్య సామరస్యత నొక్కి చెప్పి రాజ్యాంగ మౌలిక స్వరూపం మినహా పార్ల మెంటు ఏ భాగాన్ని అయినా సవరించవచ్చు అని తెలిపింది. ఇదే సుప్రీం కోర్టు ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1993) కేసులో ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు పరస్పర అనుబంధం,పూరకాలు అని, దేశపాలనలో రెండూ ఆవశ్యకాలని తేల్చింది. స్టేట్ ఆఫ్ కర్ణాటక మరో కరు ప్రభుత్వ వర్సెస్ శ్రీ రంగనాథ రెడ్డి, ఇంకొ కరు (1977) కేసులో భౌతిక వనరులంటే మొత్తం జాతీయ సంపద అనికేవలం సహజవన రులు,ప్రభుత్వ స్వాధీనం లోనివికాక భౌతిక అవ సరాలు తీర్చే అన్ని ప్రవేటు,పబ్లిక్ వనరులు అని కోర్టు చెప్పింది. అయితే సుప్రీం కోర్టు ఆచరణలో వచ్చేటప్పటికీ పలు సందర్భాల్లో జోక్యానికి విము ఖంగా ఉందని బొజ్జా తారకం తనపుస్తకం ఇన్ క్వెస్ట్ ఆఫ్ ఈక్వా లిటీ ఇండియన్ కానిస్టిట్యూ షన్ సిన్స్ ఇండిపెండెన్స్‌లో రాశారు. కానీ ఈ నాడు ఆదేశ సూత్రాలకు విరుద్ధంగా మన ఆర్థిక వ్యవస్థ దిశ, గమనాలు రెండూ భౌతికవనరు లు, సంపదల కేంద్రీకరణకు సాగుతున్నాయి అనేది విస్ప ష్టమే దేశ జనాభాలో ఒక శాతం మందికి జాతీయ సంపదలో 40 నుంచి 42.5 శాతం



ఉండగా, అడుగున ఉన్న యాభైశాతానికి కేవలం 2.8 నుంచి 3శాతం సంపద ఉంది.పై ఐదుశాతం జనాభా జాతీయ సంపదలో 60 నుంచి 62 శాతం హస్తగతం చేసుకోగా,పై పదిశాతం చేతు ల్లో 74-77శాతం సంపద ఉంది. ఇంతేకాకుండా 1991లో ఒకరే బిలియనీర్ దేశంలో ఉండగా 2022 నాటికి 162 మంది, నేటికి 358మంది ప్రస్తుతం 358మందికి వీరి సంఖ్య పెరిగింది. వీరి దగ్గర 167 లక్షల కోట్ల రూపాయల సంపద పోగువడింది అని హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 పేర్కొంది. ఇది స్పెయిన్ జీడీపీ కంటే ఎక్కువ. భారత్ జీడీపీలో దాదాపు సగానికి సమానం. ఫోర్బ్స్ నివేదికను బట్టి భారత్ 205 మంది బిలియనీర్లతో అమెరికా, చైనాల తర్వాత మూడో స్థానంలో ఉందనీ, ఈ అధిక సంపన్నుల దగ్గర 941 బిలియన్ డాలర్ల సంపద ఉందని తెలుస్తోంది. ఈరకమైన సంపద కేంద్రీకరణ మన రాజ్యాంగంలో ఆదేశ సూత్రాలకు పూర్తిగా వ్యతిరేకం. అయితే కాలక్రమేణా కొన్ని ఆదేశ సూత్రాలను చట్టాల ద్వారా అమలు చేశారు. ఆదేశ సూత్రాలు చెప్పిన విద్య, పరిశుద్ధ పరిసరాలు, జీవనోపాధి ఇమిడేలా ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కు ఆయన జీవించేహక్కు నిర్వచనాన్ని విశాలం చేశారు. హుస్సేనరా ఖతూన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (1979)కేసులో ఉచిత న్యాయ సహాయం అమలుచేయదగింది అనే తీర్పువచ్చింది. అంతేకాక ప్రభుత్వం కొన్ని చర్యలు వ్యవసాయ భూములు, నగర భూములపై సీలింగ్, ఎస్టేట్ రద్దు, కొంత భూసంస్కరణలు, పౌరహక్కుల రక్షణ, వెట్టిచాకిరి రద్దు, జోగినీ దేవదాసీ వ్యవస్థల రద్దు, ఇంటాబయటా స్త్రీలకురక్షణ, పర్యావరణ పరిరక్షణ, అటవీ చట్టాలు,గ్రామీణ రుణ సంబంధిత చట్టాలు తెచ్చింది. ఓల్గా టెలిస్ ఇత రులు వెర్సెస్ బాంబే మున్సిపల్ కార్పొరేషన్ ఇతరులు (1985) కేసులోచట్ట విరుద్ధంగా ఉపాధి కోల్పోయిన వారు ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కుకు విఘాతం కలిగిందని కోర్టుకు వెళ్ళవచ్చని చెప్పింది.సంపద కేంద్రీకరణ నిరోధానికి సంపదపై పన్ను, పారిశ్రామిక వేత్తలకునగరాల్లో అప్పనంగా భూములు ఇవ్వడం, ప్రభుత్వ సంస్థలు తెగనమ్మకుండా భూ సంస్కరణలు అమలు చేయడం,గృహవసతి కల్పన, కార్మికులకు కనీస వేతనం గ్యారంటీ, గౌరవప్రద పని పరిస్థితులు కల్పించడం, విరామ సమయంలో సాంస్కృతిక అవకాశాల కల్పన, గ్రామాల్లో కుటీర,సహకార పరిశ్రమల స్థాపన, పరిసరాల, వన్య ప్రాణుల సంరక్షణ, లైంగిక అసమానతల నిర్మూలన మొదలగు వాటివల్లసంపద కేంద్రీకరణ చెడు ఫలితాలు తగ్గుతాయి. ప్రభుత్వం ఆ విధంగా చేయని పక్షంలో వాటిసాధనకు కోర్టులకు ప్రజలు వెళ్లగలగాలి. చట్టం లేని నినాదాలు శక్తి హీనమైతే, సామాజిక శక్తి లేని చట్టం మృతఅక్షరాలు లేదా న్యాయానికి ప్రమాదకరమని జస్టిస్ కృష్ణ అయ్యర్ చట్ట బద్ధపాలన నమ్మకం, ఆశ, వాగ్దానం" అనే వ్యాసంలో రాశారు రాజ్యాంగలోని సంక్షేమ రాజ్య భావనకు అనుగుణంగా మరికొన్నిఆదేశ సూత్రాలను కూడా వివిధ ఆర్టికల్స్‌లో పొందుపరచారు. వీటిలో ప్రజా సంక్షేమ పెంపుదలకు సాంఘిక వ్యవస్థ (ఆర్టికల్ 38), పౌరులకు,స్త్రీ పురుషులకుసమంగా తగు ఉపాధి హక్కు (39ఏ),సమాజ భౌతిక వనరులపై యాజమాన్యం, నియంత్రణ (39 బి), స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం (39 డి), శ్రామికులు, బాలలకు ఆరోగ్యం దెబ్బ తినకుండా,ఆర్థిక అవసరం రీత్యా తమ వయసు, బలానికి తగని పని చేయమని ఒత్తిడి చేయరాదని (39ఈ), పిల్లలు ఆరోగ్యంగా, స్వేచ్ఛగా, గౌరవప్రదంగా పెరిగే అవకాశాలు, దోపిడీకి, భౌతిక, నైతిక నిరాదరణకు గురికాకుండా రక్షణ (39 ఎఫ్),షెడ్యూల్ కులాలు, తెగల, ఇతర బలహీన తరగతులకు విద్యా, ఆరోగ్య ప్రయోజనాల పెంపు (46),ప్రజల పోషణ,జీవన ప్రమాణస్థాయి,ప్రజారోగ్య పెంపు (47) వంటి ఎంతో ప్రాధాన్యత కల ఆర్టికల్స్ ఉన్నాయి. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్‌వి ఆర్ కృష్ణ అయ్యర్ రాజ్యాంగ విలువలను నిజంగా అంగీకరించి,సజీవ క్రియాశీలతతో సాంఘిక వ్యవస్థను మార్చి సెక్యులర్, సోషలిస్టుగా, అగ్రరాజ్య కార్పొరేట్ మార్కెట్ కేనిబాలిజమ్‌కు లేదా మరల వలస వాదానికి ఎన్నడూ తలవగ్గని సాహసిక నవభారత నిర్మాతలైన సోదరన్యాయమూర్తులబృందం కావాలని తనవ్యాసం లోరాశారు. ఆదేశసూత్రాలు పలుసందర్భాల్లో న్యాయసమీక్ష పేరు మీద ప్రాథమిక హక్కుల పరిధిలోకి వచ్చాయి. ●

# ఉపాధి హామీపై కేంద్రం బుల్డోజర్

## - మహాత్మాగాంధీ పేరు తొలగింపు దుర్మార్గం - కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆగ్రహం - నల్లచట్టంపై పోరాటానికి సిద్ధమని ప్రకటన



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం బుల్డోజర్ చేసిందని మండిపడ్డారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (విబి జి రామ్ జి)బిల్లు 2025 ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ)ను బలహీనపరిచిందన్నారు. గ్రామీణ పేదలు, రైతులు, భూమిలేని కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దీనిని గ్రామీణ జీవనోపాధిపై దాడిగా సోనియా అభివర్ణించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో విబి జి రామ్ జి బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపు రేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పు పట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజిఎన్‌ఆర్ ఇజిఎతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశామని సోనియాగాంధీ చెప్పారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు. "20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతి రేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్య కర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు.



## దీపూ చంద్రదాస్ హత్యకేసు

# బంగ్లాలో ఏడుగురి అరెస్టు

**ఢాకా, డిసెంబరు 20:** ఇటీవల బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఆందోళనల్లో ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలతో 25 యేళ్ల దీపూ చంద్రదాస్ అనే హిందూ మతానికి చెందిన వ్యక్తిని ఆందోళనకారులు తీవ్రంగా కొట్టి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతుండటంపై యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెల్లడించారు. తమ ప్రభుత్వ పాలనలో మూక దాడులకు చోటు లేదని, ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష విధిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ అల్లర్లపై దర్యాప్తు చేస్తోందన్నారు. ప్రజలంతా సంయమనం పాటించాలని, మూకహింసకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మరోవైపు గతంలో 'విద్యార్థుల ఉద్యమం'లో కీలక పాత్ర పోషించిన ఇంక్విలాబ్ మోంచో యువ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. అతడి మృతదేహానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్‌లో ఆందోళనలు కొనసాగుతోన్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఆ దేశంలోని భారత హైకమిషన్ అక్కడి భారతీయులకు సూచించింది. బంగ్లాదేశ్ అల్లర్లలో మైనార్టీ వర్గానికి చెందిన దీపూచంద్రదాస్‌ను హత్య చేయడం చాలా విషాదకర ఘటనగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా.. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలపై భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్‌తో చర్చించారు. ఈ సందర్భంగా బంగ్లా ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ.. తమ దేశంలోని అన్ని భారతీయ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయన్నారు. దేశంలో ఉద్రిక్తతలు కొనసాగు తోన్నప్పటికీ ప్రజల భద్రతను కాపాడడానికి యూనస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో తొలిసారి పత్రికల ప్రచురణ నిలిపివేత


**ఢాకా, డిసెంబరు 20:** బంగ్లాదేశ్‌లో ఓ యువ నాయకుడి హత్యకు ప్రతీకారంగా వందలాది మంది ఆందోళనకారులు సృష్టించిన విధ్వంసం దేశ రాజధాని ఢాకాను వణికించింది. దేశంలోని రెండు ప్రతిష్ఠాత్మక దినపత్రికలైన ప్రొథోమ్ ఆలో, ది డైలీ స్టార్ కార్యాలయాలపై పెట్రోల్ బాంబులతో దాడి చేసి, నిలువునా దహనం చేశారు. ఈ భయానక పరిస్థితుల కారణంగా 27 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ప్రొథోమ్ ఆలో పత్రిక ప్రచురణను నిలిపివేసింది. స్థానిక యువజన నాయకుడు, 32 ఏళ్ల షరీఫ్ ఉస్మాన్ హదీ తన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుండగా డిసెంబర్ 12న గుర్తుతెలియని దుండగులు ఆయన తలపై కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌లోని ఆసుపత్రికి తరలించగా, ఈ నెల 18న అక్కడ మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఆయన మద్దతుదారులు ఆగ్రహంతో రగిలిపోయారు. వందలాది మంది ఒక్కసారిగా ఢాకా వీధుల్లోకి వచ్చి, తమ నాయకుడి హత్యకు మీడియానే కారణమంటూ ప్రచారం చేస్తూ విధ్వంసానికి తెగబడ్డారు. ఈ దాడిపై ప్రొథోమ్ ఆలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సజ్జద్ షరీఫ్ తీవ్ర ఆవేదనతో స్పందించారు. మా జర్నలిస్టులు ప్రాణభయంతో వణికిపోయారు. ఆఫీసులో పనిచేస్తున్న వారిపై రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. కిటికీలు బద్దలుకొట్టి, లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. ఇది మా 27 ఏళ్ల చరిత్రలోనే అత్యంత చీకటి రాత్రి. భద్రత లేని కారణంగా, చరిత్రలో తొలిసారిగా మేము పత్రికను ప్రచురించలేకపోయాం. ఆన్‌లైన్ ఎడిషన్‌ను కూడా నిలిపివేశాం. ఇది కేవలం మా ఆఫీసుపై దాడి కాదు, బంగ్లాదేశ్ పత్రికా స్వేచ్ఛను హరించే ప్రయత్నం. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ అరాచకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారత్‌లో యేటా పెరుగుతున్న రొమ్ముకేన్సర్ కేసులు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ముప్పునకు గల నిర్దిష్ట కారణాలను భారత వైద్య పరిశోధన మండలి ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు గుర్తించారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న టాప్3 క్యాన్సర్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటిగా ఉండగా, ఏటా దీని కేసులు 5.6 శాతం పెరుగుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్‌నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మాటిక్స్ అండ్ రీసెర్చ్ ఎన్‌సీడీఐఆర్, బెంగళూరు బృందం ఈ పరిశోధన చేపట్టింది. భారత మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలివేనని తేల్చింది. 31 వేర్వేరు అధ్యయనాలను విశ్లేషించి, సుమారు 28,000 మంది మహిళల వివరాలతో ఈ నివేదికను రూపొందించారు. ఈ అధ్యయన ఫలితాలను ఖిక్యాన్సర్ ఎపిడెమియాలజీఖి జర్నల్‌లో ప్రచురించారు. దీని ప్రకారం ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం, 30 ఏళ్లు దాటిన తర్వాత తొలిసారి గర్భం దాల్చడం, 50 ఏళ్ల తర్వాత మెనోపాజ్ దశకు చేరుకోవడం, అధికంగా అబార్షన్లు కావడం, పొట్ట చుట్టూ కొవ్వు నడుముతుంటి నిష్పత్తి 85 సెం.మీ. కంటే ఎక్కువ పేరుకుపోవడం, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉండటం వంటివి భారతీయ మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తేలింది. జీవనశైలికి సంబంధించిన అంశాల్లో సరిగా నిద్రపోకపోవడం, లైట్లు వేసుకుని నిద్రించడం, తీవ్రమైన ఒత్తిడి కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతున్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలింది. అయితే, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో ఈ రిస్క్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. 50 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ ముప్పు మూడు రెట్లు ఎక్కువగా ఉండగా, 3550 ఏళ్ల మధ్య వయసు వారిలో 1.63 రెట్లు అధికంగా ఉందని పరిశోధకులు తెలిపారు. పాశ్చాత్య దేశాల్లో 50 ఏళ్లు దాటిన మహిళల్లోనే బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తుండగా, భారతదేశంలో మాత్రం 4050 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లోనే దీని ప్రాబల్యం అధికంగా ఉంది. జన్యుపరమైన అంశాలు, జీవనశైలి మార్పులే ఇందుకు కారణమై ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ మహిళలు 40 ఏళ్ల వయసు నుంచే బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని వారు సూచించారు. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు వ్యూహాలను మరింత పక్కాగా రూపొందించడానికి దేశంలో పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాల్సి ఉందని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది.

## మలయాళ దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



**తిరువనంతపురం, డిసెంబరు 20:** ప్రముఖ మలయాళ నటుడు, రచయిత, దర్శకుడు శ్రీనివాసన్ కన్నుమూశారు. ఆయన వయసు 69 సంవత్సరాలు. గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన త్రిపుణితురలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్రీనివాసన్‌కు భార్య విమల, ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ ఉన్నారు. వీరిద్దరూ మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తుండటం గమనార్హం. శ్రీనివాసన్ సినీ ప్రస్థానం ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగింది. తన కెరీర్ లో ఆయన 225కి పైగా చిత్రాల్లో నటించారు.

తనదైన ప్రత్యేక నటన, సామాజిక అంశాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించే హాస్యంతో మలయాళ సినిమాపై చెరగని ముద్ర వేశారు. నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగానూ ఆయన పరిశ్రమకు ఎనలేని సేవ చేశారు. ఆయన కలం నుంచి సందేశం , నడోడికాట్టు , తలయానమంత్రం వంటి ఎన్నో అద్భుతమైన కథలు జాలువారాయి.

## రూ.3 కోట్ల బీమా సొమ్ముకోసం

# తండ్రిని చంపిన కన్నకొడుకులు!



**తిరువళ్లూరు, డిసెంబరు 20:** తమిళనాడులో ఓ దారుణ ఘటన వెలుగుచూసింది. కన్న తండ్రిని అత్యంత కిరాతకంగా హత్య చేయించి, అది ప్రమాదవశాత్తు పాము కాటుతో జరిగినట్టుగా చిత్రీకరించారు ఇద్దరు కుమారులు. రూ.3 కోట్ల బీమా సొమ్ము కోసమే వారు ఈ దారుణానికి ఒడిగట్టారని తెలుస్తోంది. బీమా క్లెయిమ్ ప్రక్రియలో అధికారులకు వచ్చిన అనుమానంతో ఈ హత్య వెనుక ఉన్న కుట్ర బయటపడింది. తిరువళ్లూరు జిల్లాకు చెందిన గణేశన్ (56) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్‌లో ఆయన పాము కాటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. అంత్యక్రియలు పూర్తయ్యాక, గణేశన్ పేరు మీద ఉన్న రూ.3 కోట్ల బీమా కోసం ఆయన ఇద్దరు కుమారులు బీమా సంస్థను సంప్రదించారు. గణేశన్ పేరు మీద అధిక మొత్తంలో పలు బీమా పాలసీలు ఉండటం, క్లెయిమ్ కోసం వచ్చిన కుమారుల ప్రవర్తనపై అనుమానం రావడంతో బీమా సంస్థ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసును లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. బీమా డబ్బు కోసమే కొడుకులు పథకం ప్రకారం తండ్రిని హత్య చేయించారని తేలింది. హత్యకు వారం రోజుల ముందు కూడా ఓసారి ప్రయత్నించి విఫలమయ్యారని నిందితులు అంగీకరించారు. ఆ తర్వాత అత్యంత విషపూరితమైన పామును తీసుకొచ్చి, నిద్రిస్తున్న తండ్రి మెడపై కాటు వేయించారు. అది ప్రమాదమని నమ్మించేందుకు పామును అక్కడే చంపేశారు. ఉద్దేశపూర్వకంగానే ఆసుపత్రికి తరలించడంలో ఆలస్యం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు కుమారులతో పాటు వారికి సహకరించిన మరో ఆరుగురిని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బాద్‌షా తనయుడికి తొలి బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ అవార్డు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా తన తొలి అవార్డును అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఇండియన్ ఆఫ్ ది ఇయర్ కార్యక్రమంలో బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన తన అవార్డును తల్లి గౌరీ ఖాన్‌కు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యన్ ఖాన్ మాట్లాడుతూ, తొలిసారి దర్శకత్వం వహించిన నన్ను నమ్మిన నెట్‌ఫ్లిక్స్‌కు, నటీనటులకు, సిబ్బందికి ధన్యవాదాలు. ఇది నా మొదటి అవార్డు. మా నాన్నలాగే నాకూ అవార్డులంటే చాలా ఇష్టం. కానీ ఈ అవార్డు ఆయన కోసం కాదు, మా అమ్మ కోసం. ఎందుకంటే, త్వరగా పడుకోవాలని, ఇతరులను ఎగతాళి చేయొద్దని, అసభ్య పదజాలం వాడొద్దని అమ్మ ఎప్పుడూ చెబుతుంది. సరిగ్గా నేను చేసిన ఆ పనులకే ఈ రోజు నాకు ఈ అవార్డు వచ్చింది. మా అమ్మను సంతోషపెట్టినందుకు థ్యాంక్స్. ఈ రోజు ఇంటికి వెళ్లాక నాకు తిట్లు తక్కువ పడతాయని ఆశిస్తున్నానని చమత్కరించారు. ఇదే కార్యక్రమంలో ఆర్యన్ అమ్మమ్మ సవితా చిబ్బర్ మనవడి విజయాన్ని చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాకు చాలా సంతోషంగా ఉంది. నా ఆశీస్సులు వాడికి ఎప్పుడూ ఉంటాయి. దేశమంతా నా మనవడి ప్రతిభను గుర్తించడం గర్వంగా ఉందని ఆమె ఆనందంతో అన్నారు. నానమ్మ మాటలకు స్పందించిన ఆర్యన్, తన తదుపరి అవార్డు కచ్చితంగా ఆమెకే అంకితం ఇస్తానని మాటిచ్చారు. ఆ తర్వాత వేదిక దిగివచ్చి నానమ్మను ఆలింగనం చేసుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. ఆర్యన్ ఖాన్, నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. లక్ష్య, బాబీ డియోల్, సహెర్ బంబా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌కు ఆయనే క్రియేటర్, రైటర్, షోరన్నర్‌గా వ్యవహరించారు.

## ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి

**గువాహతి, డిసెంబరు 20:** అస్సాంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హోజాయ్ జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున సైరంగ్‌న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 8 ఏనుగులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక ఏనుగు పిల్లను అటవీ అధికారులు రక్షించారు. ప్రమాద తీవ్రతకు రైలు ఇంజన్‌తో పాటు ఐదు బోగీలు పట్టాలు తప్పాయి, శనివారం తెల్లవారుజామున 2:17 గంటల ప్రాంతంలో మిజోరాంలోని సైరంగ్ నుంచి ఢిల్లీ వెళుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ ఈ ప్రమాదానికి గురైంది. గువాహటికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది.

ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ప్రమాద వార్త తెలియగానే సహాయక బృందాలు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# తమిళనాడులో 97.37 లక్షలు, గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లు తొలగింపు

### సర్ ముగిసాక ఇసి ప్రకటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా పలు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేసింది. ఒక్క తమిళనాడులోనే సుమారు 97.37 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఈ తొలగింపుల తర్వాత తమిళనాడులో మొత్తం ఓటర్ల సంఖ్య 6.41 కోట్ల నుంచి 5.43 కోట్లకు తగ్గింది. తొలగించిన వారిలో 26.94 లక్షల మంది మరణించగా, 66.44 లక్షల మంది శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లారని, మరో 3.39 లక్షల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొలత్తూర్ నియోజకవర్గంలో 1.03 లక్షల ఓట్లు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ నియోజకవర్గంలో 89 వేల ఓట్లు తగ్గడం గమనార్హం. రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల ఓట్లు, కోయంబత్తూరు జిల్లాలో 6.5 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించారు. ఇదే తరహాలో గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లను, ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షల ఓట్లను ఈసీ తొలగించింది. గుజరాత్‌లో ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.34 కోట్లకు పడిపోయింది. కాగా, ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల కోసం జనవరి 18 వరకు అవకాశం కల్పించారు. ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో ఈసీ వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాలి.

## రష్యా అధినేత పుతిన్ ముందే.. ప్రియురాలికి ప్రపోజ్ చేసిన జర్నలిస్టు




**మాస్కో, డిసెంబరు 20:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విలేకరుల సమావేశంలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. పుతిన్ ముందే ఓ యువ జర్నలిస్టు.. తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అసలేం జరిగిందంటే.. విలేకరుల సమావేశంలో పాల్గొన్న పుతిన్‌ను రిపోర్టర్లు పలు ప్రశ్నలు అడగ్గా.. అధ్యక్షుడు బదులిస్తూ వచ్చారు. ఈ క్రమంలో కిరిల్ బజానోవ్ అనే 23 యేళ్ల యువ జర్నలిస్టు వంతు వచ్చింది. అతడు 'నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను' అని ప్లకార్డును పట్టుకొని.. పుతిన్ ముందే తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా నవ్వులు చిందించారు. కిరిల్ మాట్లాడుతూ.. 'నా స్నేహితురాలు దీన్ని చూస్తోంది. ఒల్గా నువ్వు నన్ను పెళ్లి చేసుకుంటావా? ప్లీజ్ నన్ను పెళ్లి చేసుకో.. నేను నీకు ప్రపోజ్ చేస్తున్నా' అని పేర్కొన్నాడు. వెంటనే ఆ ప్రాంగణంలోని వారంతా చప్పట్లు కొట్టారు. అనంతరం అతడు పుతిన్‌తో మాట్లాడుతూ.. రష్యాలో జీవన వ్యయం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. తాను, తన స్నేహితురాలు ఎనిమిదేళ్లుగా కలిసి ఉంటున్నామని అయితే, విస్తృత ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా పెళ్లి చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇక, సమావేశం కొనసాగుతుండగా.. ప్రోగ్రామ్ హోస్ట్ కీలక ప్రకటన చేశారు. జర్నలిస్టు కిరిల్ బజానోవ్ ప్రపోజల్‌ను అతడి స్నేహితురాలు అంగీకరించినట్లు తెలిపారు.

దీంతో పుతిన్‌తో సహా అక్కడున్న వారంతా ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. తన వివాహ వేడుకకు హాజరుకావాలని కిరిల్ పుతిన్‌ను ఆహ్వానించారు.

ఈ ఆహ్వానంపై అధ్యక్షుడి నుంచి ఎలాంటి స్పందన లేదు. అయితే, కిరిల్‌కు ఆర్థికసాయం ప్రకటించారు. 'కిరిల్ యువ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తం చేశాడు. అది నిజమే. ఇప్పుడు మనం విరాళాలతో అతడి పెళ్లికి కావాల్సిన డబ్బును సేకరించాలి' అని అన్నారు.

# సంక్షిప్తంగా..

## అగ్నివీరులకు బిఎస్‌ఎఫ్ నియామకాల్లో రిజర్వేషన్ కోటా పెంపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** అగ్నివీరులకు కేంద్రం శుభవార్త చెప్పింది. సరిహద్దు భద్రతా దళం నియామకాల్లో అగ్నివీరులకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. బిఎస్‌ఎఫ్ కానిస్టేబుళ్ల నియామకాల్లో ఇప్పటివరకు 10 శాతంగా ఉన్న అగ్నివీరుల రిజర్వేషన్ కోటాను 50 శాతానికి పెంచినట్లు పేర్కొంది. మొదటి దశలో మాజీ అగ్నివీరులకు కేటాయించిన 50 శాతం ఖాళీలకు, రెండో దశలో మాజీ అగ్నివీరులు కాకుండా మిగిలిన (పది శాతం మాజీ సైనికులతో సహా) ఖాళీలకు నియామకాలు నిర్వహిస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. మొదటి దశలో ఒక నిర్దిష్ట విభాగంలో మాజీ అగ్నివీరులతో కాకుండా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపింది.

## యువకుడి కారుణ్యమరణంపై సుప్రీంకోర్టు అంతర్మథనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పదమూడేళ్లుగా జీవచ్ఛవంలా మారిన యువకుడు హరీశ్ రాణాకు లైఫ్ సపోర్ట్ ను ఉపసంహరించి, కారుణ్య మరణం (పాసివ్ యుథనేషియా) ప్రసాదించే విషయంపై సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేసులో న్యాయపరమైన, నైతికపరమైన ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో జనవరి 13న హరీశ్ తల్లిదండ్రుల వాదనలు విన్న తర్వాత కీలక తీర్పు వెలువరించనుంది. జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఇక దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించింది. హరీశ్‌ను పరీక్షించిన ఢిల్లీ ఎయిమ్స్ సెకండరీ మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదికను అధ్యయనం చేయాలని న్యాయవాదులను ఆదేశించింది. ఆ నివేదిక చాలా బాధాకరం. మాకు ఇదొక పెద్ద సవాలు.

## తోషాఖానకేసులో ఇమ్రాన్ దంపతులకు 17 యేళ్లచొప్పున జైలుశిక్ష

**ఇస్లామాబాద్, డిసెంబరు 20:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్‌ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్‌కు మరో భారీ షాక్ తగిలింది. తోషాఖానా2 అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీకి ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల చొప్పున జైలుశిక్ష విధించింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలులోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. 2021 మే నెలలో సౌదీ అరే బియా పర్యటన సందర్భంగా సౌదీ యువ రాజు ఇమ్రాన్ దంపతులకు ఖరీదైన బల్గరి నగల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు.


ప్రభుత్వ ఖజానాకు (తోషఖానా) చేరిన ఈ బహుమతిని, నిబంధనలకు విరుద్ధంగా చాలా తక్కువ ధరకు కొనుగోలు చేశారనేది వీరిపై ఉన్న ప్రధాన ఆరోపణ.

ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ తీర్పును ప్రకటించారు.

## మోసాల కట్టడికి సింగపూర్‌లో కొరడాదెబ్బల శిక్షలు

**సింగపూర్‌సిటీ, డిసెంబరు 20:** పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు సింగపూర్ ప్రభుత్వం చట్టంలో కీలక మార్పులు చేసింది. దీని ప్రకారం, మోసాలకు పాల్పడిన వారికి శిక్షగా కొరడా దెబ్బలు విధించనుంది. ఈ శిక్ష ఈనెల30వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు సింగపూర్ ప్రభుత్వం వెల్లడించింది. గత నెలలో పార్లమెంటు ఈ మార్పులను ఆమోదించింది. దేశంలో మోసపూరిత కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టడానికి నిబంధనల్లో మార్పులు చేసినట్లు సింగపూర్ హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. స్కామర్లు, వారిని నియమించుకునేవారు, ఆయా ముఠాల్లో ఉన్న వ్యక్తులకు కొరడా దెబ్బల శిక్షను విధించనున్నట్లు తెలిపింది.

## సిరియాలో ఐసిస్ స్థావరాలపై అమెరికా భీకర దాడులు



బీరూట్, డిసెంబరు 20: సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా అమెరికా సైన్యం భారీ ఎత్తున ప్రతీకార దాడులు నిర్వహించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా సెంట్రల్ కమాండ్ నేతృత్వంలో జరిగిన ఈ వైమానిక దాడులు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాయి. సిరియాలోని ఎడారి ప్రాంతాల్లో ఉన్న ఐసిస్ శిక్షణ కేంద్రాలు, ఆయుధ గిడ్డంగులు మరియు కమ్యూనికేషన్ కేంద్రాలపై అమెరికా యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. ఆపరేషన్ హాక్‌ఐ పేరుతో ఎయిర్ ఫోర్స్ చేపట్టిన ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అమెరికా సైనికులు, మిత్రదేశాల దళాలపై ఐసిస్ జరిపిన దాడులకు సమాధానంగానే ఈ భారీ ఆపరేషన్ చేపట్టినట్లు అమెరికా రక్షణ శాఖ(పెంటగాన్) స్పష్టం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు పుంజుకోకుండా వారి సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఉద్దేశం.

21-12Pg6exHMNWJQE.qxd:21-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:15 AM Page 1





## చదరంగంలో ముంబై ముందంజ

శ్రీకాళహస్తి, డిసెంబరు 20 ప్రభాతవార్త: తిరుపతి ఐఐటిలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్‌లో చదరంగం పోటీలు ఉత్కంఠ భరితంగా సాగుతుండగా టెన్నిస్ మెన్స్, ఉమెన్స్ పోటీలు ఫైనల్స్ చేరుకున్నాయి. శనివారం జరిగిన పోటీల వివరాలు ఇలా ఉన్నాయి. చదరంగం పోటీల్లో ఆరు (గ్రూప్స్) రౌండ్లలో ముంబై ఐఐటి విద్యార్థులు 16 పాయింట్లతో పట్టికలో అగ్రభాగాన నిలిచింది. మద్రాస్ ఐఐటి, ఖరగ్‌పూర్‌లు స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగిస్తూ రెండవ మూడవ స్థానాల్లో 15.5 పాయింట్స్‌తో పయనిస్తున్నాయి. కాగా మూడవ స్థానంలో ఎబిహెచ్‌యు, వారణాసి ఐఐటి విద్యార్థులు 14పాయింట్లతో ఉన్నాయి. చివరి రౌండ్ జరగాల్సి ఉంది.

### టెన్నిస్ పోటీల వివరాలు

టెన్నిస్‌లో ఇటు మహిళలు అటు పురుషులు నువ్వానేనా? అన్నట్లు పోటీ పడి ఆడుతున్నారు. దాదాపు పోటీలు సెమిఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్ పోటీలు రసవత్తరంగా మారాయి. మహిళ పోటీల్లో ఐఐటి న్యూఢిల్లీ, మద్రాసులు ఫైనల్‌కు చేరుకున్నాయి. రాత్రికి ఫైనల్స్ పోటీలు నిర్వహించనున్నట్లు సన్నాహాలు జరుగుతున్నాయని నిర్వాహకులు వివరించారు. పాట్నా ఐఐటి విద్యార్థులు మూడవ స్థానంలో ఉన్నారు. కాగా పురుషుల పోటీల్లో సెమీఫైనల్స్‌కు చేరాయి. ఇందులో కాన్పూర్, మద్రాసు, ఢిల్లీ, ముంబై పోటీలు పడుతూ ప్రతిష్టాత్మకంగా సాగిస్తున్నారు.

# రాష్ట్ర ఆదాయం అదుర్స్

● నవంబరునాటికి రూ.67,235 కోట్లు రాబడి ● ఈ ఏడాది రూ.1,34,208 కోట్లు లక్ష్యం




విజయవాడ, డిసెంబరు 20,(ప్రభాతవార్త)ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వంత ఆదాయం నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 10 వరకు రూ.67,235 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది లక్ష్యం రూ.1,34,208 కోట్లు లక్ష్య నిర్దేశనం చేసుకున్నారు. ఈ క్రమంలో గడిచిన ఎనిమిది నెలల కాలానికి ఇప్పటికి వరకు వచ్చిన ఆదాయాన్ని గమనిస్తే దాదాపు సగం సాధించినట్లయింది. ప్రస్తుతం డిసెంబరు నెల చివరికి వచ్చింది. ఈ నెల పూర్తయితే మూడు త్రైమాసికాలు ముగిసినట్లేనని సంబంధిత అధికారులు తెలిపారు. జనవరి నుంచి మార్చి వరకు చివరి త్రైమాసికంలో సొంత రాబడులు పెరిగేలా చూడాలని ఆర్థిక శాఖ అధికారులు జిల్లా యంత్రాంగాలకు నిర్దేశిస్తున్నారు.

ఏ జిల్లాలో ఏ విభాగం నుంచి ఎంత ఆదాయం వచ్చింది, గతంలో ఎంత ఉంది ఎక్కడ నుంచి అధిక ఆదాయం రాబట్టే ఆస్కారం ఉంది అనే అంశాలను ఆర్థిక శాఖ అధికారులు కలెక్టర్లకు అందుబాటులో ఉంచారు. రిజిస్ట్రేషన్ల రాబడి లక్ష్యం కన్నా అధికంగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబరు నెలాఖరు వరకు రూ.6,508.16 కోట్లు లక్ష్యం కాగా రూ.7,194.33 కోట్లు సాధించింది. కిందటి ఏడాది ఇదే సమయానికి అది రూ.5,465.79 కోట్లు మాత్రమే. మొత్తంగా 31.62శాతం ఆదాయం కిందటి ఏడాది కన్నా అధికంగా లభించింది. రవాణా రంగంలో నవంబరు వరకు రూ.3,197.61 కోట్ల రాబడి దక్కింది. కిందటి ఏడాది ఇదే సమయానికి రూ.3,060.49 కోట్లే. అదనంగా 4.48 మేర సాధించారు. అటవీ శాఖ నుంచి అధిక ఆదాయం ఆశించినా వచ్చింది స్వల్పమే రూ.400 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం కాగా, కేవలం రూ.38.628 కోట్లు మాత్రమే దక్కింది. ఎర్రచందనం వేలం ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం ఆశించినా అందుకు అవకాశం కుదరలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడి లక్ష్యం రూ.1,34,208 కోట్లు కాగా ప్రస్తుతం రూ. 67,235 కోట్లు సాధించింది. రూ. 66,973 కోట్లు ఇంకా సాధించాల్సి ఉంది. 2024-25 డిసెంబరు 10 వరకు రూ.64,688 కోట్లు వచ్చింది. ఇక ఆదాయ వృద్ధిని గమనిస్తే జీఎస్టీ సంస్కరణల నేపధ్యంలో కొంత తగ్గింది.అయితే అనంతరం పుంజుకుంది.ఆర్థిక సంవత్సరంలో ప్రతి మూడు నెలలను ఒక సమీక్షగా తీసుకుంటారు. మొత్తం నాలుగు త్రైమాసికాలుగా విశ్లేషిస్తారు. తొలి రెండు త్రైమాసికాల్లో రాష్ట్ర రాబడి కిందటి ఏడాది కన్నా అధికంగానే ఉందని పేర్కొంటున్నారు. నవంబరులో జీఎస్టీ 2.0 ప్రభావం కొంతమేర పడి ఆ వసూళ్లలో 2శాతం మేర తగ్గదల కనిపించింది. డిసెంబరు ప్రారంభం వరకు ఉన్న లెక్కల ప్రకారం గనులు, భూగర్భ వనరులు మినహా మిగిలిన అన్ని శాఖల నుంచి రాబడి ఆశించినట్లుగా ఉందని విశ్లేషించారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం ఆశించిన దానికన్నా ఎక్కువ ఉంది. నవంబరు నెలాఖరు వరకు అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం లక్ష్యంతో పోలిస్తే 110 శాతం మేర రాబడులు సాధ్యమయ్యాయి. జీఎస్టీ వృద్ధి దేశ, రాష్ట్రానికి స్వంత ఆదాయాన్ని విస్తృతంగా పెంచే దిశలో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం పకడ్బందీగా కార్యాచరణ అమలు చేస్తోంది.



## డాక్టర్లు విదేశాలకు స్వేచ్ఛగా పోవచ్చు!

### కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రి జెపి నడ్డా

లక్నో, డిసెంబరు 20: దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని యువ డాక్టర్లు ఇక ఫిర్యాదు చేయరాదు అని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా అన్నారు. దేశంలో ఉన్న వనరులను, సంస్థలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విదేశాలకు వెళ్లాలనుకుంటున్న యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ విదేశాలకు వెళ్లే నెపంతో దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని నిందలు వేయకూడదని మంత్రి నడ్డా పేర్కొన్నారు. లక్నోలో కింగ్ జార్జి మెడికల్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ భారత్‌లో సదు పాయాలు లేవని నిందలు వేయవద్దు అన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలను, సదుపాయాల్ని వాడుకోవా లన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ వైద్య వ్యవస్థ పూర్తిగా మారిందన్నారు. దేశంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థల సంఖ్య ఇప్పుడు 23కు పెరిగిందన్నారు.

# జనవరి 2 నుండి ఆరుద్ర ఉత్సవాలు

● శ్రీ శివకామ సుందరి సమేత నటరాజస్వామి ఆలయంలో ఉత్సవాలు ● వాట్సప్‌లో దుర్గమ్మవారి ఆర్జిత సేవలు

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 20 ప్రభాతవార్త: శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో జనవరి 2 నుండి ఆరుద్ర నక్షత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 2వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వార్లకు మంగళస్నానాలు, వధూవరులుగా అలంకరణ, సాయంత్రం 4 గంటకు అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ, బలిహారణ, నీరాజన, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం, 3వ తేదీ ఉదయం 8 గంటలకు మూలమంత్ర హవనములు, బలిహారణ, ఔపోసన, మంటపపూజలు, సాయంత్రం 4.30 గంటలకు మూలమంత్ర హవనాలు, బలిహారణ, ఔపోసన, మంటపపూజలు, రాత్రి 6 గంటలకు శ్రీ శివకామసుందరీ సమేత నటజార స్వామివారి దివ్య లీలా కళ్యాణోత్సవ క్రతువు, రాత్రి 10 గంటలకు శ్రీ నటరాజస్వామి వారికి ఆర్ద్రోత్సవము (అభిషేకం, అన్నాభిషేకం), 4వ తేదీ ఉదయం 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, అనంతరం మూలమంత్ర హవనం, మంటపపూజలు, బలిహారణ, 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొనే వారు ఉభయరుసుము రు.1000లతో (ఇరువురికి) ప్రవేశం వుంటుందని, శేషవస్త్రం, రవికముక్క, శ్రీ చక్రలడ్డూ అందిస్తామని ఇఓ తెలిపారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మవారి ఆర్జిత సేవలు వాట్సప్‌లో లభ్యం

శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆర్జిత సేవలు, ప్రసాదం, విరాళాలు అన్ని ఇక నుండి 95523 00009 ద్వారా బుక్‌చేసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మన మిత్ర వాట్సప్ సేవ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. శ్రీ అమ్మవారి ఆలయంలో జరిగే ప్రసాద వితరణ నిమిత్తం రు.1లక్షను విరాళంగా విజయవాడకు చెందిన డి శ్రీనివాస్ ప్రసాద్ తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం విరాళంగా అందించారు. అలాగే చెన్నైకు చెందిన ఎం బాబ్జి మరియు వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం శనివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.




## వ్యర్థాలను వనరులుగా మారుద్దాం

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: వ్యర్థాలను సరైన ఆలోచన, కార్యాచరణతో విలువైన వనరులుగా మార్చడం ద్వారా సర్క్యులర్ ఎకానమీతో ఆర్థికంగా, సామాజికంగా, పర్యావరణం పరంగా బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. డిసెంబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా నందిగామ మునిసిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, స్థానిక ప్రజాప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 సాకారానికి ముందడుగుగా ప్రతిఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసర ముందని.. ప్రకృతి వ్యవసాయం, జల వనరుల సంరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్య మివ్వడం, ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉండటం తదితరాల వల్ల భావి తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని బహుమతిగా అందించేందుకు వీలవు తుందన్నారు. 33 శాతం హరిత విస్తీర్ణం ఉండాలని, అయితే జిల్లాలో ఇది 25 శాతం ఉండాలని, ఇందుకోసం గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను కలెక్టర్ లక్ష్మీశ.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు. నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మునిసిపల్ కమిషనర్ లోవరాజు, మెప్మా పీడీ మురళి, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, స్థానిక ప్రజలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ లేని సమాజమే లక్ష్యం

### - యువత బాధ్యతగా తీసుకోవాలి: మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చాలని.. పోలీసులు వస్తారని, ప్రజాప్రతినిధులు చూసుకుంటారని ఎదురుచూడకుండా.. విద్యార్థులే దీనిని బాధ్యతగా తీసుకుని అరికట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి దేవస్థానం వద్ద మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కోసం చేపట్టిన “అభ్యుదయం” సైకిల్ యాత్ర సభ్యులను పూలమాలలతో సత్కరించిన ఆయన యాత్రని ప్రారంభించారు. అనంతరం యువతతో కలిసి ఆయన స్వయంగా సైకిల్ తొక్కి యాత్రను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల కలిగే కష్టాలు, నష్టాల గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని, అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. సమాజ హితం కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, గత వెయ్యి కిలోమీటర్లుగా ఈ చైతన్య యాత్రను కొనసాగిస్తున్న 25 మంది పోలీసుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని, యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు... భవిష్యత్తు ముద్దు' అనే నినాదాలతో కూడిన గోడపత్రికలను మంత్రి ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అందరం కలిసి నడుం బిగిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, కింజరాపు హరిప్రసాద్, బోయన రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బడా సైబర్ మోసం

హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో మరో బడా సైబర్ నేరం వెలుగు చూసింది. స్టార్ మార్కెట్లో పెట్టుబడుల పేరిట ఓ డాక్టర్‌ను సైబర్ నేరగాళ్లు పథకం ప్రకారం 14 కోట్ల రూపాయలను మోసం ద్వారా కాజేశారు. ఒక పథకం ప్రకారం సైబర్ నేరగాళ్లు ఒక అందమైన అమ్మాయి ఫోటోను సదరు వైద్యుడి వాట్సాప్‌కు పంపి ముగ్గులోకి లాగారు. అనంతరం ఆ అమ్మాయి తాను ఒంటరిదానినని, స్టాక్ మార్కెట్లో పెట్టుబడు ల కిటుకులు చెబుతానని నమ్మబలికింది. ఆ తరువాత మెల్లిమెల్లిగా దండిగా లాభాలు వచ్చేలా చేస్తానని నమ్మించి దశల వారిగా ఏకంగా 14 కోట్ల రూపాయలను కాజేసింది. ఈ క్రమంలో సదరు వైద్యుడు తన ఇంటిని కూడా అమ్ముకుని మరీ ఆ మాయ లేడి చెప్పినట్లుగా డబ్బులు పంపుతూ పోయాడు. 14 కోట్ల రూపాయల డబ్బులు దోచుకున్న తరువాత ఆ నేరగత్తె ఫోన్ స్విచాఫ్ చేసింది. దీంతో బాధితుడు లబోదిబోమంటూ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారించిన సైబర్ క్రైం పోలీసులు ఈ గోల్‌మాల్ కాంబోడియా కేంద్రం గా చైనాకు చెందిన సైబర్ నేరగాళ్లు చేసినట్లుగా తేల్చారు. ఈ గోల్‌మాల్‌కు మ్యూల్ ఖాతాలు ఇచ్చిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే వీరివద్ద నయాపైస కూడా లేకపోవడంతో పోలీసులు ఏమీ చేయలేక పోయారు. ఈ రాకెట్‌లో నలుగురికి సహకరించిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా ఈ తరహా నేరాల పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు కోరుతున్నారు.





మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసం వద్ద జగన్, కెసిఆర్, కెటిఆర్‌లతో కటౌట్ ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లికి చెందిన వైసిపి నేత రవీందర్‌యాదవ్




## స్థానికులకు తొలిరోజే దర్శనం కల్పించాలి

తిరుపతి, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల చిన్నచూపు చూస్తోందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల సిఫార్సు లేఖలు తీసుకోవడం లేదని మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ నేత డాక్టర్ చింతామోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో స్థానికులకు వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజే దర్శనం కల్పించాలని డిమాండ్ చేశారు. టిటిడిలో బోర్డు, అధికారుల తీరుపై నిరసిస్తూ శనివారం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నేతలతో కలసి ఆయన నిరసన తెలిపారు. బిజెపి, టిడిపిలకే విఐపి బ్రేక్ దర్శనాలుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు ఒక్కరికీ కూడా బ్రేక్ దర్శనాలు ఇవ్వడంలేదని, మమ్మల్ని అంటరానివారుగా టిటిడి భావిస్తోందని ఆగ్రహం వెలిబుచ్చారు. ఏకాదశిరోజు స్థానికులకు దర్శనం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు వేలాదిమందికి ప్రత్యేక దర్శనాలు ఉచితంగా కల్పించామన్నారు. తిరుమల ఆలయంలో, తిరుపతి వాసులపై పెత్తనం ఏంటని ప్రశ్నించారు. టిటిడి వ్యాపారసంస్థ కాదని, ధార్మిక సంస్థ అని మర్చిపోయిన అధికారులు రెండు పార్టీలకే ప్రాధాన్యత ఇవ్వడం మంచిదికాదన్నారు. అందరికీ ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని టిటిడి చిన్నచూపు చూస్తోందని ఆవేదన చెందారు.



## ఆ వైసిపి నేతపై చర్యలు తీసుకోండి

తిరుపతి, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని పవిత్రమైన శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద మద్యం సేవించి మత్తులో తుళ్ళిన వైసిపి నేత పసుపులేటి సురేశ్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ టిటిడి సివిఎస్‌ఓ మురళీకృష్ణకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన అనుచరులతో కలసి సివిఎస్‌ఓను కలసి ఫిర్యాదు చేశారు. శ్రీదేవి కాంప్లెక్స్ ఆవరణలో పలురకాల వ్యాపారులు, దుకాణాదారులు పవిత్రంగా నడుపుకుంటున్నారని, అక్కడ రాత్రివేళ వైసిపి నేత పసుపులేటి సురేశ్ మద్యం సేవించి తుళ్ళిపడటం దారుణమన్నారు. ఇందుకు సంబంధించి వీడియో క్లిప్పింగ్‌లను అందజేశారు. దీనిపై సనాతన పరిరక్షకుడు, వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి స్పందించాలని కిరణ్ డిమాండ్ చేశారు. మందు తాగిన దృశ్యాలు కళ్ళకు కట్టినట్లు ఉన్నా తప్పించుకునేందుకు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. దీనిపై సివిఎస్‌ఓకు ఫిర్యాదు చేశామని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## దాడులను ఖండించని వారు భారతీయులేనా?: విజయసాయిరెడ్డి

విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించని వారు భారతీయులేనా అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఈ దాడుల పట్ల దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న క్రమంలో విజయసాయి తీవ్రంగా స్పందించారు. ఈ హింసను నరమేధంగా అభివర్ణించిన ఆయన, ఈ దాడులను ఖండించని వారు అసలు భారతీయులేనా? అంటూ సంచలన ప్రశ్నలు సంధించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ, మతం పేరుతో సాగుతున్న ఈ హింస మానవత్వానికే మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. “బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను ఖండించకుండా మౌనంగా ఉన్న రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ దేశంలో కొనసాగే నైతిక హక్కు ఉందా?“ అని నిలదీశారు. భారతదేశం సహనానికి, మత సామరస్యానికి ప్రతీక అని, అలాంటి దేశంలో ఉంటూ ఈ దాడులపై స్పందించకపోవడం దేశభక్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక దేశ సమస్య కాదని, అంతర్జాతీయ మానవ హక్కుల ఉల్లంఘన అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బాధితుల పక్షాన నిలబడకుండా మౌనం పాటించడం అనైతికమని, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించడమేనని అన్నారు. ఈ దాడులను ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిద్దామని ఆయన పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ హింసాకాండపై భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని, బాధితులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆక్రమణకు కట్టుబడి... అధికారమే పెట్టుబడి

రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఆసుపత్రి భవనాలను తొలగిస్తున్న దృశ్యం



### చంద్రగిరిలో ఎస్వీ మెడికల్ కళాశాల భూములు కబ్జా

చంద్రగిరి, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఆక్రమణకు కట్టుబడి అధికారమే పెట్టుబడిగా ప్రభుత్వం చేస్తున్న దుస్సాహసంపై చంద్రగిరి ప్రజలు ఔరా అంటూ విస్తుపోతున్నారు. తిరుపతి జిల్లాలోని చారిత్రాత్మక చంద్రగిరిని తెలియని వారు వుండరంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే ప్రపంచం వ్యాప్తంగా హైటెక్ ముఖ్యమంత్రిగా గుర్తించబడిన నారా చంద్రబాబు నాయుడు సొంత మండల కేంద్రంగా ఖ్యాతి గడించింది. చంద్రగిరిలో పాతికేళ్ళ అనంతరం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని ఎంఎల్‌ఏగా భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా (క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఆశాజనంగా లేనప్పటికీ) కూటమి ప్రభుత్వ పెద్దలు కష్టపడుతున్న తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్న నేపధ్యంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న విచారకర సంఘటనలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. చారిత్రాత్మక చంద్రగిరిలో ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే కబ్జా చేసిన ఘటన చంద్రబాబు కూటమి ప్రభుత్వ విచిత్ర పోకడ సర్వత్రా విమర్శలకు దారితీస్తున్నది. తిరుపతి శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాలకు చెందిన చంద్రగిరిలోని భూములన్నీ దాదాపుగా చంద్రబాబు అధికారంలో వుంటున్న సమయంలోనే ఇతరులకు కేటాయించడం ద్వారా మింగేశారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆర్‌హెచ్‌టిసికి చెందిన సుమారు 1 ఎకరా 57 సెంట్లు భూమిలో గత ప్రభుత్వం మోడల్ రూరల్ హెల్త్ రీసెర్చ్ యూనిట్ (యంఆర్‌హెచ్‌ఆర్‌యు) కు 51 సెంట్లు కేటాయించింది. మరో 1 ఎకరా 06 సెంట్లు భూమి రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ (ఆర్‌హెచ్‌టిసి) భవన నిర్మాణానికి నిలుపుకున్నారు. వాస్తవానికి ఈ స్థలంలో యంఆర్‌హెచ్‌ఆర్‌యుకు భూమిని కేటాయించడంపై గతంలో ఎస్‌విఎంసి ప్రిన్సిపాల్ శ్రీధర్ తీవ్ర స్థాయిలో పోరాటమే చేశారు. అయితే నాటి ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గిన ఆయన మిన్నకుండిపోయారు. అదే సమయంలో తిరుపతి రుయాలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నిధులు విడుదల కావడంతో ఆర్‌హెచ్‌టిసి భవన సముదాయం నిర్మించడానికి ప్రభుత్వానికి వినతి చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్మాణానికి అవసరమైన నమూనా (బ్లూప్రింట్)ను సిద్ధం చేయమనడంతో ఆ మేరకు సుమారు 5-8 కోట్లుతో ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. అయితే ఆపై బాధ్యతలు చేపట్టిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్స్ తగిన రీతిలో స్పందించకపోవడంతో ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఆగిపోయింది. ఈ క్రమంలో మరోసారి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టింది. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణకు చంద్రబాబు చర్యలు చేపట్టడంతో చంద్రగిరి ఎంఎల్‌ఏ సదరు మెడికల్ కళాశాల స్థలంలో అన్నా క్యాంటీన్ కొరకు భవన నిర్మాణానికి కొంత స్థలాన్ని కలెక్టర్ ద్వారా తీసుకున్నట్లు తెలిసింది. బస్టాండ్‌కు చేరుకునే ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే గ్రామీణ ప్రాంత రోగులకు అన్నా క్యాంటీన్ ద్వారా ఆకలి బాధను తీర్చవచ్చును. ఇందుకు అందరూ మంచిదే కదా అని సానుకూలంగానే స్పందిస్తున్నారు. వాస్తవానికి అన్నా క్యాంటీన్ సైతం పూర్ధిసాయిలో ప్రభుత్వానిది కాదనే సత్యం చాలా మందికి తెలియదు. ప్రభుత్వం మారితే ఈ భవనం ఎవరి చేతులోకి వెళుతుందో తెలియని స్థితి. అదేవిధంగా మిగిలిన భూమిలో గల పాత ఆసుపత్రి భవనాలను తొలగించి ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి కేటాయించడం ప్రస్తుతం వాదాస్పదమవుతున్నది. చంద్రగిరిలో బిసి, ఎస్సీ పాఠశాల, కళాశాల విద్యార్థినులకు ఇంటిగ్రేటెడెట్ హాస్టల్ నిర్మించి నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే ఎస్సీ బాలుర హాస్టల్ సైతం నూకలగుంట వద్ద ప్రభుత్వ భవనంలోనే నిర్వహిస్తున్నారు. మరి కళాశాల విద్యార్థులకు సైతం ఇక్కడే భవనంపై మరో రెండు అంతస్తులు పెంచగలిగితే సరిపోతుంది కదా అనే విమర్శలు వస్తున్నాయి. అలా కుదరని పక్షంలో బిసి డిగ్రీ బాలురు విద్యార్థుల కొరకు వసతి గృహాన్ని నిర్మించి నిర్వహిస్తున్నారు. అక్కడే వున్న గుట్ట పోరంబోకు భూమిని చదును చేసుకుని బాలురు కొరకు ఇంటిగ్రేటెడెట్ హాస్టల్‌ను నిర్మించవచ్చును. చంద్రగిరి టవర్ క్లాక్ సెంటర్ గురించి చంద్రబాబుకు సైతం తెలిసిందే. ఇక్కడ వేలం నిర్వహిస్తే ఎకరా సుమారు 10 కోట్లు పైగానే ధర పలుకుతుంది. అంతటి ఖరీదైన స్థలంను ఎస్సీ హాస్టల్‌కు కేటాయించి, ఆసుపత్రికి మరెక్కడో డికెటి భూమిని కేటాయిస్తామని చెప్పడం విచిత్రమే కాగలదు. ఎస్సీ హాస్టల్ నిర్మించవద్దని చెప్పడం ఉద్దేశ్యం కాదు. వసతి గృహాలన్నీ ఒకే ప్రదేశంలో నిర్మించుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి వుండాలి కదా. మెడికల్ కళాశాలకు చెందిన భూమిని ఆఘమేఘాల మీద ఎస్సీ హాస్టల్‌కు కేటాయించడం ఏమిటనే ప్రశ్న తలెత్తుతున్నది.

21-12P g7exHMNWJQE.qxd:21-12P g7exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1



### పిపిపిపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో

# వైసిపి ద్వంద్వ వైఖరి

- పిపిపి అంటే జగన్‌కు అర్థం తెలిసి కూడా విషం చిమ్ముతున్నాడు: బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని రాష్ట్ర మంత్రి బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత మండిపడ్డారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలను ఏదో ఒక విధంగా తప్పు దోవ పట్టించి ఖిడైవర్షన్‌ఖి రాజకీయం చేయాలని ఆయన చూస్తున్నా రని, కానీ ప్రజలే ఆయన్ను రాజకీయాల నుండి డైవర్షన్ చేసి ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. "మెడికల్ కాలేజీల విషయంలో జగన్ వన్నీ పచ్చి అబద్ధాలే. ఆ పార్టీ ఎంపిలు ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో పిపిపి మోడల్‌కు మద్దతు తెలుపుతూ సంతకాలు పెడతారు. కానీ జగన్ మాత్రం ఇక్కడ గల్లీకి వచ్చి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. గతంలో కోడికత్తి డ్రామాలు, గులకరాయి డ్రామాలతో ప్రజలను నమ్మించవచ్చని భావించారు. ఇప్పుడు మళ్ళీ కోటి సంతకాలు అంటూ కొత్త నాటకానికి తెరలేపారు. గతంలో మిమ్మల్ని నమ్మి మోసపోయామని గ్రహించిన ప్రజలు, ఈసారి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మెడికల్ కాలేజీల ఏర్పాటుపై జగన్ మాటల్లో వాస్తవం లేదు" అని మంత్రి సవిత విమర్శించారు. "17 కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటున్న జగన్, వాటి కోసం రాష్ట్రం నుండి పెట్టిన పెట్టుబడి సున్నా. ఖర్చు పెట్టిన రూ.1550 కోట్లు కూడా కేంద్ర నిధులే. కాలేజీలు ఏ దశలో ఉన్నాయి? మీరు చేసిన ఖర్చు ఎం? అనే విషయాలపై ఆరోగ్య శాఖ మంత్రి త్వరలోనే లెక్కలతో సహా మీ ముసుగు తొలగిస్తారని అన్నారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య విద్యను, మెరుగైన వైద్యాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే పిపిపి మోడల్‌లో కాలేజీలను పూర్తి చేయాలని నిర్ణయించాం" అని వివరించారు. రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోకుండా, ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవిత సూచించారు.

# బీహార్ నుంచి బెంగాల్‌కు గంగలా బిజెపి ప్రవాహం

### జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి

### చొరబాటుదారులను రక్షించడానికే సర్‌ను వ్యతిరేకిస్తున్నారు

### ఈశాన్య ప్రాంత అభివృద్ధిపై దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం

### బెంగాల్, అసోం సభల్లో ప్రధాని మోడీ ధ్వజం

కోల్‌కతా/ గువహటి, డిసెంబరు 20: పవిత్ర గంగానది బీహార్ మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రవహించినట్లే ఇటీవల బీహార్‌లో బిజెపి సాధించిన విజయం వచ్చే ఏడాది బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధీమా వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని తాహెర్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. అంతకు ముందు కోల్‌కతా నుంచి తాహెర్‌పూర్‌కు ప్రధాని మోడీ హెలికాప్టర్‌లో వెళ్లగా, పొగమంచు కారణంగా ల్యాండింగ్ సాధ్యం కాలేదు. దీంతో కొద్దిసేపు చక్కర్లు కొట్టి తిరిగి కోల్‌కతా వచ్చేశారు. అక్కడి నుంచే ప్రధాని మోడీ తాహెర్‌పూర్ సభనుద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు. బీహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ పాలనలో అటవీ రాజనయం అంతమైందని, అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుత భయానక పాలన కూడా అంతమవుతుందని అన్నారు. బెంగాల్‌లో బిజెపికి పాలించే అవకాశం ఇస్తే, రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలతో నిండిపోతుందని మోడీ పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ తన ఇష్టం వచ్చినంతగా తనను, బిజెపిని వ్యతిరేకించవచ్చు. కానీ వారు విచ్చలవిడి అవినీతి పరిపాలనతో రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు కదా? అని ప్రధానమంత్రి ప్రశ్నించారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. చొరబాటుదారుల సమస్యను ప్రస్తావిస్తూ మమత బెనర్జీ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. "వారు.. 'చొరబాటుదారులారా, వెనక్కి వెళ్లండి అని చెప్పాల్సిన చోట, మోడీ వెనక్కి వెళ్లండి' అని అంటున్నారు. ఎందుకంటే ఆ చొరబాటుదారులు అధికార పార్టీకి అంకితభావం గల మద్దతుదారులు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, అధికార పార్టీ చొరబాటుదారులను లాలన చేస్తున్నాయి" అని మోడీ మండిపడ్డారు. వారిని గుర్తించే ప్రక్రియకు సంబంధించిన ఎస్‌ఐఆర్ (సర్)ను టిఎంసి వ్యతిరేకిస్తోందని, చొరబాటుదారులు బయటపడకుండా కాపాడేందుకే ఇలా చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ బెంగాల్‌కు, త్రిపురకు మధ్య ఉన్న పోలికను ప్రస్తావించారు. "త్రిపురలో 30ఏళ్ల కమ్యూనిస్టుల దుర్పాలన తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చాకే అక్కడ నిజమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో కమ్యూనిస్టుల పాలన ముగిసిన తర్వాత, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు. కానీ వాస్తవానికి, వామపక్ష శక్తుల దుర్లక్షణాలన్నింటినీ స్వీకరించారు. ప్రస్తుత పాలనలో అవినీతి అనేక రెట్లు పెరిగింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళి అర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బిజెపిని వ్యతిరేకించాలనుకుంటే టిఎంసి వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బిజెపికి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు.

#### ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ఈశాన్య ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోపించారు. ఈ వైఫల్యం జాతీయ భద్రతపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. గువహటి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. అలాగే అసోం తొలి ముఖ్యమంత్రి గోపీనాథ్ బర్దోలోయి విగ్రహాన్ని మోడీ ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ, గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో విధాన పక్షవాతం, రాజకీయ సంకనపలం లేకపోవడం వల్లే ఈ ప్రాంతం చాలా కాలంగా అభివృద్ధికి దూరమైందన్నారు. ఈశాన్య భారతంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ చేసిన తప్పులను తాము సరిచేస్తున్నామన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం మతపరమైన బుజ్జగింపులకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇచ్చిందని దుయ్యబట్టారు. బంగాల్, అసోంలో చొరబాటుదారులకు బహిరంగంగా అనుమతులు ఇచ్చిందని ఆయన విమర్శించారు. ఫలితంగా అడవులు, ప్రభుత్వ భూములు అక్రమణకు గురైనట్లు చెప్పారు. దీనివల్ల ఈ ప్రాంతాల జనాభా స్వరూపంతో పాటు అసోం రాష్ట్ర భద్రత, సాంస్కృతిక గుర్తింపు తీవ్ర ప్రమాదంలో పడిందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య ప్రాంతాలను అభివృద్ధికి దూరం పెట్టడం వల్ల దేశం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని మోదీ మండిపడ్డారు. దేశ ఐక్యత, భద్రత, సమగ్రత అన్నింటికీ తీవ్ర నష్టం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో దశాబ్దాల పాటు హింస రాజ్యమేలిందని విమర్శించారు. కేవలం 11 ఏళ్లలోనే ఆ పరిస్థితిని పూర్తిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఒకప్పుడు హింసతో అల్లాడిన ఈశాన్య ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధి బాట పట్టాయన్నారు. గతంలో హింస ప్రభావిత జిల్లాలుగా పిలిచిన ప్రాంతాలు ఇప్పుడు ఆకాంక్షిత జిల్లాలుగా మారాయన్నారు.

ఈ సందర్భంగా అసోం సిఎం హిమంతబిశ్వ శర్మను ప్రధాని ప్రశంసించారు.

# వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 20 ప్రభాతవార్త: స్వామి వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నత స్థానాలు చేరుకోవాలని రాష్ట్ర యువజన క్రీడాశాఖా మంత్రి మడింపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు గుంటూరు జిల్లా కెఎస్ యూనివర్శిటీ ఆర్‌అండ్‌డి ఆడిటోరియంలో నిర్వహించిన యువజనోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి రాంప్రసాదరెడ్డి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ దేశభవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించే శక్తి యువతకు మాత్రమే ఉందన్నారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్న మంత్రి ఇవి ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. యువతీ యువకులు సక్రమమైన మార్గంలో పయినిస్తూ తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవటమే కాకుండా సమాజాభివృద్ధికి తోడ్పాటునివ్వాలని సూచించారు. అభివృద్ధిలో అట్టడుగుకు చేరిన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో పారిశ్రామికి అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్న ఆయన గూగల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో యువత ఉద్యోగాల కోసం మనరాష్ట్రానికి వలసలు రావాల్సి ఉంటుందని జోస్యం చెప్పారు. ఐటిసంస్థలు పెద్దఎత్తున రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పరిశ్రమల స్థాపన, ఐటి సంస్థల ఏర్పాటుతో రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా పలు అంశాల్లో ప్రతిభ కనవరచిన యువతకు మంత్రి చేతులమీదుగా బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమీషనర్ ఎస్.భరణి, కెఎల్ యూనివర్శిటీ డైరెక్టర్ సాయివిజయ్ పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన యువతతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

# మాసబ్‌ట్యాంక్‌లో డ్రగ్స్ కలకలం

### 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండిఎంఎ లభ్యం

### కారు స్వాధీనం, కేసు నమోదు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 20, ప్రభాతవార్త: బంజారాహిల్స్ ఏసీపీ డివిజన్ పరిధిలోని మాసబ్‌ట్యాంక్‌లో డ్రగ్స్ కలకలం చోటుచేసుకొంది. ఛాచా నెహ్రూ పార్క్ పార్కింగ్ ప్రాంతంలో డ్రగ్స్‌ను, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నితిన్ సింగానియా, శ్రానిక్ సింగ్వీ అనే ఇద్దరు చాచా నెహ్రూ పార్క్ సమీపంలో డ్రగ్స్ విక్రయించడానికి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో మహిళా ఎస్సై చందన తన సిబ్బంది కలిసి ఆ ప్రాంతంపై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని అదుపులోకి తీసుకొన్నారు. కాగా నితిన్ 2023లో దూల్‌పేటకు చెందిన వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి దానికి అలవాటుపడ్డాడు. గత కొద్ది నెలల నుంచి అతను రిషబ్ అనే వ్యక్తి నుంచి గంజాయిని ఒక ఔన్సుకు రూ. 70 వేల నుంచి రూ. 80వేలకు కొనుగోలు చేస్తున్నాడు.

గతేడాది ఏప్రిల్ నుంచి అతను తన స్నేహితుడైన శ్రానిక్ సంగ్వీతో కలిసి కొకైన్, ఎండీఎంఏ ఉపయోగిం చడానికి అలవాటుపడ్డాడు. డ్రగ్స్‌ను విక్రయించేందుకు పెద్దమొత్తంలో వాటిని నగరానికి తీసుకొస్తున్నారు. తద్వారా వాటిని నగరంలోని తమ స్నేహితులైన సోమాజీగూడకు చెందిన వేదాంత్, జూబ్లీహిల్స్‌కు చెందిన యశ్, అమన్ ప్రీత్ సింగ్, బంజారా హిల్స్‌కు చెందిన చింతపల్లి ధర్మతేజలకు రూ. 6 వేలకు గ్రాము వంతున ఎండీఎంఏ, రూ. 12వేలకు గ్రాము వంతున కొకైన్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నితిన్ సింగానియా, శ్రానిక్ సంగ్వీలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక టాటా కర్వ్ ఈవీ కారు (టీఎస్ 11 ఏటీఆర్ 6191)ను, 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఖరీదైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

#### ఆస్పత్రి సిబ్బంది వద్ద డ్రగ్స్ లభ్యం

అమీర్‌పేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది నుంచి ఈగల్ ఫోర్స్ బృందం డ్రగ్స్‌ను పట్టుకొంది. వివరాల్లోకి వెళితే.. అమీర్‌పేటలోని ధరం కరం రోడ్డులో ఉన్న గురుగోవింద్ సింగ్ మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద మాదక ద్రవ్యాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ ఫోర్స్ బృందం, ఎస్సార్‌నగర్ పోలీసులతో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. ఆసిఫ్ గౌలానీ(31) అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు.

గుజరాత్ రాష్ట్రంలోని బావ్‌నగర్ జిల్లాకు చెందిన ఆసిఫ్ గౌలానీ కుటుంబం జీవనోపాధి నిమిత్తం రంగారెడ్డి జిల్లా కొంపల్లికి చేరుకుని స్థిరపడింది. మద్యానికి బానిసై 2021లో స్నేహితులతో కలిసి గోవాకు వెళ్లి మాదక ద్రవ్యాలను వినియోగించడం అలవాటు చేసుకున్నాడు.

ఇటీవల కొరియర్ ద్వారా 10 గ్రాముల ఎండీఎంఏ తెప్పించుకుని 5 గ్రాములు తానే వినియో గించాడు. మిగిలినది విక్రయిస్తుండగా ఈగల్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి ఎస్సార్‌నగర్ పోలీసులకు అప్పగించగా పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

# విజయవాడ, విశాఖ నగరాల్లో పిపిపి విధానంలో రోడ్ల నిర్మాణం



- రూ.478 కోట్లతో 112 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు
- ఇతర పట్టణాల్లోనే ఇదే విధానం అమలుకు కార్యాచరణ

విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పిపిపి) విధానంలో నగరాల్లో రహదారులు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పలు కీలక ప్రాంతాల్లో, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సీఎం ఆదేశాలతో ఇప్పటికే డీపీఆర్‌లు సైతం అధికారులు సిద్ధం చేశారు. త్వరలోనే వాటి పనులను చేపట్టనున్నారు. వీటికి యాన్యుటీ మోడల్‌లో తిరిగి చెల్లింపులు జరుపుతారు, ఇందులో భాగంగావిజయవాడ, విశాఖపట్నంలలో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. రూ.478 కోట్లతో 112 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణ అభివృద్ధి పనులను చేయనున్నారు. ఇందుకోసం పురపాలకశాఖ త్వరలో బిడ్లు ఆహ్వానించనుంది. నాణ్యత, పనుల్లో పారదర్శకత, దీర్ఘకాలిక నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పనులు చేసిన కాంట్రాక్టర్ల సంస్థలకు యాన్యుటీ మోడల్‌లో తిరిగి చెల్లింపులు చేయనున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నుంచి రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రధాన నగరాల్లో కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు దిశగా ముందుకు వెళ్తోంది. దశల వారీగా మిగిలిన నగరాల్లోను కూడా ఇదే విధానం అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. నగరపాలక సంస్థల్లో చుట్టూ ఉన్న మున్సిపాల్టీలు, పంచాయతీలను విలీనం చేశారు. దీంతో కొత్త కాలనీలు వెలిశాయి. అయితే నిధుల కొరతతో ఈ ప్రాంతాలకు తాగునీరు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులు కల్పించడం సమస్యగా మారింది. దీనికి పరిష్కారంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మొదటగా రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పెద్ద నగరాలైన విశాఖపట్నం, విజయవాడల్లో ప్రయోగాత్మక అమలుకు అధికారులు ప్రతిపాదనలను తయారు చేశారు. వీటిని రెండు రోజుల క్రితం ఆమోదించింది. ఈ రెండు నగరాల్లో ప్రయోగాత్మకంగా 112 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.478 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకుగానూ త్వరలో బిడ్లు ఆహ్వానించనుంది.

నగరపాలక సంస్థలు రహదారుల నిర్మాణ వ్యయంలో తొలి ఏడాది 40శాతం నిధులే కాంట్రాక్టర్ సంస్థలకు చెల్లించనున్నాయి. మిగిలిన 60 నిధులు 9 ఏళ్లలో జమ చేస్తాయి. వీటికోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు నిర్వహించనున్నాయి. యాన్యుటీ మోడల్‌లో పనుల నిర్వహణకు ఆసక్తి గల సంస్థలనే బిడ్లు వేయాలని పురపాలకశాఖ ఆహ్వానించనుంది. కొన్నిపెద్ద సంస్థలు ఇందుకు సుముఖత వ్యక్తం చేశాయని పేర్కొంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఫుట్‌పాత్‌లు, మీడియన్లు, వర్షపునీటి కాలువల అభివృద్ధి చేయనున్నారు. వీధి దీపాల ఆధునికీకరణ, యుటిలిటీ డక్టుల ఏర్పాటు చేస్తారు. సూచిక బోర్డులు, మార్కింగ్ వంటి భద్రత ఏర్పాట్లు, బెంచీలు, చెత్త బుట్టలు, బయో టాయిలెట్లు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వాహనాల ప్రత్యేక పార్కింగ్ బేస్, హాకర్ జోన్లు మొదలైనవి పీపీపీ విధానంలోనే చేయాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో తొలుత రహదారులు అభివృద్ధి పనులను చేపట్టి, ఆ తర్వాత వీటి కార్యాచరణకు దృష్టి పెడతారు.

రోడ్లపై గుంతలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తారు. పచ్చదనం, వీధి దీపాల నిర్వహణ కాలువల శుభ్రత నిర్వహిస్తారు. రోడ్డు మార్కింగ్, లేన్ల నిర్వహణ, పునరుద్ధరణ వంటివి చేపట్టతారు.

ఇక ఏపీలో రహదారులను పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ విధానంలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిన క్రమంలోనే అందుకు అనుగుణంగా ఆర్‌అండ్‌బీలోని రాష్ట్ర రహదారులను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టగా, దానిపై సాంకేతిక ఆర్థిక అధ్యయనం (టెక్నో ఎకనమిక్ స్టడీ) చేయించగా తొలుత 11 రోడ్లలో ఈ విధానం అమలు చేయవచ్చని తేలింది. ఆయా రహదారుల్లో వాహనాల రద్దీకి అనుగుణంగా ఎన్ని వరుసలుగా విస్తరించొచ్చు? అందుకు ఎంత వ్యయమవుతుంది? వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత వెచ్చించాల్సి ఉంటుంది? గుత్తేదారులకు ఎంత కాలం ఈ రహదారిని అప్పగించొచ్చు? వంటి అంశాలపై అధ్యయనం చేశారు. అందుకుగాను మొత్తం 11 రోడ్లను ఈ విధానంలో విస్తరించొచ్చని అందులో తేలింది. ఆయా రోడ్లను బట్టి 15 ఏళ్ల నుంచి 30 ఏళ్ల పాటు నిర్వహణ, టోల్ వసూలు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పగించాల్సి ఉంటుందని ప్రతిపాదించారు. వయబులిటీ గ్యాప్ ఫండింగ్ ఎక్కువగా చెల్లించాల్సి వస్తుండటంతో మరో ఆరు రోడ్లలో ఈ విధానం గిట్టుబాటు కాదని నివేదిక పేర్కొంది.

మంగళగిరి- తెనాలి- నారాకోడూరు రోడ్డు 39 కిలోమీటర్లు, గుంటూరు- బాపట్ల రోడ్ 50 కిలోమీటర్లను నాలుగు వరుసలుగా విస్తరణకు ప్రతిపాదించారు. అయితే ఈ రెండు రోడ్లు వేర్వేరుగా పీపీపీ విధానంలో విస్తరణ సాధ్యం కాదని, రెండింటిని కలిపి ఒకే ప్రాజెక్టుగా విస్తరణ చేపడితే ఆచరణ సాధ్యమేనని తేల్చారు. దీనికి మొత్తంగా రూ.1,529.21 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు.

ఒంగోలు- పొదిలి మధ్య 50 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా, పొదిలి- బెస్తవారిపేట మధ్య 59 కిలోమీటర్లు రెండు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించారు. ఇందులో పొదిలి- బెస్తవారిపేట మధ్య విస్తరణకు పీపీపీ విధానంలో గిట్టుబాటు కాదని తేల్చారు. అయితే, ఒంగోలు- పొదిలి- బెస్తవారిపేట కలిపి మొత్తం 109 కిలోమీటరు ఒకే ప్రాజెక్టుగా విస్తరణ చేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకు రూ.611 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఇందులో సంతనూతలపాడు వద్ద 2 కిలోమీటరు, చీమకుర్తి వద్ద 5.4 కిలోమీటరు మేర బైపాస్‌లు నిర్మించాల్సి ఉంటుందని చెప్పారు. నరసాపురం- తాడేపల్లిగూడెం- అశ్వరావుపేట రోడ్డు 92.4 కిలోమీటరు నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించారు. ఇందులో నరసాపురం నుంచి తాడేపల్లిగూడెం వరకు 51 కిలోమీటరు మాత్రమే పీపీపీ విధానంలో సాధ్యమవుతుందని తేల్చారు. దీనికి రూ.419 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మార్గంలో మార్టేరు వద్ద 2.3 కిలోమీటరు, అత్తిలి వద్ద రూ.3.47 కిలోమీటరు, పిప్పర వద్ద 3 కిలోమీటరు, పెంటపాడు వద్ద 4.3 కిలోమీటరు బైపాస్‌లను ప్రతిపాదించారు.

# జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి



గుంటూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త: గుంటూరు పోస్టల్ డివిజన్‌లో విట్ (విఐటి) సబ్ పోస్ట్ ఆఫీస్‌ను ఆధునీకరణ చేసి జెన్ జెడ్ (జిఇఎన్ జెడ్) పోస్ట్ ఆఫీస్‌గా మార్చడం జరిగింది. ఈ పోస్ట్ ఆఫీస్‌ను శనివారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విట్ యూనివర్సిటి క్యాంపస్‌లో ప్రారంభించారు. జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్‌లు సంప్రదాయ పోస్టల్ కార్యాలయాలను యువత కేంద్రంగా, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సేవా కేంద్రాలుగా మార్చడం లక్ష్యంగా రూపొందించడం జరిగింది. సులభంగా అందుబాటులో ఉండే విధంగా, విద్యార్థులకు అనుకూలమైన ప్రజా సేవలను అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. యువతలో మారుతున్న అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా పోస్టల్ సేవలను అందుబాటులోకి తేవడం జరుగుతుంది. జెన్ జెడ్ పోస్టాఫీస్‌ను ప్రత్యేకంగా జనరేషన్ జెడ్ యువత అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. డిజిటల్ చెల్లింపు సదుపాయాలు, ఒకే చోట పోస్టల్, బ్యాంకింగ్, బీమా సేవలను సమగ్రంగా పొందే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, ఈ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్మెంట్ నిలుస్తుందన్నారు. "కేవలం లెటర్స్ బట్వాడాకే పరిమితం కాకుండా కాకుండా ఈ కామర్స్ ప్లాట్ ఫాంగా మార్చాం, ప్రతి ఉద్యోగి తమ విధులు సజావుగా నిర్వహించేలా చూస్తున్నాం. సాంకేతికత సాయంతో ప్రైవేట్ కొరియర్ సర్వీసులుకు దీటుగా పోస్టాఫీసులను తయారు చేస్తున్నాం" అని పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి శ్రీదేవి, విట్ వైస్ ఛాన్సలర్ డా. పి అరుల్ మాజీవర్మన్, విట్ రిజిస్ట్రార్ ఎం.జగదీష్ చంద్ర, విజయవాడ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డా. వి. ఉపేందర్, పోస్టల్ సూపరింటెండెంట్ మధురవాణి, అధికారులు పాల్గొన్నారు.

### జార్జి సోరోస్ సన్నిహితురాలితో రాహుల్ భేటీ

**బెర్లిన్, డిసెంబరు 20:** భారత్‌దేశాన్ని అస్థిరపరచాలని భావించే జార్జిసోరోస్ సన్నిహితురాలు ప్రొఫెసర్ డాక్టర్ కార్నెలియా వోల్‌ను ఎఐసిసి నాయకుడు ఎంపి రాహుల్‌గాంధీ కలుసుకోవడంపై బిజెపి ధ్వజమెత్తుతోంది. సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్, సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీలను ప్రస్తావిస్తూ బిజెపి కాంగ్రెస్ ఎంపిపై విమర్శల దాడిచేసింది. రాహుల్ విదేశీ పర్యటనల్లో భారత ఖ్యాతిని పాడుచేస్తున్నారని బిజెపి నేత గౌరవ్ భాటియా ఆరోపించారు. రాహుల్ విదేశాల్లో భారత వ్యతిరేక శక్తులతో కలుస్తున్నారని, జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఆయన ఆరోపించారు. కార్నెలియా వోల్ సెంట్రల్ యూరోపియన్ వర్సిటీ ట్రస్టీల బోర్డు సభ్యురాలు. ఇది జార్స్‌సోరోస్ స్థాపించిన సంస్థ. సోరోస్ సిఇయు ట్రస్టీల బోర్డు గౌరవ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. బోర్డులో ఉన్న అనేకమంది ట్రస్టీలు ఓ పెన్‌సొసైటీ ఫౌండేషన్లతో సంబంధాలు కలిగి ఉన్నారు. ఇది వర్సిటీపాలన నిర్మాణంలో సోరోస్‌ప్రభావాన్ని హైలేట్‌చేస్తోంది. పార్లమెంటు సమావేశాల్లో రాహుల్ గాంధీ జర్మనీకి వెళ్లారని అక్కడ హెర్టీస్కూల్‌లో ఫ్రెర్ కార్నెలియా వోల్‌ను కలిసారని, ఇదే ఆయన అజెండా ఉద్దేశ్యాలను తెలియ జేస్తోందని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. రాహుల్‌గాంధీ, జార్జ్ సోరోస్‌లు రెండు శరీరాలు ఒకే ఆత్మ అని మరోసారి రుజువుచేసారని బిజెపినేత భాటియా ఆరోపించారు.

## బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్‌లో
# సెమీస్‌కు సాత్విక్-చిరాగ్



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టోర్నీలో భారత్ డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ చరిత్ర సృష్టించారు. ప్రతిష్టాత్మక సీజన్ ముగింపు ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ పురుషుల డబుల్స్ జోడీగా నిలిచారు. భారత పురుషుల డబుల్స్ జోడీ, ప్రపంచ నెంబర్ 3 జంట 17-21, 21-18, 21-15 తేడాతో ప్రపంచ నంబర్ 2, పారిస్ 2024 కాంస్య పతక విజేతలు మలేషియాకు చెందిన ఆరోన్ చియా-సోహ్ వూయి యిక్‌లపై విజయం సాధించి చివరి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలి గేమ్‌లోని ఓటమి నుండి సాత్విక్, చిరాగ్ కోలుకుని మూడు గేమ్‌ల విజయాన్ని నమోదు చేశారు. రెండు, మూడవ గేమ్‌లను గెలుచుకుని గ్రూప్ బి టాపర్‌లుగా నిలిచారు. 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో మలేషియన్లతో జరిగిన ఓటమికి భారత ద్వయం ప్రతీకారం తీర్చుకోవడంతో ఈ ఫలితం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గ్రూప్ దశలో భారత జట్టు ఇప్పటికే బలమైన ఊపును సంపాదించుకుంది, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్-వాంగ్ చాంగ్‌లపై అద్భుతమైన విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది, ఆ తర్వాత ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియన్-ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రీలపై మూడు గేమ్‌ల విజయంతో ఆధిక్యంలో నిలిచింది.

## ప్రతీకారం తీర్చుకున్న గుకేష్




**న్యూఢిల్లీ:** రివర్స్ మ్యాచ్‌లో అలిరేజా ఫిరోజ్జా చేతిలో జరిగిన ఓటమికి ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి. గుకేష్ ప్రతీకారం తీర్చుకున్నాడు. టోర్నమెంట్ తొలి అర్ధభాగంలో అలిరేజా చేతిలో ఓడిపోయిన గుకేష్, నల్ల పావులతో పటిష్టమైన ఆటను ఆడి ఎండ్‌గేమ్‌లో తన సమయ ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. కానీ గుకేష్ విజయం నైట్స్ కు వరుసగా మూడో విజయాన్ని నమోదు చేయడానికి సరిపోలేదు. విదిత్ గుజరాతీ లీనియర్ డొమింగ్యూజ్‌ను 39 ఎత్తుగడలలో ఓడించి తన జట్టు 15 మ్యాచ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండేలా చూసుకోవడంతో గుకేష్‌కు ఈ పరిస్థితి ఎదురైంది. అలాగే ఖియార్ మమెద్యరోవ్ మరియు కోనేరు హంపి తమ తమ ఆటలను గెలిచి ముంబా మాస్టర్స్ గ్యాంగెస్ గ్రాండ్ మాస్టర్స్‌పై విజయం సాధించడంలో సహాయపడ్డారు. ఐకాన్ బోర్డులో, విశ్వనాథన్ ఆనంద్ మాక్సిమ్ వాచియర్‌లాగ్రేవ్ పై ఒత్తిడి పెంచగలిగాడు కానీ నల్ల పావులతో ముందుకు వెళ్లలేకపోయాడు. కాగా ఇదే రోజు మరో మ్యాచ్‌లో అర్జున్ ఎరిగైసి వ్లాడిస్లావ్ ఆర్టెమీవ్ మరియు సారా ఖాడెమ్‌లను ఓడించి టియోడోరా ఇంజాక్‌పై విజయం సాధించడంతో, పిబిజి అలాస్కాన్ నైట్స్ 9-7 తేడాతో ఫైయర్స్ అమెరికన్ గాంబిట్స్‌ను ఓడించింది.

# ఆరెంజ్ ఆర్మీ ప్రక్షాళన!

## టీమ్‌లో నలుగురికి ఛాన్స్
### ఐపిఎల్ కప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్ష్యం









**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు ఫ్రాంచైజీలు సన్నద్ధమవుతున్నాయి. గత ఐపీఎల్‌లో ఫైనల్స్ వరకూ వచ్చిన తృటిలో టైటిల్ మిస్ అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సారి కప్ గ్యారంటీపైనే దృష్టిసారించింది. ఇప్పటికే దీనికి సంబంధించి మినీ వేలం ఇటీవలే పూర్తయింది. దీంతో ఇప్పుడు జట్లు ప్రక్షాళనకు సన్‌రైజర్స్ కసరత్తు చేస్తోంది. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రూ.25.5 కోట్ల భారీ పర్స్‌తో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను రూ.13 కోట్లు, జాక్ ఎడ్వర్డ్స్ కోసం రూ. 3 కోట్లు ఖర్చు చేసింది. ఇలా సన్‌రైజర్స్ మొత్తం 10 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అయితే వీరిలో నలుగురికి మాత్రమే తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంగ్లండ్ విధ్వంసకర ఆల్‌రౌండర్ అయిన లియామ్ లివింగ్ స్టోన్‌కు సన్‌రైజర్స్ తుది జట్టులో చోటు దక్కనుంది. నెంబర్ 7 బ్యాటర్‌గా లోయరార్డర్ ఫినిషర్‌గా లివింగ్ స్టోన్ ఆరెంజ్ ఆర్మీకి అద్భుతంగా ఉపయోగపడుతాడు. అతని బ్యాటింగ్‌లో జట్టుకు కావాల్సిన పవర్ ఉంది. తనదైన రోజున ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని శాసించగలడు. అంతేకాకుండా లివింగ్ స్టోన్ బౌలింగ్‌లోనూ రాణించగలడు. ఆఫ్ స్పిన్, లెగ్ స్పిన్ వేయగలడు. అన్నింటికి మించి ఎంతో అనుభవం కలిగిన ఆటగాడు. ఇక పంజాబ్ వికెట్ కీపర్ కమ్ సలీల్ అరోరా దేశవాళీ క్రికెట్‌లో టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. ముస్తాక్ అలీ ట్రోఫీలో ఈ పంజాబ్ బ్యాటర్ దుమ్మురేపాడు. 9 మ్యాచ్‌ల్లో 199 స్ట్రైకరేట్, 71 యావరేజ్‌తో 359 పరుగులు చేసింది. ఇందులో బౌండరీల కంటే సిక్స్‌లే ఎక్కువ. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న సలీల్ హైదరాబాద్ మిడిలార్డర్‌లో సెట్ అవుతాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన లెఫ్టార్మ్ చైనా బౌలర్ శివాంగ్ కుమార్‌కు చోటు దక్కనుంది.

అత్యంత అరుదైన బౌలింగ్ ఆల్‌రౌండర్ అతను. నూర్ అహ్మద్ తరహాలో ఫ్లాట్ వేస్తాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగల సమర్థుడు. లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన శివాంగ్ లోయరార్డర్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడగలడు. అతను గన్ ఫీల్డర్. ఇక విదర్భ పేసర్ అయిన ప్రఫుల్ హింగే గంటకు 140 ప్లస్ కిలోమీటర్ల వేగంతో నిలకడగా బౌలింగ్ చేయగలడు. మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేయగలడు. కొత్త బంతితో పవర్ ప్లేలో రాణించగలడు. రంజీ ట్రోఫీలో 5 మ్యాచ్‌ల్లోనే 15 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు ఆడిన 9 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 26 వికెట్లు తీసాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టుకు సరిగ్గా సరిపోతాడు.



## ప్రపంచ టెన్నిస్ లీగ్‌లో
# ఈగల్స్ విజయం



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెన్నిస్ లీగ్-2025లో సుమిత్ నాగల్, తెలంగాణకు చెందిన భమిడిపాటి శ్రీవల్లి నాయకత్వంలోని ఎఓఎస్ ఈగల్స్ ఆధిపత్య విజయం సాధించింది. పోటీల మూడవ రోజున భారత్ ఫేవరెట్‌లు నాగల్, శ్రీవల్లి, మాయ రాజేశ్వరన్ రేవతి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ రోజు జరిగిన తొలి మ్యాచ్‌లో ఈగల్స్ 22-12 తేడాతో విబి రియాల్టీ హాక్స్‌ను ఓడించి అగ్రస్థానంలో తమ ఆధిక్యాన్ని పెంచుకుంది. వారు మూడు మ్యాచ్‌ల్లో 65 పాయింట్లతో డబ్ల్యూటీఎల్ లీగ్ దశను ముగించారు. మిక్స్‌డ్ డబుల్స్ పోటీలో హాక్స్ తరపున ఆడుతున్న స్విటోలినా-యుకీ భాంబ్రీ 6-4 తేడాతో మోన్‌ఫిల్స్-శ్రీవల్లిని ఓడించారు. కానీ భారత్ అగ్రశ్రేణి సింగిల్స్ ఆటగాడు నాగల్, పురుషుల సింగిల్స్‌లో ఆధిపత్య ప్రదర్శనతో హాక్స్‌ను మట్టికరిపించాడు. 28 ఏళ్ల అతను మాజీ వింబుల్డన్ ఫైనలిస్ట్ డెనిస్ షాపోవలోవ్‌పై స్వింగ్ చేస్తూ 6-1 తేడాతో గెలిచి తన జట్టుకు ఊపునిచ్చాడు. మొదటి రెండు రోజుల్లో శ్రీవల్లి టీనేజ్ సంచలనం మాయతో పోటీ పడి ఓడించింది. అలాగే 16 ఏళ్ల నాదల్‌ను 62 తేడాతో ఓడించి తన క్లీన్ హిట్టింగ్‌తో ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత శ్రీవల్లి పౌలా బడోసాతో జతకట్టి స్విటోలినామాయ జట్టును 6-3 తేడాతో ఓడించింది.



## జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# లక్షిత, శర్వన్ జోడీకి టైటిల్

**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ (షాట్‌గన్) 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణ పతక పోటీలో లక్షిత బిష్ణోయ్ మరియు శర్వన్ కుమార్ ఆర్మీ జోడీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బంగారు పతకాన్ని సాధించింది. లక్షిత-శర్వన్ ద్వయం 16-10 తేడాతో హర్యానాకు చెందిన సురుచి సింగ్-సామ్రాట్ రాణాను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. లక్షిత (290+12) మరియు శర్వన్ (292+9) కూడా 58221 స్కోర్ చేసి స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది, సురుచి సింగ్ 293+8 స్కోర్ చేసి, సామ్రాట్ రాణా 289+6 స్కోర్ చేసి, ఇన్నర్10 కౌంట్‌లో స్వర్ణ పతక పోరుకు చేరుకున్నారు. సీనియర్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రాజస్థాన్ జట్టు రైల్వేస్‌కు చెందిన సాక్షి అనిల్ సూర్యవంశీ-సౌరభ్ చౌదరిలను 17-13 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కర్ణాటకకు చెందిన జోనాథన్ గవిన్ ఆంటోనీ-అవంతిక మధు స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. ఫైనల్‌లో హర్యానాకు చెందిన కపిల్ బైన్స్లా-పాలక్ గులియాపై 17-11 తేడాతో విజయం సాధించారు. కర్ణాటక జంట ఆరాధ్య మిశ్రా-యుగ్రప్రతాప్ సింగ్ రాథోడ్ 16-2 తేడాతో ఉత్తరాఖండ్‌కు చెందిన అభినవ్ దేశ్వాల్ మరియు యశస్వి జోషిపై ఆధిపత్య విజయం సాధించడంతో మధ్యప్రదేశ్ కాంస్య పతకాన్ని సాధించింది. జూనియర్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ముందుగా, హర్యానా 580+21తో బంగారు పతక పోరును కైవసం చేసుకుని అగ్రస్థానంలో నిలిచింది.

# మార్కెట్లను ముంచెత్తుతున్న కొత్త ఐపిఒలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** కొత్తవారంలో ప్రైమరీ మార్కెట్‌లో ఐపిఒల సందడి నెలకొంటున్నది. ఈనెల 22నుంచి 26 మధ్య మొత్తం 11 ఐపిఒలు సబ్‌స్క్రిప్షన్‌కు వస్తున్నాయి. ఒకటి మెయిన్ బోర్డు ఐపిఒ కాగా ఇతరత్రా అన్నీ ఎస్ఎంఇ కేటగిరీకి చెందినవే ఉన్నాయి. గుజరాత్ కిడ్నీ అండ్ సూపర్‌స్పెషాలిటీ సంస్థ మెయిన్‌బోర్డు కేటగిరీలో వస్తోంది. గుజరాత్‌లో మిడ్‌సైజ్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహిస్తున్న ఈసంస్థ 250.80 కోట్ల నిధులు సమీకరించాలని పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. 22న ప్రారంభం అయి 24న ముగుస్తుంది. ఒక్కోషేరు రూ.108 నుంచి రూ.114గా కంపెనీ ప్రకటించింది. ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చేవారం పది కంపెనీలు వస్తున్నాయి. ఈపిడబ్ల్యు ఇండియా రూ.31.81కోట్లు, దాచేపల్లి పబ్లిషర్స్ రూ.40.39కోట్లు, శ్యాధనీ ఇండస్ట్రీస్ రూ.38.49కోట్లు, సన్‌డ్రెక్స్ ఆయిల్ రూ. 32.25కోట్లు నిధులు సేకరిస్తున్నాయి. 22నుంచి 24తో వీటి సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. ధారా రైల్‌ప్రాజెక్టు రూ.50.209 కోట్లు, నంతా టెక్ రూ.31.81కోట్లు, అడ్మాచ్ సిస్టమ్స్ రూ. 42.60కోట్లు, భాయ్ కాకాజీ పాలిమర్స్ రూ. 105.17కోట్లు, అపోలో టెక్నో ఇండస్ట్రీస్ రూ. 47.96కోట్లు చొప్పున సమీకరించేందుకు ఈనెల 23న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తున్నాయి. 26తో ముగుస్తాయి. ఈటూఈ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌ఫ్రా రూ. 84.22కోట్లు సమీకరించాలని ఈనెల 26న బిడ్డింగ్‌కు వస్తోంది. 30న ముగుస్తుంది. ఇక మెయిన్‌బోర్డులో కెఎస్‌హశ్రీచ్ ఇంటర్నేషనల్ ఈనెల 22న లిస్టింగ్‌కు వస్తుంది. ఈనెల 18న ముగుస్తుండగా కేవలం 83శాతంమాత్రమే బిడ్డింగ్ జరిగింది. ఎస్ఎంఇ కేటగిరీలో నెప్ట్యూన్ లాజిటెక్‌కూడా అదేరోజు లిస్ట్ అవుతుంది. ఈకేటగిరీలో మార్క్ టెక్నోక్రాట్స్, గ్లోబల్ ఓషన్ లాజిస్టిక్స్ 24న ఫైటోకెమ్ రెమిడీస్ 26న లిస్టింగ్‌కు రానున్నాయి.

## ఇండిగో ప్రయాణికులకు 26 నుంచి రూ.10వేల ట్రావెల్ వోచర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ఇండిగో సంక్షోభంలో తీవ్రమైన ఇక్కట్లకు గురయిన ప్రయాణీకులకు పరిహారం చెల్లించేందుకు సంస్థ ముందుకొచ్చింది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో విమానాశ్రయాల్లో గంటల తరబడి చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ నెల 26 నుంచి రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్లను జారీచేస్తోంది. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రూ.5,000 నుంచి రూ.10,000 పరిహారానికి ఇది అదనం. విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో నిర్ణయించారు. అర్హులైన ప్రయాణికులందరికీ తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని ఇండిగోను ప్రభుత్వం ఆదేశించింది. నేరుగా ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకున్న వారికి వారం రోజుల్లోగా చెల్లింపులు ప్రారంభించాలని సమావేశంలో సూచించారు. ట్రావెల్ ఏజెంట్లు, ఆన్‌లైన్ పోర్టళ్ల నుంచి ప్రయాణికుల వివరాలు సేకరించి, వారికి కూడా నేరుగా పరిహారం అందించాలని ఇండిగోకు తెలిపారు. ఈ ప్రక్రియను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్ సేవా పోర్టల్ ద్వారా విమానయాన శాఖ పర్యవేక్షించనుంది. రద్దయిన విమానాలకు సంబంధించి ఇండిగో రిఫండ్లు ప్రారంభించినప్పటికీ, ఆన్‌లైన్ ట్రావెల్‌ఏజెన్సీల ద్వారా బుక్ చేసుకున్న చాలా మందికి ఇంకా డబ్బులు అందలేదని తెలుస్తోంది. డీజీసీఏ ఆదేశాలతో మేక్‌మై ట్రిప్‌సంస్థ ఇండిగో నుంచి డబ్బులు రాకముందే దాదాపు రూ.10 కోట్లు రిఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు భవిష్యత్తులో ఇలాంటి భారీ వైఫల్యాలు పునరావృతం కాకుండా సమస్య మూలాలను గుర్తించడానికి బయటి సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేస్తామని ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా తెలిపారు. ఈ నెల 8వ తేదీనుంచి తమనెట్‌వర్క్‌లోని అన్ని గమ్యస్థానాలకు విమాన సేవలు పూర్తిగా పునరుద్ధరించామని, తొమ్మి దో తేదీనుంచి కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని కంపెనీ పేర్కొంది.

## ఇకపై రిస్క్ ఆధారంగా డిపాజిట్లపై బీమా ప్రీమియం

**ముంబయి, డిసెంబరు 20:** ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) భారీ ఊరటకల్పించింది. డిపాజిట్ల బీమాకోసం చెల్లించే ప్రీమియం విధానంలో కీలక మార్పులకు ఆమోదం తెలిపింది. ఇప్ప టివరకు అన్ని బ్యాంకులకు ఒకేలా ఉన్న ప్రీమి యం విధానాన్ని సవరించి, ఇకపై బ్యాంకు నష్ట భయం (రిస్క్) ఆధారంగా ప్రీమియంను అమలు చేయనుంది. ప్రస్తుతం దేశంలోని అన్ని బ్యాంకులు తమ డిపాజిట్లలో ప్రతీ రూ.100కు 12 పైసల చొప్పునడిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్‌గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ)కి ప్రీమియంగా చెల్లిస్తున్నాయి. అయితే, ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఈ ఫ్లాట్ విధానానికి తెరపడనుంది. బ్యాంకు ఆర్థిక పనితీరును బట్టి ప్రీమియం మొత్తం మారుతుంది. దీనివల్ల ఆర్థికంగా బలంగా, మెరుగైన పనితీరు కనబరిచే బ్యాంకులకు ప్రీమియం భారం గణనీయంగా తగ్గనుంది. హైదరాబాద్‌లో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్‌మల్హోత్రా అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ కీలకనిర్ణయానికి ఆమోదముద్ర



వేశారు. ఈ భేటీలో జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లపై కూడా చర్చించినట్లు సమాచారం.




# అమెరికా వీడి వెళ్లొద్దు
## ఉద్యోగులకు గూగుల్ హెచ్చరిక

**న్యూయార్కు, డిసెంబరు 20:** టెక్ దిగ్గజం గూగుల్ తన విదేశీ ఉద్యోగులకు అత్యవసర హెచ్చరికలు చేసింది. ట్రంప్ వీసా ఆంక్షల నేపథ్యంలో విదేశీ ప్రయాణాలను కొంతకాలం వాయిదా వేసుకోవాలని చెప్పింది. అమెరికాలో హెచ్1బి వంటి వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగులు ప్రస్తుతం అమెరికా వదిలి వెళ్లవద్దని సూచించింది. ఒకవేళ అత్యవసరమై విదేశాలకు వెళ్తే, తిరిగి అమెరికాలోకి ప్రవేశించడానికి ఏడాది వరకు సమయం పట్టే అవకాశం ఉందని కంపెనీ హెచ్చరించింది. ఈ మేరకు గూగుల్ తన ఉద్యోగులకు అంతర్గత మెమో జారీ చేసినట్లు సమాచారం. విదేశాల్లోని అమెరికా రాయబార కార్యాలయాల్లో వీసా స్టాంపింగ్ ప్రక్రియలో తీవ్రమైన జాప్యం జరుగుతోందని గూగుల్ పేర్కొంది. దీనివల్ల ఉద్యోగులు తమ స్వదేశాలకు వెళ్లి తిరిగి రావాలనుకుంటే భారీ ఆలస్యం తప్పదని తెలిపింది. ఈ హెచ్చరిక నేపథ్యంలో గూగుల్‌లో హెచ్1బి వీసాలపై పనిచేస్తున్న వేలాది మంది భారతీయులు ఇండియాకు రావాలంటే ఆందోళన చెందుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలు, వీసా నిబంధనల మార్పుల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## స్టార్‌బక్స్ సిటిఒగా ఆనంద్ వరదరాజన్




**వాషింగ్టన్, డిసెంబరు 20:** ప్రముఖ అంతర్జాతీయ కాఫీ సంస్థ స్టార్‌బక్స్ తమ కొత్త చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా (సీటీఓ) భారత సంతతికి చెందిన ఆనంద్ వరదరాజన్‌ను నియమించింది. ఆయన వచ్చే ఏడాది జనవరి 19న బాధ్యతలు స్వీకరించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ నియామకంతో ఆనంద్ నేరుగా కంపెనీ సీఈఓ బ్రియాన్ నికోల్‌కు రిపోర్ట్ చేస్తారు. ఈ విషయాన్ని సీఈఓ బ్రియాన్ నికోల్ ఆన్‌లైన్‌లో పంచుకున్నారు. మా ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ టీమ్‌లో ఆనంద్ చేరడం సంతోషంగా ఉంది. ఆయన స్టార్‌బక్స్ టెక్నాలజీ విభాగానికి నాయకత్వం వహిస్తారని తెలిపారు. స్టోర్లలో సాంకేతికతను మెరుగుపరిచి, సిబ్బంది పనితీరును మరింత సమర్థవంతంగా మార్చాలనే లక్ష్యంతో ఈ నియామకం జరిగినట్టు తెలుస్తోంది. గత సెప్టెంబర్‌లో ఈ పదవి నుంచి వైదొలిగిన డెబ్ హాల్ లెఫెవ్రే స్థానంలో ఆనంద్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆనంద్ వరదరాజన్‌కు టెక్నాలజీ రంగంలో అపారమైన అనుభవం ఉంది. స్టార్‌బక్స్‌లో చేరడానికి ముందు ఆయన 19 ఏళ్ల పాటు అమెజాన్‌లో పనిచేశారు. అక్కడ గ్లోబల్ గ్రోసరీ బిజినెస్‌కు సంబంధించిన టెక్నాలజీ, సప్లై చెయిన్ కార్యకలాపాలను పర్యవేక్షించారు. అంతకుముందు ఆయన ఒరాకిల్, పలు స్టార్టప్‌లలోనూ పనిచేశారు. ఐఐటీలో అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఆనంద్, పర్డ్యూ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లలో మాస్టర్స్ డిగ్రీలు పొందారు. పనితో పాటు ఆయనకు పరుగు పట్ల ఆసక్తి ఉందని, కాఫీ ప్రియుడని, రోజూ లాటేతో తన దినచర్య ప్రారంభిస్తారని సీఈఓ తన సందేశంలో పేర్కొన్నారు. సుమారు ఏడాదిన్నర తర్వాత స్టార్‌బక్స్ అమ్మకాల్లో పెరుగుదల కనిపించిన తరుణంలో ఈ కీలక నియామకం జరగడం గమనార్హం.

## అమెరికాలో మందుల ధరలు భారీగా తగ్గించిన ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 20:** అమెరికాలో ఔషధాల ధరలను భారీగా తగ్గిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇకపై ప్రపంచంలో ఏ దేశంలోనైతే అత్యల్ప ధరకు మందులు లభిస్తాయో, అదే ధరకు అమెరికన్లకు కూడా అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. మోస్ట్ ఫేవర్డ్ నేషన్స్ ప్రైసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయం అమెరికాకు మందులు ఎగుమతి చేసే భారత జనరిక్ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఈ ప్రకటన సందర్భంగా హెచ్‌హెచ్‌ఎస్ సెక్రటరీ రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్, వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్, పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖ ఫార్మా కంపెనీల సీఈవోలు ట్రంప్ వెంట ఉన్నారు. దశాబ్దాలుగా అమెరికన్లు ప్రపంచంలోనే అత్యధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని ట్రంప్‌ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై మీకు ప్రపంచంలోనే అత్యల్ప ధర లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ ఔషధ కంపెనీలతో కుదిరిన ఒప్పందాల ప్రకారం కీలకమైన మందుల ధరలు 300 నుంచి 700 శాతం వరకు తగ్గు తాయని ట్రంప్ వివరించారు. విదేశీ ప్రభుత్వాలు ధరలను అదుపులో పెట్టేందుకు అవసరమైతే టారిఫ్‌లను కూడా ఉపయోగిస్తామని హెచ్చరించారు. టారిఫ్‌ల వినియోగం లేకుండా ఇది సాధ్య మయ్యేది కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా అమెరికాలోనే ఫార్మా స్యూటికల్ తయారీని ప్రోత్స హించనున్నట్టు తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద జనరిక్ మందుల తయారీదారుగా ఉన్న భారత్, అమెరికా మార్కెట్‌కు అతిపెద్ద సరఫరా దారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులకు అవస రమైన మందులను తక్కువ ధరకే అందిస్తోంది. అమెరికా ఇప్పుడు ప్రపంచ ధరలతో ధరలను పోల్చాలని నిర్ణయించడంతో, భారత ఫార్మా కంపెనీలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక అలంకరణ

విశాఖపట్నం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ధనుర్మాసం సందర్భంగా అప్పుఘర్ వద్ద వేయించేసి ఉన్న సౌభాగ్య వెంకటేశ్వర స్వామి శనివారం భక్తులకు ప్రత్యేక అలంకారంలో దర్శనం ఇచ్చారు. లిల్లీ పూలతో స్వామివారితో పాటు అమ్మవారిని కూడా అలంకరణ చేశారు. పూలలంకరణలో స్వామివారిని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులా..!

రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా? -ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం -పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి -ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు -రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి -అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు












10లో

## చిన్న ఆలోచనలు.. అభివృద్ధికి మార్గాలు

నిధుల్లేకుండా పథకాలు పెట్టొచ్చు... ప్రభావం చూపొచ్చు -విద్యార్థుల పైనే ప్రభుత్వం ఆశలు -రాష్ట్ర వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు -తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో సీఎం ఇంటరాక్షన్





అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపొందిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా 10వ పేజీలో

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం





అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. కశింకోట మండలం ఉగ్గినపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రయివేట్ లే అవుట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సయిజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురునారాయణ, రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పి ఎస్, స్థానిక అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రాష్ట్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, టీచర్స్ ఎమ్మెల్సీ, యలమంచిలి, పెందుర్తి, వి మాడుగుల, చోడవరం ఎమ్మెల్యే లు, ఉమ్మడి విశాఖ జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు, పలువురు నాయకులు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలను అందించారు.

## మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టి

### కళాశాల వేదికకు 'కళాభారతి'గా నామకరణం చేయాలని సూచన



నర్సీపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మాకవరపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ చూపారు. కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి 10వ పేజీలో

## లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



10లో

## గిన్నీస్ బుక్‌లో చోటు దక్కించుకున్న గంటా జిష్ణు ఆర్యన్



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మనవడు గంటా జిష్ణు ఆర్యన్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. కేవలం 60 సెకన్ల వ్యవధిలో 216 దశాంశాల (డెసిమల్స్) స్వర్ణ నిష్పత్తి (గోల్డెన్ రేషియో)ని చెప్పడం ద్వారా హైదరాబాద్‌లో ఈ రికార్డు సృష్టించాడు. ఆర్యన్‌కు అఖిల్ కోచ్ గా వ్యవహరించారు. 8 ఏళ్ల వయసులో ఇంతటి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక క్రమశిక్షణ సాధించడం 10వ పేజీలో




# అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులా..!



అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తంచేశారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారని, కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నట్టు వివరించారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు.. ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ముందుగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టామన్నారు. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని వివరించారు. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నామని, పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుందన్నారు. సమగ్ర ఆర్థికవృద్ధికి దోహద పడుతుందని వివరించారు. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవేనని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చామన్నారు. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా తనకు చెప్పినట్టు ఆయన వివరించారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చామన్నారు. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ఆయన తెలిపారు.

## పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో పాటు ఆర్థికంగా దెబ్బతీశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేసినట్టు వివరించారు. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోందన్నారు. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం అలీప్ కు 32 ఎకరాలు కేటాయించినట్టు ఆయన వివరించారు. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉందని, అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని తెలిపారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరామన్నారు. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చామన్నారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నామన్నారు. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదన్నారు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అక్టోబర్ 26 నాటికి పొడి, తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలన్నారు. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్‌గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చని పేర్కొన్నారు. వీలైనంత వరకు కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయని, త్వరలో మరో 100 ప్రారంభిస్తామన్నారు. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తామన్నారు. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని, ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలన్నారు. అందరిలో సామాజిక స్పృహ రావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోందని సీఎం నారా చంద్రబాబునాయుడు వివరించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 610 ఎంవోయూలు కుదిరాయన్నారు. ఎస్ఐపీబీ ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయన్నారు. విశాఖకు గూగుల్ వస్తోందని, ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చిందన్నారు. టీసీఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయన్నారు. ఆర్సెలర్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోందని పేర్కొన్నారు. రూ.1.85 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోందన్నారు. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోందన్నారని వివరించారు. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

## యోగా మన భారతీయ సంపద

యోగా మన భారతీయ సంపద అని, యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చినట్టు సీఎం చంద్రబాబు వివరించారు. ప్రపంచ గుర్తింపే, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసామన్నారు. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చామన్నారు. కూటమి పాలనలో దందాలు లేవు అని పేర్కొన్నారు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారన్నారు. రూ.500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పథకం కొనసాగింపుగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా పిల్లల జీవితాలలో వినూత్నమార్పులు వస్తాయని, వారి జీవితంపై ప్రభావంత చూపుతుందన్నారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, దేశంలోనే అత్యధిక పరిశ్రమలు అనకాపల్లి జిల్లాలోనే స్థాపిస్తున్నామని, దాదాపుగా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని తెలిపారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ఇంజన్ల సర్కారు నడుస్తున్నది అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నకు అనకాపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పాల్గొనడం సంతోషదాయకమని తెలిపారు. 2047 నాటికి దేశం, మనరాష్ట్రం మొదటి స్థానంలో ఉంటుంద న్నారు. ఆర్సన్ ఫైనాన్స్, మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేషకృషిచేస్తున్నారని తెలిపారు. బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిర్మూలించుటకు ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించాలని వినూత్న ఆలోచన చేసిన మన ముఖ్యమంత్రిని తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం జిల్లా నుండి ప్రారంభించడం అభినందనీయం. ఒక చిన్న ఆలోచన ఎన్నో మార్పులకు కారణం మవుతుంది. జిల్లాను స్వర్ణ జిల్లాగా మార్చేయుటకు ప్రజలు సహకరించాలి. జిల్లాకు రూ.3.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగాలు వస్తాయని జిల్లా కలెక్టరు తెలిపారు.



విశాఖపట్నం చేరుకున్న సుప్రీంకోర్టు జడ్జి కెవి విశ్వనాథన్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ (ప్రభాతవార్త-విశాఖపట్నం)

# చిన్న ఆలోచనలు.. అభివృద్ధికి మార్గాలు

9వ పేజీ తరువాయి ..

ప్రారంభించారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. డబ్బులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలతో మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. తల్లితండ్రులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థుల పైనే ఆశలు పెట్టుకుంది. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. విద్యార్థులు నాలెడ్జి ఎకానమీలో భాగం కావాలి. మంచి ఉపాధి, ఉద్యోగాల్లో విద్యార్థులంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్య శాఖలో వినూత్న మైన సంస్కరణలు తీసుకువస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కొన్ని ఆలోచనలు అందరిలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయి. అలాంటి కార్యక్రమమే ముస్తాబు. అందుకే దీన్ని అన్ని చోట్ల అమలు చేయాలని నిర్ణయించాం."అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గిన్నీస్ బుక్‌లో చోటు దక్కించుకున్న గంటా జిష్ణు ఆర్యన్

9వ పేజీ తరువాయి ..

అరుదు. ఆర్యన్ తండ్రి గంటా రవితేజ – భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు కాగా.. తల్లి శరణి మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె. గంటా రవితేజ, శరణి ఇద్దరూ నారాయణ విద్యాసంస్థలకు డైరక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. అరుదైన రికార్డు సాధించిన ఆర్యన్ ప్రతిభను ప్రశంసిస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై ..

9వ పేజీ తరువాయి ..

పనులను ఆయన శనివారం స్వయంగా పరిశీలించారు. కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న స్టేజి (వేదిక) పనులను పరిశీలించిన స్పీకర్ ఆ స్టేజికి 'కళాభారతి' అని పేరు పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక భావాలు పెంపొందేలా ఈ వేదిక ఉపయోగపడాలని ఆకాంక్షించారు. అలాగే, కళాశాల ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌ను స్పీకర్ గమనించారు. వెంటనే మరమ్మతులు చేయించి, విద్యార్థులకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రహరీ గోడ మరియు మెయిన్ గేట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పెద్ద గేటు పక్కన విద్యార్థుల రాకపోకల సౌకర్యార్థం ఒక చిన్న గేటు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.

# లబ్ధిదారులకు గృహ స్వాధీన పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

దక్షిణ నియోజకవర్గం పరిధిలో సెంటు భూమిలో ఆప్షన్ - 3 ద్వారా పూర్తయిన గృహాలకు స్వాధీన పత్రమును ఎమ్మెల్యే వంశీకృష్ణ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. గంగవరం, నంగినారుపాడు లే- అవుట్స్‌కు లబ్ధిదారులకు అదనపు రూ.50 వేలు సహాయం, హ్యాండోవర్ ప్రక్రియ కార్యక్రమం జీవీఎంసీ జోన్ 4 కార్యాలయంలో నిర్వహించారు. గంగవరం, నంగినారుపాడు లే- అవుట్స్‌కు సంబంధించిన లబ్ధిదారులకు రూ.1.80 లక్షలు మాత్రమే గృహ నిర్మాణ సహాయంగా మంజూరు చేయగా, కూటమి ప్రభుత్వం గత డిసెంబర్ 10వ తేదీ తరువాత పూర్తయిన (కంప్లీట్ అయిన) ఇళ్లకు సంబంధించి రూ.50,000/- (యాభై వేల రూపాయలు) అదనపు సహాయాన్ని మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ అదనపు మొత్తాన్ని గృహ హ్యాండోవర్ పత్రాన్ని ఆన్‌లైన్ లాగిన్‌లో అప్‌లోడ్ చేసిన అనంతరం, నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అదేవిధంగా రూ.50 వేలు సహాయం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు మాత్రమే వర్తింపజేశారని, ఓసీ వర్గాలకు ఈ సహాయం వర్తించదని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా ఉందని తెలిపారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో గంగవరం, నంగినారుపాడు లే-అవుట్స్‌కు సంబంధించి మొత్తం 13,983 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, వీటిలో 3,785 ఇళ్లు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. నియోజకవర్గంలో గత డిసెంబర్ 10వ తేదీ తరువాత పూర్తయిన ఇళ్లు 2,907 ఉన్నాయని, ఈ 2,907 ఇళ్లకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులందరూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రూ.50 వేలు అదనపు సహాయానికి అర్హులు అని వివరించారు. అదనంగా వచ్చే నిధులతో లబ్ధిదారుల గృహానికి చుట్టుపక్కల అవసరమైన పూర్తి పనులు చేస్తారన్నారు. గతంలో కొంతమంది లబ్ధిదారులు ఇప్పటికే రూ.35 వేలు స్వంతంగా చెల్లించిన సందర్భాలలో, వారికి మొత్తం రూ.85 వేలు విలువైన అదనపు పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలందరికీ మేలు చేకూర్చే విధంగా కృషి చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ శ్రేణులు గృహ నిర్మాణ అధికారులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ తయారీ యార్డ్ సందర్శించిన చంద్రబాబు

## పారిశుధ్య కార్మికులతో మాటామంతీ



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అనకాపల్లి నియోజకవర్గం, కశింకోటలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను పరిశీలించారు. చెత్త సేకరణపై పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంపోస్ట్ తయారీ యార్డ్ సందర్శించారు. చెత్తను కాంపోస్ట్‌గా తయారీ చేసి రైతులకు ఎరువులను అందిస్తున్న కంపోస్ట్ యూనిట్ నిర్వాహకుడితో మాట్లాడారు.

# ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

అనకాపల్లి (తాళ్లపాలెం), డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఒక రోజు పర్యటనలో భాగంగా తాళ్లపాలెం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుగు ప్రయాణంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఒకరోజు పర్యటనలో భాగంగా కశింకోట మండలం తాళ్లపాలెంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం రోడ్డు మార్గాన సాయంత్రం 5.15 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగ్గినపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రయివేట్ లే అవుట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుని సాయంత్రం 5.15 గంటలకు విజయవాడ కు తిరుగు పయనమయ్యారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జెట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఉమ్మడి విశాఖ జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర కార్పొరేషన్ల ఛైర్మెన్ లు పీలా గోవింద సత్యనారాయణ, మల్ల సురేంద్ర బాబు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# రూ.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన బండి సంజయ్



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పేద, మధ్యతరగతి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ లో పెద్దఎత్తున అందుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో సాయం కోసం దరఖాస్తు చేసుకున్న 21 మందికి ప్రభుత్వం విడుదల చేసిన రూ.15.06 లక్షల విలువైన చెక్కులను శనివారం ఎం.వి.పి. కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో ఆయన అందజేశారు. అనారోగ్యం ఆధారంగా రూ.25 వేల నుంచి రూ.2 లక్షల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఏయే సమస్యలకు ఈ సాయం అందుతుందనేది గంటా శ్రీనివాసరావును సంజయ్ అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక అనారోగ్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఆదుకుంటుందని గంటా తెలిపారు. కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, కార్పొరేటర్ పి.వి. నరసింహం, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, జి. సుభాష్ చంద్రబోస్, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు విజయవంతం

## పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు

అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య విజయవంతంగా ముగిసింది. కశింకోట మండలం తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం, ముఖ్యమంత్రి ఉగ్గినపాలెం జాతీయ రహదారి సమీపంలోని హెలిప్యాడ్ నుండి విజయవాడకు సీఎం చంద్రబాబు తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా వీడ్కోలు పలికారు. సమన్వయంతో పని చేసిన పోలీస్ సిబ్బందిని సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొన్న వివిధ జిల్లాల పోలీసు అధికారులను, సిబ్బంది అంకితభావానికిగాను ప్రత్యేకంగా అభినందించారు.



# విశాఖలో ఘనంగా 'పీసా' మహోత్సవాలు

## కాలుష్య నియంత్రణపై కలెక్టర్ కఠిన ఆదేశాలు

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



విశాఖ నగర వేదికగా ఈ నెల 23, 24 తేదీల్లో పీసా మహోత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలతో పాటు, నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి హాల్లో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీ రాజ్ చట్టం 1996 విస్తరణ జరిగి ఇన్నేళ్లయిన సందర్భంగా విశాఖ పోర్ట్ స్టేడియంలో ఈ మహోత్సవం జరగనుంద న్నారు. దేశంలోని 10 రాష్ట్రాల నుండి గిరిజన ప్రతినిధులు, అధికారులు హాజరవుతారని తెలిపారు. 23వ తేదీ ఉదయం బీచ్ రోడ్డులో 10కే రన్ నిర్వహిస్తామని, పోర్ట్ స్టేడియంలో కబడ్డీ, విలువిద్య పోటీలు ఉంటాయని అన్నారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, హస్తకళలు, గిరిజన ఆహార పదార్థాలతో కూడిన 70 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని, అందులో 15 స్టాల్స్ మన రాష్ట్రానికి సంబంధించి ఉంటాయని తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని 10 గ్రామాల్లో నేరుగా గ్రామ సభలు నిర్వహించి, చట్టం అమలుపై చర్చించనున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విశాఖను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా..మరింత పరిశుభ్రతతో విశాఖ అభివృద్ధి

## -విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రపరచుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించుకుందామని, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తద్వారా మంచి పర్యావరణ నగరంగా విశాఖను తీర్చిదిద్దగలమని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్ కె బీచ్ సమీపంలో జీవీఎంసీ నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలసి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రత దిశగా మరింత అభివృద్ధి పరిచేందుకు రాష్ట్రమంతటా స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఈ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, సహాయ వైద్యాధికారి బి .ప్రసాదరావు, ఏపీడీలు, సచివాలయ వార్డు కార్యదర్శులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ బీచ్ రోడ్డులో వాజపేయి విగ్రహావిష్కరణ

## భారత దేశ అభివృద్ధికి అటలీ ఎనలేని కృషి : కేంద్రమంత్రి బండి సంజయ్




విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

భారత దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి ఎనలేని కృషి కృషి చేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విశాఖలోని శనివారం మధ్యాహ్నం బీచ్ రోడ్ లోని పార్క్ హెరిటల్ వద్ద వాజ పేయి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ అటల్ మోడీ యాత్ర కార్యక్రమం అద్భుతంగా సాగిందన్నారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్లో వాజపేయి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం ఇదే ప్రథమమని, దేశంలో ఎక్కడ ఆయన విగ్రహం లేదని తెలిపారు. సరైన చెప్పులు కూడా లేకుండా బీజేపీకి వాజపేయి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రాగానే వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పోరాట గడ్డ విశాఖ అని విద్యాలయాలు, పరిశ్రమలకి విశాఖపట్నం ద్వారం వంటిదని తెలిపారు. సామాన్య జీవితం నుండి ప్రధానిగా ఎదిగిన వ్యక్తి వాజపేయి అని, పదవికి గౌరవం నేర్పిన వ్యక్తి అంటూ కొనియాడారు. ఐక్యరాజ్య సమితిలో దేశ అభివృద్ధి కోసం మాట్లాడిన వ్యక్తి వాజపేయి అన్నారు. కరుడు కట్టిన కమ్యూనిస్ట్ కూడా వాజపేయి స్పీచ్ వినడం కోసం పార్లమెంట్ కి వచ్చేవారని తెలిపారు. అణు పరీక్షలు నిర్వహించి పాకిస్తాన్ గుండెల్లో దడ పుట్టించారన్నారు. మోడీ హయాంలో సిందూర్ ఆపరేషన్ తో శత్రు దేశంలో దడ పుట్టించి, ఆర్థిక పరంగా ఇండియాని 4 స్థానంలో మోడీ నిలబెట్టారని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు వాజపేయి కోరిక అని, మోడీ హయాంలో నేరవేర్చడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ని సముద్రం అవతల మోడీ పడేసారని తెలిపారు. అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ లో చూస్తున్నామని కేసీఆర్ పాలన కన్ఫ్యూషన్తో తెలంగాణ ప్రజలు బీజేపీకి రావలసిన ఓట్లను కాంగ్రెస్కు గుద్దేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తితో డబుల్ ఇంజన సర్కార్తో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. మోడీ ఆశీర్వాదంతో బీజేపీ, టీడీపీ, జనసేన కలసి ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి బీజేపీ వలన జరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అంటే మోడీ ఇచ్చే పైసలు వలెనే అన్నారు. అటల్ జి కవి హృదయం కలిగిన వ్యక్తి అని, కవితా రూపంలో పార్లమెంట్లో ఉపన్యసించి ఆనాడు ప్రభుత్వాలని గడగడలాడించి సమస్యలని పరిష్కరించేవారని చెప్పారు.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GOSALA RAJU S/O GOSALA APPA RAO, previously called GOSAL RAJU R/O NUA SAHI, NOLIA NUAGAON, AGASTINUAGAM, GANJAM, ODISHA, now changed my name from GOSAL RAJU to GOSALA RAJU. Henceforth I will be called as GOSALA RAJU for all purposes. (Ro.No. 35382)

★ I, GOSALA APPALANARSA W/O GOSALA APPA RAO, previously called GOSAL APPALARSHA R/O NUA SAHI, NOLIA NUAGAON,AGASTINUAGAM, GANJAM, ODISHA, now changed my name from GOSAL APPALARSHA to GOSALA APPALANARSA. Henceforth I will be called as GOSALA APPALANARSA for all purposes. (Ro.No. 35391)

★ I, GOSALA APPA RAO S/O GOSALA BANGARI, previously called GOSAL APPA RAO R/O NUA SAHI, NOLIA NUAGAON,AGASTINUAGAM, GANJAM, ODISHA, now changed my name from GOSAL APPA RAO to GOSALA APPA RAO. Henceforth I will be called as GOSALA APPA RAO for all purposes. (Ro.No. 35386)

★ I, GOSALA SUNITA W/O GOSALA RAJU, previously called GOSAL SUNITA R/O NUA SAHI, NOLIA NUAGAON,AGASTINUAGAM, GANJAM, ODISHA, now changed my name from GOSAL SUNITA to GOSALA SUNITA. Henceforth I will be called as GOSALA SUNITA for all purposes. (Ro.No. 35404)

BUSINESS OFFERS OR PROPOSAL

★ Mergers and Acquisitions company needs investors for great deals in real estate, companies, malls, and factories - Contact: Acquimerge: 90521 09435, invest@acquimer.com (Ro.No.34018)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 12/20/2025 11:16 PM Page 1






## జోగుంపేట కూడలి హిందూ మహాసమ్మేళనం

**గొలుగొండ డిసెంబర్ 20, ప్రభాతవార్త**




హిందూ మహాసమ్మేళనం విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జోగుంపేట కూడలిలో ఆదివారం నిర్వహించేదేకు హిందూ మహాసమ్మేళనంకు విశృత ఏర్పాటు పూర్తి చేశారు. సమ్మేళనంతో పాటు రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండలంలో గ్రామాల నుండి హిందువులను ఆహ్వానించి మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వీరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ రామానంద స్వామీజీ ప్రత్యేకంగా తరలివస్తున్నారని వారు ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామ గ్రామానికి ప్రత్యేక ఆహ్వానాలు పంపి ఆహ్వానిస్తున్నారు.

## పల్స్ పోలియోకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**మాకవరపాలెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులందరికి పోలియో చుక్కలు వేసే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నరసింగరావు ఆదేశించారు. ఈ మేరకు శనివారం మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పల్స్ పోలియో కేంద్రాలను ఆయన పరిశీలించారు. మాకవరపాలెం గ్రంథాలయం వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు ఆదేశాలు చేశారు. 0-5 వయస్సు కలిగిన చిన్నారులకు తు.చ తప్పకుండా రెండు చుక్కలు వేయాలన్నారు. తదనంతరం మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నర్సింగరావు ఆసుపత్రి పరిధిలో అందిస్తున్న సేవలను పరిశీలించారు. మాకవరపాలెం మండలంలోని పల్స్ పోలియో వివరాలు వైద్యాధికారి సీతారామలక్ష్మి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. పీహెచ్సీ పరిధిలో 31పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసామని,2888మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్ ఎంపిహెచ్ ఓ సత్తిబాబు డిప్యూటీ డిఎంహెచ్వో సిసి రమణబాబు ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ తరగతులు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సమగ్రశిక్షా విద్యాశాఖ సంయుక్త ఆదేశాలమేరకు శనివారం స్థానిక బాలుర ఉన్నతపాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్ కాంప్లెక్స్ తరగతులను హెచ్.ఎమ్ పి.విజయ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు చినదొడ్డిగళ్లు హైస్కూల్లో హెచ్.ఎమ్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ తరగతులలో పదవతరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ,వారి ప్రగతి గురించి చర్చించారు. స్థానిక బాలుర పాఠశాలలో తరగతులను ఎంఈవో కె నరేష్, ఎంఈవో ఆర్. నాగన్నదొర పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలనందించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడూ వెనుకబడిన విద్యార్థులను మెరుగైన సాధకులుగా ఎలాంటి కృత్యాలు అమలుచేయాలో చర్చించాలన్నారు.వందరోజుల ఫలితాల సాధించాలని ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణులయ్యేలా శిక్షణ ఇవ్వాలన్నారు.ప్రతీరోజు స్లిప్ టెస్ట్ నిర్వహించి విశ్లేషణ చేయాలన్నారు. బోధన ఆకర్షణీయంగా ఉండాలన్నారు.ఈ తరగతులను వేమగిరి నూకరాజు,శ్రీలక్ష్మి,వరలక్ష్మి,బషీర్ ఖాన్, చినతల్లి,జయశ్రీ లతో పాటు రిసోర్స్ పర్సన్ లుగా ఎన్.వి ఎస్ ఆచార్యులు,ప్రభావతి,టి.వి.రమణ, వై.వి.రమణ ఏసుదేవుడు వ్యవహరించారు.

## ఎస్.రాయవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తైజ, ఫీల్డ్ సహాయకుడు సత్యనారాయణతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవు పోలవరంలో రక్తదాన శిబిరం, ఉచిత వైద్య సేవలు


**ఎస్. రాయవరం ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలస్థాయి రేవుపోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే హైమ నేత్రాలయం, అడ్డ రోడ్డు సన్ షైన్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, రాయవరం మండల పార్టీ అధ్యక్షులుమరువర్తి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ దేశంలో వైద్య సేవలకు పునాది వేసిన చరిత్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిది అని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య, వైద్యం అందించడంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగ పార్టీ అధ్యక్షులు పోసిన నరేష్, గ్రామ సర్పంచులు బోడిపల్లి గోవింద, మల్లె లోవరాజు, వైస్ ఎంపీపీ అప్పన్న, నాయకులు జి.రాజేష్, వై. జగన్నాథం, వై.దేవుడు, జె.అప్పలరాజు, వై రమణ, చేలం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న ప్రభుత్వ పాఠశాలలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు కూడా పరిశుభ్రంగా ఉండేటే ఆరోగ్యకరంగా ఉంటారని ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలల్లో నేటినుండి తలపెట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని స్థానిక గురుకుల పాఠశాలలో శనివారం మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, అదనపు ఎంఈఓ రుత్తల నాగన్నదొర లు లాంఛనంగా ప్రారంభించారు.ప్రిన్స్ పాల్ ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నరేష్ తెలిపారు. పిల్లలకు రోజు వ్యక్తిగత పరిశుభ్రత ను అలవాటుగా మార్చడం నిరంతరం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వంటివి అలవాటు చేయాలన్నారు, శుభ్రమైన యూనిఫాం, బూట్లు ధరించడం,అలవరచుకోవాలన్నారు. గోళ్ళు కత్తిరించుకోవడం, తల దువ్వుకునే రావడం చెవులు ముఖం శుభ్రంగా ఉంచుకోవడం టాయిలెట్ కు వెళ్లి వచ్చాక భోజనానికి ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవడం పరిశుభ్రమైన సురక్షితమైన నీరు త్రాగే అలవాటు పెంపొందించుకోవడం పిల్లలకు అలవాటు చేయాలని ఎం ఈ.వో నరేష్ ఉపాధ్యాయులకు సూచించారు వీటితో పాటు ప్రతీరోజూ పిల్లలు చేయవలసిన బాధ్యతలను ఎం ఈ వో 2 రుత్తల నాగన్నదొర వివరిస్తూ ప్రతీ తరగతి గది వద్ద అద్దం,దువ్వెన,తువ్వాలు సబ్బు,నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, బకెట్ ఉంటాయని వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు .విద్యార్థులలోనుంచే పరిశుభ్రతను పరిశీలించేందుకు తరగతికి ఒక విద్యార్థినాయకుడిని నియమించడం జరుగుతుందని అన్నారు. చేతులు కడుక్కునే విధానం గోళ్ళు,జుట్టు, వ్యక్తిగత పరిశుభ్రతను తెలిపే చార్టులు పాఠశాల ఆవరణలో ప్రదర్శించాలన్నారు మరుగుదొడ్డి వినియోగంపై పిల్లలకు అర్థమయ్యేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. వారమునకు ఒకసారి లేదా 15 రోజులకు ఒకసారి ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో పరిశుభ్రంగా ఉన్న ఉత్తమ తరగతి గది కి ప్రోత్సాహక బహుమతులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బల్క్ పార్క్ విషయంలో ఆందోళన వద్దు..
# నేను చూసుకుంటాను: మత్స్యకారులకు సీఎం హామీ.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రాజయ్యపేట వద్ద బల్క్ పార్క్ విషయంలో మత్స్యకారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని నేను చూసుకుంటానని నిరంతర పర్యవేక్షిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బల్క్ పార్క్ విషయంలో ఆందోళన చేస్తున్న మత్స్యకార ముఖ్య నాయకులతో మాట్లాడుతూ హామీ ఇచ్చారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మత్స్యకారులకు ముఖ్యమంత్రితో కలసి ఆయనకు పూర్తిస్థాయిలో మత్స్యకారుల సమస్యలను తెలియజేద్దామని ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు ఇచ్చిన మాట ప్రకారం అనకాపల్లి జిల్లా పర్యటన వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కసింకోట వద్ద శనివారం మధ్యాహ్నం కలిసేటట్లు ఏర్పాటు చేశారు. ముందుగా రాష్ట్ర హోం మంత్రి వంగలిపూడి అనిత నాయకత్వంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో మత్స్యకార నాయకులకు బల్క్ పార్క్ విషయంలో ఎటువంటి పరిస్థితులు ఉంటాయనేది మత్స్యకారులకు నష్టం జరిగిన పరిస్థితులను పూర్తిస్థాయిలో విభాగాల వారీగా చర్చించారు. అవగాహన కల్పించారు. అనంతరం మత్స్యకారులతో రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల పరిస్థితిలో రాజయ్యపేట స్థితిగతులు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్ని చెప్పారని నేను చూసుకుంటానని ఆయన చెబుతూ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు జెట్టి నిర్మాణం మిగతా పరిస్థితులు గ్రామాభివృద్ధి అన్ని చూసుకుంటామని ప్రతి విషయం నిరంతరం పర్యవేక్షిస్తానని ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఏ ఒక్కరికి అన్యాయం జరగదని ఇది ఒక్క గ్రీన్ బెల్ట్ మాత్రమే తప్ప మరొక ఇబ్బందులేదని ఆయన పూర్తిస్థాయిలో వారికి వివరించారు. మిగతా విషయాలన్నీ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాటు జిల్లా కలెక్టర్ మీతో మాట్లాడతారని వారి ద్వారా నిరంతరం నేను తెలుసుకుంటారని ఆయన చెప్పారు. జడ్పిటిసి గోసల కాసులమ్మతోపాటు మత్స్యకార నాయకులు స్వామి, పిక్కి తాతీలు, సత్తయ్య, పైడితల్లి, కోదండరావ్,గంగరాజు, గోసల స్వామి, కాశి, ఎరుపల్లి నగేష్, మహేష్ బాబ్జి తదితరులు ముఖ్యమంత్రి కలిసి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యమంత్రితో మాట్లాడి న సందర్భంలో బల్క్ పార్క్ సంబంధించి సముద్రంలోకి ఎటువంటి పైపులైన్స్ వేయడం ఉండదని, ఈ విషయం చెప్పమని చెప్పారని మత్స్యకారులు చెప్పారు. ముఖ్యమంత్రి కలిసి అనంతరం నక్కపల్లి హోం మంత్రి కార్యాలయానికి చేరుకున్న మత్స్యకారులతో హోం మంత్రి మాట్లాడుతూ అన్ని సమస్యలు నేను చూసుకుంటానని, సమయం లేకపోవడం వల్ల ఎక్కువ సమయం కేటాయించలేక పోయారని అన్ని విషయాలు ఆయనకు తెలియజేశానని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు మాట్లాడుతూ మీ నమ్మకం తప్ప మరొకటి మాకు లేదని ఆమెకు తెలియజేశారు. ముఖ్యమంత్రి కలిసి సందర్భంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,విఆర్ఓ మూర్తి తదితరులు ఉన్నారు.

## శారదానది వరదగట్టు పునర్నిర్మాణానికి 1.96 కోట్లు నిధులు మంజూరు

**- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన రైతులు**

**ఎలమంచిలి డిసెంబర్ 20 ప్రభాతవార్త**



నియోజకవర్గ రాంబిల్లి మండలం కొత్తూరు వద్ద ఏడు మూళ్ల ఆనకట్టు సమీపాన మేజర్ శారదా నది వరద గట్టు కుంగిపోయి నందున వరదలు వచ్చినప్పుడల్లా ఎన్నో ఎకరాలు పంట నష్టం వాటిల్లుతున్న పరిస్థితిని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించి నిధులు 1.96 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా శనివారం అధికారులతో ఆ ప్రాంతాన్ని సందర్శించి పనులను వెంటనే మొదలుపెట్టి నాణ్యతతో కూడిన పనులను చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఎన్నో ఏళ్లుగా వరదలు వచ్చినప్పుడు మా ప్రాంతంలో పంటలు మునిగిపోతున్నాయని ఇప్పుడు శాశ్వత పరిష్కారం చూపినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్

**చోడవరం, డిసెంబరు 20, ప్రభాతవార్త**



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు నిర్వహణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" మూడవ శనివారంలో భాగంగా" ఆపోర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్" కార్యక్రమాన్ని నిర్వహించారు నిర్వహిం చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్, అన్ని గ్రూపుల విద్యార్థులచే కళాశాల ప్రాంగణం మొత్తం "నో ప్లాస్టిక్ జూట్ ఉపయోగించండి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కళాశాల స్కిల్ హబ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ద్వారా విద్యార్థులకు ఎంటర్ప్రెన్యూర్ ఆపర్చునిటీస్ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు తెలియజేశారు. సాయంత్రం మూడు గంటలకు ప్రపంచ మెడిటేషన్ దినోత్సవ సందర్భంగా స్థానిక బ్రహ్మకుమారిస్ రాజయోగ శిక్షణా కేంద్రం వారిచే ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి, డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ అధ్యాపకులు సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి,డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్యశ్రీ, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ మల్లీబాబు, వెంకటేష్, డాక్టర్ వాసు దేవ రాజు సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, గణేష్, డాక్టర్ సంతోష్ మొదలకు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ధ్యానం చేయండి ఆనందంగా జీవించండి

**చోడవరం, డిసెంబరు 20, ప్రభాతవార్త**



ఈనెల 21న ద్వితీయ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా ధ్యానం అంటే ఏమిటి ఎప్పుడు చేయాలి ఎవరు చేయాలి ఎంత సమయం చేయాలి ఏ ఆసనంలో చేయాలి అనే విషయాలు తెలుసుకుందాం.ధ్యానం అంటే మాటల్లో మోనం మనసులో శూన్యం అంటే మాట్లాడకుండా మోనంగా ఉండడం మనసులో ఏ ఆలోచన లేకుండా ఉండడం ధ్యానం. ధ్యానం బ్రహ్మ కాలం అనగా తెల్లవారుజామున సూర్యోదయం ముందు ధ్యానం చేయడం ప్రారంభించాలి. పద్మాసనం అర్ధ పద్మాసనం సిద్దాసనం లో కూడా చేయవచ్చును. ధ్యానం 8 సంవత్సరాల పిల్లల్ని నుండి 80 సంవత్సరాల పెద్దవాళ్ల వరకు స్త్రీలు పురుషులు చేయవచ్చును. ధ్యానం కనీసం 10 నిమిషాల నుండి1 గంట వరకు చేయవచ్చు. ధ్యానం ఒక రోజులో రెండు లేక మూడు సార్లు చేయవచ్చు. ఈ సందర్భంగా చోడవరం పతాంజలి కేంద్రం యోగా గురువు పుల్లేటి సతీష్ ధ్యాన విశేషాలు వివరించారు.

## ఉత్తమ జోన్ చైర్మన్గా మాధవి

**చోడవరం, డిసెంబరు 20, ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగుతున్న అంతర్జాతీయ సమ్మేళనంలో అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన వాసవి ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పుట్ట మాధవికి ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డు లభించింది. ఏడాది కాలంలో జోన్ పరిధిలో చేసిన కార్యక్రమాలను ప్రశంసిస్తూ అంతర్జాతీయ అధ్యక్షులు ఏరుకుల రామకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం రాత్రి అవార్డు అందుకున్నట్టు తెలిపారు. ఎందుకు సహకరించిన జోన్ పరిధిలోగల అన్ని క్లబ్బుల పిఎస్టిలకు సభ్యులకు, ముఖ్యంగా అంతర్జాతీయ అధ్యక్షులు రామకృష్ణకు, జిల్లా గవర్నర్ పూర్ణిమాకు, అంతర్జాతీయ ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనుకు అలాగే తనకు ఎప్పటికప్పుడు సహకారం అందించిన మాడుగుల వాసవి, వనిత క్లబ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## అవంతిలో ముగిసిన సాంకేతిక ప్రదర్శన

**మాకవరపాలెం డిసెంబర్ 20 ప్రభాతవార్త**



అవంతి పాలిటెక్నిక్, అవంతి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల సాంకేతిక సదస్సు ముగిసింది. సాంకేతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ మేరకు శనివారం సృజన 2కె 2025 ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పి నరేష్ కుమార్(జనరల్ మేనేజర్ హుబెల్ బెల్లాన్) మాట్లాడుతూ విలాసాలకు పోకుండా కష్టపడి చదివిన వారే విజయాలు సాధించగలరన్నారు. కష్టపడి చదివి జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని వృద్ధి చేసుకుంటే విజయం సాధించడం తథ్యం అన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి యార్డు ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్యాంకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి ఉన్న రంగాలలో లోతుగా జ్ఞానాన్ని పెంపొందించుకొని విజయాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి మోహన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన జీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఆలోచనలు చేసి సాంకేతిక అభివృద్ధి చేయాలని సూచించారు. అవంతి వైస్.ప్రిన్సిపాల్ ఆర్. ప్రసాద్ రావు మాట్లాడుతూ సృజన సాంకేతిక ప్రదర్శనలో విద్యార్థులు వినూత్నతన రీతిలో వారి ప్రాజెక్టులతో సృజనాత్మకతను ప్రదర్శించారన్నారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ మోహన్ రావు చేతుల మీదుగా సాలువుతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అవంతి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు, అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సివిపీయు కార్యాలయాన్ని సందర్శించిన చైర్మన్ కొమ్మారెడ్డి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం కేంద్రంలో ఉన్న సీవీపీయూ కార్యాలయాన్ని స్వచ్ఛంద కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ శనివారం సాయంత్రం పరిశీలించారు. స్వచ్ఛంద కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ నక్కపల్లి కార్యాలయంకు వచ్చిన ఆయనకు ఎంపీడీవో చైతన్య, ఏవో దెందుకూరు సీతా రామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతి రావులతోపాటు సెంటర్ నిర్వాహకులు స్వాగతం పలికారు. మండలంలో ఉన్న కాన్స్టిట్యూఎన్సీ విజన్ యాక్షన్ ప్లానింగ్ యూనిట్ సందర్శించిన ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీవీపీయూ టీమ్ రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్, వంగలపూడి అనిత నవంబర్ న్యూస్ లెటర్, పీజీఆర్ఎస్ నివేదికలు, విలేజ్ అడాప్షన్ ప్రాజెక్టులు, కేపీఐ డేటా, పీ4 డేటాలను క్షుణ్ణంగా ఛైర్మన్ పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. సీవీపీయూ యూనిట్



చేపడుతున్న కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, టీమ్ పనితీరును అభినందించారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్ మోరంపూడి జయరాం, సీవీపీయూ టీమ్ నిర్వహిస్తున్న దైనందిన కార్యకలాపాలు, బాధ్యతలు, కార్యాచరణ విధానం గురించి ఛైర్మన్ కి పూర్తిస్థాయిలో వివరించారు. అనంతరం సీవీపీయూ టీమ్ సభ్యులు అందరూ కలిసి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ని దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల సిబ్బందితో పాటు జ్యోతి ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో ధ్యాన తరగతులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య ఆధ్వర్యంలో వేంపాడు ఆయుష్ యోగా ఇన్ స్ట్రక్టర్ డి. రాంబాబు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎలమంచిలి యోగా గురు ఎ.గంగాధర్ డిగ్రీ విద్యార్థులకు ప్రాణాయామం, భస్త్రిక, కపాల భాతి, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ధ్యానం నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని అన్నారు. ధ్యానం వల్ల పిల్లలకు మానసిక ప్రశాంతత కలిగి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. యోగా శిక్షకులు రాంబాబు, గంగాధర్ మాట్లాడుతూ కోపాన్ని నియంత్రించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన జనసేన నర్సీపట్నం ఇన్‌ఛార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,డిసెంబర్ 20,ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కశింకోట మండలం తాళ్లపాలెం బంగారయ్య పేటలో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తాళ్లపాలెం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సూర్యచంద్రతో పాటు స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**నర్సీపట్నం,డిసెంబర్ 20,ప్రభాతవార్త**




జనవిజ్ఞాన వేదిక, ప్రజారోగ్య వేదిక సంయుక్తంగా నర్సీపట్నం సిటీ క్లబ్లో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ కు చెందిన పది మంది వైద్యులు ఈ క్యాంపులో పాల్గని వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, ఈసీజీ. స్త్రీవ్యాధులు, గుండె వైద్యం సంబంధించిన వైద్యం, కంటి వైద్యం అందించామన్నారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన సిటీ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## పీసాచట్టంపై మూడో రోజు శిక్షణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త**



పీసా చట్టంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మూడో రోజు శిక్షణ కార్యక్రమం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన సచివాలయ ఉద్యోగులు, వార్డు మెంబర్లకు జరిగింది. ఈ సందర్భంగా యం.ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల యొక్క సాంస్కృతిక పాలన, సాంప్రదాయాలకు అనుగుణంగా పంచాయితీరాజ్ వ్యవస్థ అనుకూలంగా రూపొందించిన చట్టమే పీసా అని వివరించారు. పీసా చట్టంలో ఆదాయ వనరులు సమీకరణ, సాంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలను యం.ఓ టి.గంగాధర్ వివరించారు. చిన్న తరహా అటవీ సంపదపై పీసాకు ఉన్న అధికారాలు, మద్యంను అరికట్టడంలో అధికారులు పాత్రను యం. ఓ టి. విజయలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఉపాధి సొమ్ములు పండుగకు అయినా ఇప్పించండి

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**



ఐదునెలలుగా ఉపాధి హామీ పనులు చేసినందుకు సొమ్ములు నేటికీ అందలేదని జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెంలో తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఉపాధిహామీ వేతనదారులు నినాదాలు చేశారు. కనీసం పండుగకు అయినా సొమ్ములు ఇప్పించాలని మాజీ సర్పంచ్ కోపూరి రత్నం అన్నారు. కార్యక్రమంలో తెడ్ల రాంబాబు, కోపూరి రత్నం ,బత్తుల లక్ష్మీ, గూడెం వేనమ్మ, గూడెం కన్నయమ్మ, తెడ్ల లక్ష్మీ, మేడ పేరమ్మ, గూడెం సత్యవతి, చెట్ల అప్పారావు, చెట్ల శ్రీను, కొరకూటి చిన్నోడు, బుల్లబాయి, పొత్తూరి రమణ, భూముల కాసులమ్మ, గూడెం మంగ పాల్గొన్నారు.

## ముగిసిన రెండురోజుల సాంకేతిక ప్రదర్శన సృజన 2కే 25



విశాఖపట్నం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం అవంతి పాలిటెక్నిక్ అవంతి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా రెండు రోజుల సాంకేతిక ప్రదర్శన సృజనా2కె25 ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. అవంతి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ ముగింపువేడుకలకు ముఖ్యఅతిథిగా పి.నగేష్‌కుమార్ మేజర్ యార్డ్ ప్రాజెక్టు డిపార్ట్మెంట్ హిందూస్తాన్ షిప్యార్డ్ లిమిటెడ్, ప్రిన్సిపల్ మోహన్‌రావు కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.టి.శ్రీనివాసరావు హజరైయ్యారు. పి.నగేష్‌కుమార్ జనరల్ మేనేజర్ హుబెల్ బెల్లాస్ కంపెనీ మాట్లాడుతూ విజయాలు సాధించడానికి కష్టపడి పనిచేయాలని విద్యార్థులు, విలాసాలకు పోకుండా కష్టపడి జ్ఞానాన్ని పొంది విజయాలను సాధించాలని చెప్పారు. సాంకేతిక నమూనా పోటీల విజేతలకు బహుమతులు పంపినీచేసారు. ఈ కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ సి. మోహన్‌రావు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ టి.శ్రీనివాసరావు, అవంతి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ ప్రసాద్ పాల్గోన్నారు.

## విద్యుత్ పొదుపు గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరణ



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

విశాఖలో ఈనెల 14 నుంచి 20వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంఎస్ హరేంధ్రీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ పొదుపు గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పర్యవేక్షక ఇంజనీరు జి శ్యాంబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పోలాకి శ్రీనివాసరావు, బికే నాయుడు, బి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రం డివిజన్ కేంద్రలాలో ఈనెల 14నుంచి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ పోదుపై అవగాహన ర్యాలీలు ప్రధాన కేంద్రం, డివిజన్ కేంద్రాలలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా స్వయం సహాయక మహిళా బృందాలకు ఇంధన సంరక్షణ పద్ధతులు స్టార్ రేటింగ్ గృహోపకరణాలు ప్రయోజనాలపై అవగాహన కల్పించి, విద్యుత్ పొదుపు ఆవశ్యకత, నూతన సాంకేతిక విజ్ఞానం అనే అంశాలపై నిష్ణాతులచే ఇంజనీరింగ్, డిగ్రి కళాశాల్లో వర్క షాపులు నిర్వహించారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియెఆగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయములలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు శనివారం బహుమతుల ప్రధాన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జూనియర్ ఇంజనీర్లు పలువురు ఏ ఎం సిబ్బందితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరస్థులకు సహకరించిన ఏడుగురు అరెస్ట్

**భారీ మొత్తంలో బ్యాంకు కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి సైబర్ ముఠాలకు సరఫరా చేస్తున్న నిందితులు - ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సైబర్ నేరాలకి బ్యాంక్ అక్కౌంట్స్ ఇచ్చి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవు - విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బెంగళూరు, కూర్గ్, వెస్ట్ గోదావరి, అనంతపూర్ ప్రాంతాల కు చెందిన ఏడుగురు నేరస్తులు ఒక ముఠాగా ఏర్పడి టెలి గ్రామ్ ఛానల్ ద్వారా కరెంట్ అకౌంట్లను వివిధ వ్యక్తుల ద్వారా సమీకరించి డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలు చేస్తున్న సైబర్ నేరస్థులకు భారీ మొత్తంలో బ్యాంకు కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి, సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి నేరస్తులను పెద్ద రుషికొండ వద్ద ఒక ప్రైవేట్ హోటల్ నందు పట్టుకొని అరెస్ట్ చేశారు.

### నేరం చేసిన విధానం..

ముందుగా ఒక తెలియని వాట్సాప్ నెంబర్ నుంచి గాని, టెలిగ్రామ్ నుంచి గాని లేదా వివిధ రకాల సామాజిక మాధ్యమాలలో బ్యాంకు అకౌంట్స్ ఇస్తే డబ్బులు ఇస్తాం లేదా కమిషన్ ఇస్తాం అని చెప్పునారు. ఎవరైతే వారికి రెస్పాండ్ అవుతారో వారి దగ్గర నుంచి బ్యాంకు అకౌంట్స్ డీటెయిల్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ డీటెయిల్స్ ని తెసుకొని దానికి లింక్డ్ ఫోన్ నెంబర్ మార్చమని చెప్పి ఏజెంట్స్ ఎకౌంటు ని వారి అండర్ లోకి తీసుకుంటారు. తరువాత, సైబర్ క్రైమ్స్ నిర్వహిస్తున్న కంపెనీ ఆ బ్యాంక్ ఖాతాలను చైనీస్ కంపెనీ కు ,ఏజెంట్లకు మధ్యవర్తిగా ఉంటున్న ఒక టీమ్ ఎకౌంటు హోల్డర్ లను మరియు ఏజెంట్స్ ను ఒక ప్రదేశానికి రమ్మని తెలియజేస్తారు. అప్పుడు బ్యాంకు ఎకౌంట్లో కలిగిన వ్యక్తులు వారు ఓపెన్ చేసిన కరెంటు ఖాతాలు యొక్క పాసుబుక్, రిజిస్టర్ మొబైల్ నెంబర్, ఏటీఎం కార్డు తీసుకుని చైనీస్ కంపెనీకు మధ్యవర్తిగా ఉన్న టీమ్ చెప్పిన చోటకు ఏజెంట్లు , బ్యాంక్ అకౌంట్ హోల్డర్స్ ని రమ్మని తెలియజేస్తారు. తరువాత చైనీస్ కంపెనీకి మధ్యవర్తిగా ఉన్న టీమ్ ఆ ప్రాంతంలో చైనీస్ కంపెనీకి పని చేసే వేరొక టీంనిని ఏజెంట్లను కలవమని తెలియజేస్తారు. అక్కడికి వచ్చిన తర్వాత, టెస్టింగ్ టీం ఏజెంట్ / ఖాతాదారుల నుండి అవసరమైన బ్యాంక్ క్రెడెన్షియల్స్‌ను సేకరిస్తుంది. ఈ ప్రక్రియలో, ఖాతాదారుని మొబైల్ ఫోన్లో ఓటిపి, ట్రాన్సాక్షన్ మెసేజ్‌లు స్కామర్లకి నేరుగా ఫార్వర్డ్ అయ్యే విధంగా ఏపీకే అప్లికేషన్ ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఖాతా యాక్టివ్‌గా ఉందా? మోసపూరిత లావాదేవీలకు అనుకూలంగా ఉందా? అని పరిశీలించిన తరువాత, ఏజెంట్లు మరియు ఖాతాదారులు ఎక్కడికి వెళ్లకుండా ఒక రూములో ఉంచి, ఏపీకే ఫైల్ మెసేజ్ ఫార్వార్డింగ్ ద్వారా వారి ఇచ్చిన బ్యాంక్ అకౌంట్స్ నందు ట్రాన్జక్షన్‌లు సైబర్ నేరస్తులు వేరొక ప్రాంతం నుండి జరుపుతుంటారు. సైబర్ మోసం లావాదేవీలు పూర్తి చేసిన తరువాత, స్కామర్లు ఖాతాదారుని మరియు ఏజెంట్లకు డబ్బు ఇచ్చి, తిరిగి పంపిస్తారు.

### నేరస్తులు వీరే..

### ఎన్. వినోద్ కుమార్

బెంగుళూరుకి చెందిన వినోద్ కుమార్ పాత నేరస్థుడు. ఇంతకుముందు చైనీస్ కంపెనీకి సహకరిస్తూ నాగపూర్ నందు అరెస్టు అయిన జైలు నుంచి విడుదలైన తర్వాత తన పద్ధతి మార్చకుండా మళ్లీ చైనీస్ కంపెనీకి సహకరిస్తూ టెలిగ్రామ్ గ్రూప్‌లో కరెంట్ ఎకౌంట్లో ఉన్నట్లయితే అమౌంట్ ఇస్తానని ఖాతాదారులకు ఆశ చూపి ఇతనితో పాటు పట్టుబడిన పవన్ మరియు సలీంలతో కలిసి బ్యాంకు అకౌంట్స్ ను సైబర్ క్రైమ్ నెరస్తులకి లకి కమిషన్ కోసం అందించారు.

### పరశురాం సదానంద అలియాస్ పవన్

బెంగుళూరు కి చెందిన ఇతను సైబర్ నేరస్తులకు చెందిన టెలిగ్రామ్ గ్రూప్లో యాక్టివ్గా ఉంటూ ఎవరైనా టెలిగ్రామ్ గ్రూపులో డబ్బులు అవసర నిమిత్తం ఎకౌంటు ఉందని తెలియజేసిన యెడల పదుల సంఖ్యలో కరెంట్ బ్యాంక్ అకౌంట్లను ఇతనితో పాటు పట్టుబడిన వినోద్ కుమార్, సలీం ల తో కలిసి ఇతను సైబర్ నేరస్తులకి పెట్టి అకౌంట్ హోల్డర్‌కి, సైబర్ నెరస్తులకి కి మధ్య సంధాన కర్తగా ఉండి బ్యాంకు ట్రాన్సక్షన్స్ పూర్తయిన తర్వాత వారి నుండి కమిషన్ తీసుకుంటాడు.సలీం కే హెచ్ కూర్గ కి చెందిన ఇతను సైబర్ నేరస్తులకు చెందిన టెలిగ్రామ్ గ్రూప్లో యాక్టివ్గా ఉంటూ ఎవరైనా టెలిగ్రామ్ గ్రూపులో డబ్బులు అవసర నిమిత్తం ఎకౌంటు ఉందని తెలియజేసిన యెడల పదుల సంఖ్యలో కరెంట్ బ్యాంక్ అకౌంట్లను ఇతనితో పాటు పట్టుబడిన వినోద్ కుమార్, పవన్ లతో కలిసి ఇతను సైబర్ నేరస్తులకి పెట్టి అకౌంట్ హోల్డర్ కి మరియు సైబర్ నెరస్తులకికి మధ్య సంధాన కర్తగా ఉండి బ్యాంకు ట్రాన్సక్షన్స్ పూర్తయిన తర్వాత వారి నుండి కమిషన్ తీసుకుంటాడు. పాల్యం చంద్రశేఖర్ అనంతపూర్ జిల్లాకు చెందిన ఇతను సైబర్ నేరస్థులకు సహకరిస్తూ మ్యూల్ ఖాతాలు వివిధ వ్యక్తుల నుండి సేకరించి ఏజెంట్లకు తెలియజేసి అకౌంట్ హోల్డర్లను తనతో పాటు ఏజెంట్లు వద్దకు తీసుకుని వెళ్లి ఎకౌంట్లను అందజేస్తూ ఉంటాడు.

### సేరు చంటి..

బెంగుళూరుకి చెందిన ఇతను అతని పేరు మీద కరెంట్ అకౌంట్ ఓపెన్ చేయడం, వేరువేరు బ్యాంకులు లో డబ్బు అవసరం ఉన్న వ్యక్తుల చేత బ్యాంక్లో కరెంట్ అకౌంట్ ను ఓపెన్ చేసి మంచి కమిషన్ ఇస్తారని బ్యాంకు అకౌంట్స్ ను ఏజెంట్లు వద్దకు తీసుకుని వెళ్లి ఎకౌంట్లను అందజేస్తూ ఉంటాడు.

### కడలి సత్యవరపు లక్ష్మీ శ్రీనివాస్

వెస్ట్ గోదావరి జిల్లా కు చెందిన ఇతను డబ్బుల అవసరమున్న వ్యక్తులు చేత ఎకౌంట్లో ఓపెనింగ్ చేయించి సైబర్ నేరస్తుల కోసం పనిచేస్తున్న ఏజెంట్స్ కి కమిషన్ కోసం ఇస్తూ ఉంటారు. ఓంకార్ నాథ్ బెంగుళూరు కి చెందినకు చెందిన ఇతను డబ్బుల అవసరమున్న వ్యక్తులు చేత ఎకౌంట్లో ఓపెనింగ్ చేయించి సైబర్ నేరస్తుల కోసం పనిచేస్తున్న ఏజెంట్స్ కి కమిషన్ కోసం ఇస్తూ ఉంటారు. నేరస్తుల నుండి అధిక సంఖ్యలో వివిధ బ్యాంకుల చెందిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్ బుక్కులు కరెంట్ అకౌంట్ ఓపెన్ చేయడానికి తయారుచేసిన వివిధ రకాల రబ్బర్ స్టాంప్స్, యుపిఎస్ స్కానర్స్, సిమ్ కార్డులు, వివిధ ఫర్మ్ లు పేరిట ఎకౌంటు ఓపెన్ చేయడానికి సమకూర్చుకున్న డాక్యుమెంట్స్, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.

## బంటుపల్లి గ్రామపంచాయితీలో జనసేన చేరికలు



ఆనందపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీలో జనసేన పార్టీ నాయకుడు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు ఆధ్వర్యంలో కాలనీ నుంచి వెన్ని అప్పలరాజు ఆధ్వర్యంలో సుమారు 30 మందికి పైగా యువకులు శనివారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ పంచకర్ల సందీప్ మాట్లాడుతూ బంటుపల్లి గ్రామపంచాయతీలో జనసేన పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా వేములవలస పిఏసిఎస్ చైర్మన్ పదవిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రౌతు నాగరాజుకు కేటాయించడం జరిగిందనారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసినవారికి గౌరవం ఎప్పుడు ఉంటుందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సందీప్ తో పాటు నాగరాజును గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి, జనసేన నాయకులు శీను బాబు, కృష్ణయ్య, మజ్జి శ్రీను మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉపాధ్యక్షులు బాలు శివకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

## వ్యాకరణ దిగ్గజం పరవస్తు చిన్నయ సూరి 219వ జయంతి



### తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగుశాఖలో సమావేశ మందిరంలో శనివారం వ్యాకరణ దిగ్గజం చిన్నయసూరి జయంతి ఘనంగా జరిగింది. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు తెలుగు శాఖాధిపతి చిన్నయసూరి చిత్రపటానికి పూలమాల అలంకరణచేసి నివాళులు అర్పించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ వ్యాకరణం గొప్పదనం గురించి చెప్తూ, లోకానికి సూర్యునికి ఎలా అలంకరణో, భాషకు అలంకరణ వ్యాకరణం అని పేర్కొన్నారు. గొప్ప వ్యాకరణం రాయడంలో చిన్నయసూరి ని మించినవారు లేరు అన్నారు. తెలుగు వ్యాకరణాల్లో బాల వ్యాకరణం ఈరోజుకు కూడా ఏకఛత్రాధిపత్యాన్ని వహిస్తుంది. తెలుగులో ఎన్ని వ్యాకరణాలు ఉన్నప్పటికీ బాలవ్యాకరణాన్ని మించిన వ్యాకరణం లేదన్నారు. 'పద్యానికి నన్నయ గద్యానికి చిన్నయ' అని ప్రశంసించారు. ఇలాంటి గొప్ప వ్యాకరణవేత్త గురించిన జయంతిని తెలుగుశాఖలో జరపడం గొప్ప విశేషం అన్నారు. ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య ఏ. నరసింహారావు మాట్లాడుతూ భాషా గొప్పదం తెలియాలి అంటే బాలవ్యాకరణం చదవాలని, అలాగే నీతిచంద్రికను నేడు ప్రతి విద్యార్థి చదవాలని తెలియ జేసారు. వ్యాకరణ పండితుడు, సాహితీసంపన్నుడు అని సూరి ప్రశంసించారు. ఆచార్య గజ్జా యోహాన్‌బాబు, డాక్టర్ డి.ప్రవీణలు మాట్లాడుతూ చిన్నయసూరి జీవితం స్ఫూర్తిదాయకం అని, ఆయన జీవితంలో అనుభవించిన కష్టాలను, ఆయన సాధించిన ఉన్నతిని వివరించారు. సూరి అనే బిరుదు ఎలా వచ్చిందో చక్కగా వివరించారు. డాక్టర్ దామెర వేంకట సూర్యారావు మాట్లాడుతూ నీతిచంద్రికలో ప్రతి కథ సందే శాత్మకంగా ఉంటుందని చెబుతూ, అందులోసూరి చెప్పిన మిత్రలాభం, మిత్రభేదం గురించి విశ్లేషించారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ జీవితాన్ని వ్యాకరణం కోసం త్యాగం చేసిన వ్యాకరణ శిరోమణి వ్యాకరణ దిగ్గజం పరవస్తు చిన్నయసూరి అని అన్నారు. చిన్నయ సూరి 32 గ్రంథాలు రాశారు. అందులో 15 గ్రంథాలు ముద్రితాలు. 17 గ్రంథాలు అముద్రితాలు. ప్రథమ సంవత్సర విద్యార్థి పి.ఇస్లాం ఆహ్వానంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం జే. పవన్కల్యాణ్ వందన సమర్పణతో ముగిసింది. తెలుగు శాఖ అధ్యాపకులు డా.ఎం.కృష్ణవేణి, డా.ఎం.దాసు, డా.బి.సూర్యనారాయణ, డా.ఎం.ప్రతాప్, డా.పి.శ్రీనివాసరావు, డా.ఎల్. గిరీష్ కుమార్, గంట్ల శ్రీనుబాబు..డా.ఆర్.శివయ్య డా.పితానిప్రసాద్, సాహితీవేత్తలు, పుర ప్రముఖులు, భాషాభిమానులు, పరిశోధకులు విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు



ఆనందపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

టచ్ స్టోన్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో ఉసిత వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య శిభిరం నిర్వహించిన పాఠశాలలు ఆనందపురం మండలం వెల్లంకి, గొట్టిపల్లి జిల్లా పరిషత్ హైస్కూళ్లు, బొడ్డపాలెం మండల్ పరిషత్ ప్రైమరీ స్కూల్, పద్మనాభం మండలం పాండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గీతం, గాయత్రీ వైద్య కళాశాలలు, ప్రభుత్వ వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. టచ్ స్టోన్ చారిటీస్ హరే కృష్ణ మూమ్మెంట్ వారి అనుబంధ సంస్థ. జిల్లా విద్యా శాఖ అధికారి ప్రేమ్ కుమార్ గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ్ రావు ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, జిలా పరిషత్ హై స్కూల్, బొడ్డుపాలెం ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, టచ్ స్టోన్ చారిటీస్ ప్రతినిధి శృతి సాగర్ దాసవి పాల్గొన్నారు.

## హౌసింగ్, మండల ఇంజనీరింగ్ అధికారులపై ధ్వజమెత్తిన సభ్యులు



పద్మనాభం, డిసెంబరు 20, ప్రభాతవార్త :

మండల ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల జాబితాలను, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించలేదని గందవరం ఎంపిటీసి రమణరాజు, సర్పంచ్ మురళీరాజు ధ్వజమెత్తారు. ఎంపీపీ రాంబాబు అధ్యక్షతన అధికారులు ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో వారు అధికారులపై తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీపీ స్పందించి మండలంలో అన్ని పంచాయతీలలో హౌసింగ్ లబ్ధిదారులతో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని, అలాగే గందవరం గ్రామంలో నిర్మించిన సి సి రోడ్డును పరిశీలించి బిల్లు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే పల్స పోలియో విజయవంతం చేయాలని విద్యాధికారి లీలాప్రసాదు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నగేష్,ప్రత్యేక అధికారి జ్ఞానవేణి పాల్గొన్నారు.

## విద్యుత్ సబస్టేషనులో ఘనంగా ముగిసిన ఇందనం పొదుపు వారోత్సవాలు

పద్మనాభం, డిసెంబరు 20,ప్రభాతవార్త



పద్మనాభం విద్యుత్ సబస్టేషనులో మండల ప్రత్యేక అధికారిణి జ్ఞానవేణి, ఏఈ జగన్మోహన ఆధ్వర్యంలో శనివారం ఇందన పొదుపు వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఇందనం పొదుపుపై అవగాహన కలగడానికి పద్మనాభంలో బుర్రకథ నిర్వహించారు. అలాగే విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన గోస్తనీ విద్యాపీఠ్, కెజిబివి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ రమణ పాల్గొన్నారు.

## పెందుర్తి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గుడివాడ అప్పన్నకు ఘన నివాళులు



గాజువాక,డిసెంబర్ 20 ప్రభాతవార్త

పెందుర్తి మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ గుడివాడ అప్పన్న 47వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శనివారం జీవీఎంసీ 68వ వార్డ్ మిందిలో గుడివాడ అప్పన్న మెమోరియల్ పార్క్‌లో గుడివాడ అప్పన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా, అనంతరం బిహెచ్‌పివి సమీపంలో గ్లోబక్స్ నుండి గుడివాడ అప్పన్న కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న గుడివాడ అప్పన్న విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ రామమూర్తి పాల్గొని మాట్లాడుతూ అప్పన్న ప్రజల కోసం అంకితభావంతో సేవలందించిన ప్రజానాయకుడని, ఆయన ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వర్ధంతిని సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. గుడివాడ రమేష్, ఈటి శ్యామలరావు, నూకరాజు, వెంకటరమణ, (చిట్టిబాబు), పైడా ప్రకాశ్, గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని గుడివాడ అప్పన్నకు నివాళులు అర్పించారు.

## అటల్ మోదీ సుపరిపాలన యాత్ర సభకు ర్యాలీగా వెళ్లిన గాజువాక భాజపా నాయకులు

గాజువాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త



విశాఖ బీచ్ రోడ్డు పార్క్ హోటల్ కూడలిలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు పరశురామరాజు ఆధ్వర్యంలో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర శనివారం కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం నుండి ఇంచార్జి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ విశాఖలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ఎంపి భరత్, కూటమి శాసనసభ్యులు మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర ముంత్రి బండి సంజయ్ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. అతిథులు మాట్లాడుతూ వాజపేయి సేవలను కొనియాడారని చెప్పారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు. గాజువాక నాయకులు గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు,బాటా శ్రీనివాసరావు, దామా సుబ్బారావు, బాస్కరనాయుడు, నాగేశ్వరరావు,రంగనాయకులు,తాతారావు,పేర్ల అప్పారావు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



విశాఖపట్నం డిసెంబర్ 20 ప్రభాతవార్త

గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పీ జీ కళాశాల (అటానమస్) 13వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గాయత్రి కళాశాల రుషికొండ క్యాంపస్ సెంట్రల్ ఆడిటోరియంలో జరిగిన ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (ఏపీఎస్సీహెచ్ఈ) చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ఒక విశిష్టమైన సంపద అని చెప్పారు. శరవేగంతో పురోగతి సాగిస్తున్న ఆధునిక సాంకేతిక విజ్ఞానం, కృత్రిమ మేధస్సు, ఏఐ క్వాంటమ్ కంప్యూటర్లులో మెలకువలను అంది పుచ్చుకొని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి తో విద్యార్థులు విద్యను అభ్యసించాలని, అలాంటి విద్య తోనే భవిష్యత్తులో ఉన్నతంగా రాణించగలరని అన్నారు. గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.యస్. బోస్ కళాశాల ప్రగతిని, విద్యాసంబంధ కార్యక్రమ వివరాలను సమగ్రంగా తమ నివేదికలో వివరించారు. ఈ సందర్భంగా డిగ్రీ కోర్సుల నుంచి 80 మంది, పీజీ కోర్సుల నుంచి 318మంది, ఇంజనీరింగ్ విద్య నుంచి 204 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేశారు. డిగ్రీ నుండి ఎనిమిది మందికి యంబీఏ నుండి ఒకరికి బంగారు పతకం అందజేశారు. అదే విధంగా యం.బి.ఏ నుండి ఆరుగురి పిహెచ్.డి డిగ్రీలను ప్రదానం చేయడం జరిగినది. జీవీపీ ఉపాధ్యక్షులు ఆచార్య డి. దక్షిణామూర్తి సభా అధ్యక్షత వహించిన కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ యాజమాన్య బృందం సభ్యులు, అధ్యాపక బృందం ప్రతినిధులు మూర్తి, ఆచార్య పి . సోమరాజు, డివియస్. కామేశ్వరరావు,. ఆచార్య పరగడ రాజ గణపతి, ఆచార్య పి.వి. శర్మ, ఆచార్య వి. యస్. ఆర్. కృష్ణ ప్రసాద్, ఆచార్య కె.యస్ బోస్, ఆచార్య యస్. రజని, ఆచార్య డి.సరిత, డి.గిరిధర్, ఆచార్య ఐ.యస్. పల్లవి, ఆచార్య పివి వినయ్, ఆచార్య కె.పి. పి. ఆర్. ఆర్. శాస్త్రి డి పద్మజ లతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## శ్రీమతి ఆంధ్రప్రదేశ్ 2025గా హేమలత రెడ్డి కిరీటం



విశాఖపట్నం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మిస్ మిసెస్ ఆంధ్రప్రదేశ్ 2025 పోటీలో హేమలత రెడ్డి శ్రీమతి ఆంధ్రప్రదేశ్ 2025 కిరీటాన్ని గెలుచుకున్నప్పుడు పట్టుదల, స్ఫూర్తిదాయకమైన వేడుకను చూసింది. నిష్ణాత నటి, నిర్మాత, యాంకర్ మరియు అంతర్జాతీయ పోటీ టైటిల్ హోల్డర్ అయిన హేమలత తన కమాండింగ్ స్టేజ్ ఉనికికి ఉత్తమ టాలెంట్ రౌండ్ అవార్డును కూడా గెలుచుకుంది. విశాఖపట్నంకు చెందిన హేమలత రెడ్డి భారతదేశానికి విశిష్ట ప్రాతినిధ్యం వహించారు.

## అంతర్జాతీయ వాకర్స్ సేవలు ప్రపంచానికే ఆదర్శనీయం!

### - నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ శంక భ్రత బాగ్చీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సామాజిక సేవాచైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న వాకర్స్ ప్రపంచానికే ఆదర్శనీయమని నగర పోలీస్ కమీషనర్ డా.శంకభ్రత బాగ్చి కొనియాడారు. సిరిపురంలోని ఉడా చిల్డ్రన్స్ ఎరీనా పార్క్‌లో శనివారం '34వ వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో ఆయన ముఖ్య అతిధిగా ప్రసంగిస్తూ దైనందిన జీవనంలో నడకను వ్యాయామంగా మార్చుకోవడం ద్వారా రక్త ప్రశరణలో వేగం పెరిగి గుండెకు సంబంధిత ప్రాణాంతక వ్యాధుల నుండీ ఉపశమనం లభిస్తుందన్నారు.

### సైబర్ క్రైమ్‌పై అవగాహన!

ఈ సదస్సులో డా.బాగ్చి "సైబర్ క్రైమ్" పై అవగాహన కల్పిస్తూ స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ ఒక్కరూ సైబర్ క్రైం బాధితులే నని, విదేశాలలో ఉద్యోగాలను ఇప్పిస్తామని చెప్పి, మన యువతకు డబ్బు ఆశచూపి వారిని ఈ బ్లాక్ మెయిల్ చేస్తూ దాదాపు మూడు వందల కోట్లు దోచేశారన్నారు. సైబర్ నేరగాళ్ల నుండీ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే భయ పడకుండా నేరుగా తననే సంప్రదించవచ్చునన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ డా.కమల్ బయిద్ ఆధ్వర్యంలో అధ్యక్షులు కె.ప్రభావతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పూర్వ అధ్యక్షులు ఎస్.పి. రవీంద్ర మాట్లాడుతూ ప్రతీ వాకర్ ఓ సైనికుడే నన్నారు. నడవండి - నడిపించండి నినాదంతో తన తండ్రి స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్ 1986 సం.లో విశాఖపట్నంలో స్థాపించిన 'వాకర్స్ ఇంటర్నేషనల్' నేడు దేశ, విదేశాలలో మూడు లక్షలకు పైగా సభ్యులతో, 1650 శాఖలుగా విస్తరించిడం ఆనందనీయమన్నారు. ఈ సదస్సులో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.ద్వారాకానాథ్, వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ మీడియా కన్వీనర్స్ నందూరి రామకృష్ణ, సి హెచ్. శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## 13వ వార్డులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



ఆరిలోవ డిసెంబర్ 20 ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు పరిధి లోగల ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద వార్డ్ కార్పొ రేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ ప్లాస్టిక్ నివారణ కొరకు ఏర్పాటు చేసిన కలజాత ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. తడి-పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త వేరు చేసి ఇంటికి వచ్చే క్లాప్ వెహికల్‌కు అందజేయాలని, ప్లాస్టిక్ కవర్లో బదులుగా గుడ్డ నారసంచులను వాడాలని ప్రజలను కోరారు. వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి, శానిటేషన్ మేస్త్రి కళ్యాణ్, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను పాల్గొన్నారు.

## హనుమంతువాక జంక్షన్‌లో ఆర్టీసీ బస్సును ఢీకొన్న స్కూల్ ఆటో

### తప్పిన పెను ప్రమాదం-ప్రమాదంలో స్వల్ప గాయాలతో చిన్నారులు

ఆరిలోవ, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఓ స్కూల్ ఆటో ఢీకొన్న ఘటన శనివారం ఉదయం హనుమంతువాక జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఓ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న చిన్నారులను రోజువారి లాగే ఆరిలోవ నుండి స్కూల్ కి ఆటోలో తీసుకు వెళుతున్న సమయంలో హనుమంతువాక బస్టాప్ వద్ద ఆగి ఉన్న 60సి నెంబర్ గల ఆర్టీసీ బస్సును స్కూల్ ఆటో ఢీకొంది. దీంతో ఒక్కసారిగా ఆటోలో ఉన్న స్కూల్ పిల్లలు ఆటోలో నుండి రోడ్డు పై పడిపోయారు. ప్రమాదం జరిగిన తీరును చూసి వాహనదారులు, పాదచారులు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తు చిన్నారులకు స్వల్ప గాయాలు అవడంతో అక్కడ వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం కారణంగా ట్రాఫిక్ జామ్ అవడంతో సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను సరి చేశారు. గాయపడిన చిన్నారులను దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు తీసుకువెళ్లి చికిత్స అందజేశారు.

## కోరమండల్ ఫెర్టిలైజర్స్ సౌజన్యంతో విద్యార్థులకు పుస్తకాలు కుర్చీలు పంపిణీ



గాజువాక,డిసెంబర్20,ప్రభాతవార్త

కోరమండల్ ఫెర్టిలైజర్స్ సంస్థ సౌజన్యంతో జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురం, గుల్లల పాలెం ఎలిమెంటరీ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు పుస్తకాలు,కుర్చీలు పంపిణీ చేసారు. శనివారం జరిగినఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వవిప్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి. గణబాబు పాల్గొని మాట్లాడుతూ విద్యతో ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చుని, శ్రద్ధతో విద్యనుఅభ్యసించి ఉన్నతశిఖరాలకు విద్యార్థులు చేరుకోని కన్నతల్లిదండ్రులకు దేశానికిపేరుతేవాలని అన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా కొరోమండల్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. అనంతరం రెండు సీఎం రిలీఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపించేశారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ యాజమాన్యం,పాఠశాల సిబ్బంది తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబుతో చలసాని గాంధీ మర్యాద పూర్వక కలయిక

విశాఖపట్నం, డిసెంబర్20,ప్రభాతవార్త



విశాఖపట్నం ఒకటవ నియోజకవర్గ (దక్షిణ) శాసనసభ సభ్యులుగా, విశాఖపట్నం లోక్ సభ సభ్యులుగా విశేష సేవలు అందించి, ప్రస్తుతం ఒడిస్సా రాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కంభంపాటి హరిబాబు గారిని శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. రైల్వే కార్మికుల సమస్యలు, వాల్తేర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులు ముఖ్యంగా దక్షిణ కోస్తా రైల్వే జోను పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయనకు శాలువతో సన్మానించి, పుష్ప గుచ్ఛం చలసాని గాంధీ అందజేశారు. గతంలో వివిధ హోదాల్లో డాక్టర్ హరిబాబు రైల్వే అంశాలపై చేసిన అపూర్వ కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి పోరాటం అనంతరం సాధించిన దక్షిణ కోస్తా రైల్వే కొత్త జోను కార్యకలాపాలు ఎన్డీయే కూటమి నేతృత్వంలో పరుగులు పెడుతున్న తీరును గాంధీ వివరించారు. ప్రస్తుత లోక్ సభ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తాజాగా రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ని కల్సి కొత్త జోను ప్రారంభానికి లాంఛనంగా జారీ కావల్సిన గెజిట్ నోటిఫికేషన్ కోసం మరోసారి అభ్యర్థించినట్టు తెలిపారు. డాక్టర్ హరిబాబు ఎంతో ఆత్మీయగా ప్రతిస్పందించారని గాంధీ సంతోషం వ్యక్తం చేశారు.



## మాజీ ప్రధాని స్వర్గీయ ఎబి వాజపాయి విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు

గాజువాక, డిసెంబర్ 20,ప్రభాతవార్త

అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర విశాఖపట్నం చేరుకున్న వేళ విశాఖ బీచ్ రోడ్డులో శనివారం బహిరంగ సభ జరిగింది. అనంతరం మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారి వాజ్ పాయి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాత గాజువాక మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు వినుకొండ పావని ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు,బాట శ్రీను అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## క్రైమ్ ఎస్ఐగా షరీఫ్ బాధ్యతలు స్వీకరణ

ఆనందపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త:



ఆనందపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్సైగా షేక్ షరీఫ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సత్యారావు విశాఖ సిసిఎస్‌కు బదిలీ కాబడ్డారు. నూతన ఎస్ఐ షరీఫ్ మాట్లాడుతూ నేరాలు నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. స్టేషన్ పరిధిలో గల అన్ని ప్రాంతాల్లో నిఘాపెట్టి తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని చెప్పారు.

# చెలి

## ఇలా చేయండి.



ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే.. పుస్తకాల్లో బొమ్మలు అంటించడం, ప్రాజెక్టులు వంటివి తప్పనిసరి. వీటికోసం గమ్ వాడక తప్పదు. చాలా సార్లు అవి గడ్డ కట్ట సమయానికి పనికి రాకపోవడం, పిల్లల చేతులకు అంటుకున్న చర్మం ఊడటం, అలర్జీలకు కారణమవ్వడం వంటివి గమనిస్తూనే ఉంటాం. ఇలాంటి తిప్పలు ఉండొద్దంటే.. ఇంట్లోనే ఈ జిగురును తయారు చేసుకుని చూడండి. ఒక చిన్నపాత్రలో టేబుల్ స్పూను పంచదార వేయాలి. దానిలో కొంచెం షాంపూ వేసి, పంచదార కరిగేదాకా గిలకొట్టండి. తరవాత స్పూను గోధుమపిండి చేర్చి, మరోసారి కలపండి. ఇది కాగితాలు, ఫొటోలు, ఛార్టులు వంటివి అంటించడంలో చక్కగా సాయపడుతుంది. చేతికి అంటినా సులువుగా పోతుంది. చర్మానికి హాని ఉండదు. ప్రయత్నించి చూడండి.

## నది వ్యర్థాలతో మ్యాట్‌ల తయారీ ..



నదుల ఒడ్డున ఎన్నో నాగరికతలు వికసించాయి. కానీ ప్రస్తుతం మన అజాగ్రత్త వల్ల అవి కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. ఇందుకు తమిళ నాడులోని తామిరభరణి నది కూడా మినహాయింపు కాదు. మానవ, గృహవ్యర్థాలు, పారిశ్రామిక మురుగుతో పాటు గుడికి వచ్చే భక్తులు పారేసే పాత దుస్తులతో ఇది ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ పరిస్థితిని ఓ ఎన్జీవో సహకారంతో స్థానిక మహిళలు మారుస్తున్నారు. ముఖ్యంగా పాత దుస్తులను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చుతూ ఉపాధి పొందుతున్నారు. పోతిగై కొండల్లో పుట్టి, కరైయార్ అటవీ ప్రాంతం గుండా ప్రవహించి పాపనాశం, శ్రీవైకుంఠం మీదుగా పున్నక్కాయల్‌లో సముద్రంలో కలుస్తుంది తామిరభరణి. ఈ నదీ తీరంలో ఉన్న ప్రసిద్ధ ఆలయాల్లో పాపనాశం ఒకటి. పాపాలు కడిగేసే ప్రదేశంగా ఇది పేరు పొందడంతో భక్తులు స్నానం చేసి పాత దుస్తుల్ని నదిలో వదిలేస్తారు. ముఖ్యంగా అమావాస్య వచ్చిందంటే చాలు.. ఆ రోజు ఆ నదిలో దుస్తులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. మొత్తం 128 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. నగరాల్లో సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు నదిలో కలవడం వల్ల అది కాలుష్యం అవుతోంది. ప్రజల ఆరోగ్యానికి నడుం బిగించాయి. ముఖ్యంగా ఓ ఎన్జీవో మహిళల నేతృత్వంలో దీన్ని శుభ్రపరచడంతో పాటు మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పించింది. వాటిని సేకరించి మ్యాట్‌లను తయారుచేస్తోంది. ముఖ్యంగా పాపనాశం శివాలయ పరిసరాల్లో అమావాస్య వచ్చేసరికి భక్తులు పితృదేవతలకు తిథులు నిర్వహిస్తుంటారు. స్నానం చేసి ఆ దుస్తుల్ని నదిలో విడుస్తుంటారు. దాంతో అవి పెద్ద ఎత్తున నదిలో పేరుకుంటున్నాయి. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి ఓ ఇనుప మెష్‌ని ఏర్పాటు చేశారు. తర్వాత నదిలో తేలే బట్టల్ని సేకరించి, శుభ్రం చేసి ఆరబెట్టి ఆ సంస్థను అప్పగిస్తారు. ఇవి నెలకు సుమారు పది టన్నుల వరకూ ఉంటాయి. వీటిల్లో కాటన్ చీరలు, ధోతీలు, లుంగీలు, స్కర్టులు మాత్రమే ఈ మ్యాట్‌లకోసం వాడతారు. పాలిస్టర్ డ్రెస్‌లను మెషీన్‌లో వేసి చిన్న చిన్న ముక్కలుగా చేసి రీసైక్లింగ్ కోసం పంపుతారు. ప్రస్తుతం ఈ పనిలో 15 మందిమహిళలు పనిచేసునతన్నారు. వారిలో ఒకరైన పద్మ గతంలో చేసిన ఉద్యోగం వల్ల పిల్లల్ని చూసుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు పిల్లలకోసం మధ్యలో ఇంటికి,స్కూలుకి వెళ్లే అవకాశం దొరుకుతోంది. ఇది నాకు సౌకర్యంగా ఉంది. దీనికి తోడు మా నదీ శుభ్రపడుతోంది. ఇంతకన్నా సంతోషం ఏముంటుంది అని అంటారు. ఇక్కడ నెలకు సగటున 5000లకు పైగానే మ్యాట్లను తయారు చేస్తారు. ఆర్థిక భరోసానీ అందుకుంటున్నారు. □



## తిరుప్పావై



### 6వ పాశురము



పుళ్ళుమ్ శిలుమ్బినగాణ్
పుళ్ళరైయిన్ కోయిలిల్
వెళ్ళై విళిశజ్గిన్ పేరరవమ్
కేట్టిలైయో?
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పేయ్
ములై నంజుండు
కళ్ళచ్చగడమ్ కలక్కళియ
క్కాలోచ్చి,
వెళ్ళత్తరవిల్ తుయిలమర్ద్ధ
విత్తినై,
ఉళ్ళత్తుక్కొండు మునివర్గళుమ్
యోగిగళుమ్,
మెళ్ళవెళున్ద అరియెన్ద పేరరవమ్
ఉళ్ళమ్పుకున్ద కుళిర్నైన్దేలో
రెమ్బావాయ్.

తెలతెలవారుతోంది. ఆహారము కొరకు కలకల రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందునుండి పెద్దనైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము అరగిం చినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో సుగ్గు చేసిన వాడు. జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవాడు, అటు వంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరి హరి యని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు..

ఫలం: "భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది"

## క్యారమెట్ క్యారమెట్ పుడ్డింగ్

**కావలసినవి:** చిక్కటి పాలు రెండు కప్పులు, కస్టర్డ్ పౌడర్ రెండు స్పూన్లు, పంచదార అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, యోగర్ట్ కప్పు,వెనీలా ఎసెన్స్ అర చెంచా



**తయారీ:** నాన్స్టిక్ పాన్‌లో పంచదార, కొన్ని నీళ్లు పోసి, మరిగించి క్యారమెల్ తయారు చేయాలి. బంగారు రంగులోకి మారాక.. మరో పాత్రలోకి తీసుకోవాలి. పాలు, యోగర్ట్, కస్టర్డ్ పౌడర్, వెనీలా ఎసెన్స్‌లను ఒకసారి గ్రైండ్ చేసి ముందు సిద్ధం చేసిన క్యారమెల్ ఉన్న పాత్రలో పోయాలి. దీన్ని సుమారుగా అరగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక మూడు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. అంతే నోరూరించే క్యామెట్ పుడ్డింగ్ రెడీ..

ఇంటి ముందు స్టార్స్.. ఇళ్లల్లో క్రిస్మస్ ట్రీ.. సందడే సందడి. ఎప్పట్లాగే శాంటాక్లాజ్ అనేక కానుకలు తెస్తున్నాడు. మీరూ మీ వాళ్లకోసం డోనట్స్, కేక్స్, కుకీస్ లాంటి వంటలతో పసందైన విందు చేసేందుకు సిద్ధమయ్యే ఉంటారు. ఈ పండుగ మరింత సంతోషాలు పంచాలంటే ఈ ప్రత్యేక రెసిపీలు ప్రయత్నించండి.

# క్రిస్మస్ స్నోఫ్లేక్స్

## బెబింకా.



**కావలసినవి:** మైందాపిండి- పావుకిలో,కోడిగుడ్లు-10 పంచాదా- అర కిలో, కొబ్బరి పాలు-గ్లాసు, జాజికాయ పొడి- చిటికెడు. నెయ్యి-పావు కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో మైదాపిండి కోడిగుడ్ల సొన, పంచదార, కొబ్బరి పాలు, జాజికాయ పొడి, చెంచా నెయ్యి వేసి బాగా కలపాలి. అవెన్‌లో పెట్టదగిన అడుగునకాస్త నెయ్యి రాయాలి. దాని మీద తయారు చేసుకున్న పిండిలో సంగం వేసి, సమంగా సర్ది,ర గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేదాకా బేక్ చేయాలి. మిగిలిన పిండిని కూడా ఇలాగే బేక్ చేయాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసి వడ్డించండి.రోలర్ లేదంటే ఫోర్క్, లేదా కొత్త దువ్వెన సాయంతో చేయొచ్చు. అన్నీ అయ్యాక కడాయిలో నూనె కాగనిచ్చి, బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరిపోతుంది.

## జింజర్‌బ్రెడ్ స్నోఫ్లేక్స్ ..



**కావలసినవి:** మైదాపిండి 2 కప్పులు, అల్లం ముద్ద ఒకటిన్నర చెంచా, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు అర చెంచా చొప్పున, నూనె తగినంత, పంచదార పొడి రెండున్నర కప్పులు, సోయా మిల్క్, బెల్లం పాకం పావు కప్పు చొప్పున, ఎగ్ రీప్లేసర్ టేబుల్ స్పూన్, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, పంచదార ఐదున్నర కప్పులు, ఫుడ్ కలర్ చిటికెడు **తయారీ:** ఒక పాత్రలో మైదాపిండి, అల్లం ముద్ద, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు, నూనె, పంచదార పొడి వేసి ఎలక్ట్రిక్ మిక్సర్తో మూడు నిమిషాలు బీట్ చేయాలి. సోయా మిల్క్ పోసి మరోసారి బీట్ చేయాలి. ఈ పిండిని రెండు భాగాలుగా చేసి.. పాలిథిన్ కవర్ చుట్టి మూడు గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. అవెన్ను 350 డిగ్రీ స్థాయి వరకూ ప్రీహీట్ చేయాలి. పిండిని కాస్త మందమైన రొట్టెల్లా వచ్చేట్టు.. చపాతీకర్రతో రోల్ చేయాలి. వాటిని కుకీ కటర్స్తో నచ్చిన ఆకృతుల్లోకి కట్ చేసి., బేకింగ్ షీట్ మీద అమర్చాలి. అలా అన్నీ సిద్ధమయ్యాక.. అవెన్లో బేక్ చేయాలి. ఫ్లేక్స్ సైజు, మందాలను బట్టి 8 నుంచి 12 నిమిషాలు పడుతుంది. ఇవి చల్లారేలోపు.. ఒక పాత్రలో ఎగ్ రీప్లేసర్ పొడి, కొన్ని నీళ్లు పోసి.. నాలుగు నిమిషాలు బీట్ చేయాలి. అందులో నిమ్మరసం, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్, పంచదార, ఫుడ్ కలర్ వేసి మెత్తగా అయ్యేదాకా కలపాలి. దీన్ని కోన్లో వేసి కుకీస్ మీద నచ్చిన డిజైన్లు వేయాలి.

## గ్వావా చీజ్



**కావలసినవి:** జామకాయలు కిలో, పంచదార అర కిలో, ఫుడ్ కలర్ చిటికెడు, నిమ్మరసం రెండు చెంచాలు, నెయ్యి మూడు చెంచాలు **తయారీ:** జామకాయలను కడిగి, తుడిచి నాలుగు భాగాలుగా కోయాలి. గింజలను తీసేసి, చిన్న ముక్కలుగా కోయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో ఈ ముక్కలు వేసి, కొన్ని నీళ్లు పోసి మూత పెట్టి ఉడికించాలి. మెత్తగా మగ్గిన తర్వాత రెండు చెంచాల నెయ్యి, పంచదార, నిమ్మరసం కలపాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉడికించి, దించాలి. ఒక ప్లేటులో మిగిలిన నెయ్యి రాసి జామకాయ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ముక్కలుగా కోసి గాలి చొరబడని పాత్రలో నిలవచేసుకోవాలి. ఈ గ్వావా చీజ్ డిజర్ట్ ఎంత రుచిగా ఉంటుందో, అంత ఆరోగ్యం కూడా.

**చెలిచిట్కా:**
ఈ కాలంలో అరచేతులకు కొబ్బరినూనెగాని, గ్లిజరిన్, రోజ్‌వాటర్, మిశ్రమంతో గాని మర్దనం చేయండి.

## రంగవల్లి



- గరిమెళ్ల పద్మావతి
విశాఖపట్నం





15 చుక్కలు, 5 వరుసలు, ఇటు అటు వదిలి 5 వరకు

ముగ్గులకుఆహ్వానం:

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు

---

# తెర

## 'మోగ్లీ' సక్సెస్ చేసిన అందరికీ థాంక్ యూ

యంగ్ హీరో రోషన్ కనకాల లేటెస్ట్ వైల్డ్ బ్లాక్ బస్టర్ 'మోగ్లీ 2025'. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. డిసెంబర్ 13న వరల్డ్ వైడ్ విడుదలై వైల్డ్ బ్లాక్ బస్టర్‌గా అలరిస్తూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయిదుర్గ తేజ్ చీఫ్ గెస్ట్‌గా విచ్చేసిన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. థాంక్ యూ మీట్‌లో హీరో సాయి దుర్గతేజ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మోగ్లీ లాంటి మంచి సినిమాని సపోర్ట్ చేసినందుకు థాంక్యూ. మోగ్లీ నాకు చాలా ఫేవరెట్.




చిన్నప్పుడు నుంచిఆ క్యారెక్టర్ చూస్తూ పెరిగా. ఈరోజు ఆ టైటిల్‌తో సినిమా రావడం అనేది చాలా ఆనందాన్ని ఇచ్చింది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాకు సినిమా అంటే ప్రాణం పిచ్చి. మీరందరూ కూడా ఈ సినిమాని ఆదరించారు. సపోర్ట్ చేశారు. ప్రతి ప్రేక్షక దేవుడికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. మా చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మీడియాకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మేము చిన్న సినిమాని తీసాం. కానీ ఆడియన్స్ చాలా పెద్ద సక్సెస్ ఇచ్చారు. డైరెక్టర్ హేమంత్ మధుకర్ మాట్లాడుతూ... ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్యూ. టీమ్ అందరికీ అభినందనలు.

## ప్రారంభమైన 'బొమ్మ హిట్'



చైల్డ్ ఆర్టిస్టుగా పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "బొమ్మ హిట్". ఈ చిత్రాన్ని అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1గా గుర్రాల సంధ్యారాణి నిర్మిస్తున్నారు. బొమ్మ హిట్ చిత్రంతో రాజేష్ గడ్డం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పూజా యడం హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ప్రారంభమైంది. అనంతరం మూవీ హైలైట్స్‌ను ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిత్ర బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలోహీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ ఇది హీరోగా నాకు రెండో సినిమా. ఫస్ట్ ఫిలిం వర్క్స్ జరుగుతున్నాయి. డైరెక్టర్ రాజేష్ గడ్డం మాట్లాడుతూ బొమ్మ హిట్ మూవీతో నేను దర్శకుడిగా టాలీవుడ్ లోకి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ సంధ్యారాణి గారు ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. నిర్మాత గుర్రాల సంధ్యారాణి మాట్లాడుతూ మా అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా బొమ్మహిట్ సినిమాను నిర్మిస్తున్నాం. దర్శకుడు రాజేష్ మంచి కథ చెప్పాడు. బలమైన ఈ కథను బాగా తెరకెక్కిస్తే తప్పకుండా హిట్ మూవీ అవుతుంది.

## మోదీ బయోపిక్ "మా వందే"



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ రోజు "మా వందే" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ రోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా "మా వందే సినిమాలో చూపించబోతున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్న ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాల తో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందుతోంది. "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయనున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## 'సన్ ఆఫ్' మూవీ టీజర్ లాంచ్



సాయి సింహాద్రి సైన్మా పతాకంపై నిర్మాత సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ... నిర్మించిన చిత్రం "S/O"(సన్ ఆఫ్). బత్తల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం టీజర్ ను శుక్రవారం విడుదల చేశారు.దర్శకుడు సతీష్ మాట్లాడుతూ... "ఈ చిత్రం వినోద్ కుమార్ గారికి కం బ్యాక్ అవుతుంది. కచ్చితంగా ఆయన ఆల్బమ్ లో ఓ 'మామ గారు' చిత్రం లాగా ఈ సినిమా కూడా ఉండిపోతుంది. నేను చెప్పిన ప్రతి సన్నివేశానికి ఆయన ఒప్పుకుని ఎంతో స్ట్రాంగ్ గా నటించారు. మా హీరో సాయి సింహాద్రి కూడా నన్ను నమ్మి అమెరికా నుంచి వచ్చి ఈ సినిమా చేశారు. ఆయనకోసం ఎంతో కష్టపడి ఈ సినిమా తీశాం. కొడుకు తండ్రి మీద ఎందుకు కేసు వేశాడు అనేది చాలా స్ట్రాంగ్ గా చూపించాం' అన్నారు హీరో సాయి సింహాద్రి మాట్లాడుతూ... "ఎప్పటి నుంచో ఇలాంటి కథను తెరమీద చూపించాలి అని వుంది. ఈ కథ రియల్ లైఫ్ లో నాకూ, మా నాన్నకు కనెక్ట్ అవుతుంది. ఈ సందర్భంగా సీనియర్ నటుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ... 'సన్ ఆఫ్' మూవీ ఒక రెగ్యులర్ ఫార్మాట్ సినిమా కాదు.. ఇది స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. రెగ్యులర్ లైఫ్ లో ఓ తండ్రి, కొడుకుల మధ్య సాగే స్టోరీ ఇది.

## ఘనంగా 'సోగ్గాడు' స్వర్ణోత్సవం



నటభూషణ్ శోభన్ బాబు కథా నాయకుడిగా రూపొందిన "సోగ్గాడు" చిత్రం 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో "సోగ్గాడు" సినిమా స్వర్ణోత్సవ కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్ లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్ లో ఘనంగా జరిగింది. పలువురు ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, హీరోయిన్స్, రచయితలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ రచయితగా నన్ను నేను నమ్ముకుని 1975లో చిత్ర పరిశ్రమకు వచ్చాను. ఆ ఏడాది "సోగ్గాడు" సినిమా రిలీజైంది. ఆ సినిమా తర్వాత శోభన్ బాబు గారు హీరోగా ఒక్కో మెట్టు పైకి అధిరోహిస్తూ వెళ్లారు. శోభన్ బాబు గారికి మహిళా అభిమానులు ఎక్కువ. నా భార్య కూడా ఆయనకు అభిమాని. శోభన్ బాబు గారు ఎన్నో చిత్రాల్లో తన విశిష్ట నటనతో ఆకట్టుకున్నారు. నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడుతూ శోభన్ బాబు గారు క్రమశిక్షణ కలిగిన హీరో. నిర్మాత ఎవరైనా బడ్జెట్ లోనే సినిమా పూర్తయ్యేలా చేసేవారు. సురేష్ ప్రొడక్షన్స్ అనే గొప్ప సంస్థను తీర్చిదిద్దారు. శోభన్‌బాబుగారి సినిమాల్లో పాడిన ప్రతి పాటా నా మదిలో ఇంకా మెదులుతూనే ఉన్నాయి. అన్నారు. నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ సోగ్గాడు సినిమా మా సురేష్ ప్రొడక్షన్స్ సంస్థకు ఎంతో కీలకమైన మూవీ. 1964లో మా సంస్థ స్థాపించిన తర్వాత కొన్ని మూవీస్ చేస్తూ వచ్చాం. 75లో మా సంస్థకు మళ్లీ మంచి కమ్ బ్యాక్ ఇచ్చిన సినిమా సోగ్గాడు. ఈ సినిమా శోభన్ బాబు గారి కోసవే రాశారా అనిపిస్తుంది. ఆయన తన క్యారెక్టర్‌లో ఎంతో సహజంగా నటించారు.

## 'ఈషా' మేకర్స్‌వీడియో విడుదల



డిసెంబర్ 25న ప్యూర్ ఫియర్ అండ్ ఎడ్జ్ఆఫ్‌దిసీట్ ఎక్స్‌పీరియెన్స్ లోడింగ్ ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది తెలిసిందే.. ఈ వీడియోను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన హారర్ థ్రిల్లర్ జానర్‌లో వార్నింగ్ పేరిట ఇలాంటి వీడియోను విడుదల చేయడం ఇదే తొలిసారి. ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది.

శ్రీకాకుళం వార్త



## బాలుడు వైద్య కోసం ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



సంతబొమ్మాళి, డిసెంబర్ 20,ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన తామాడ జ్యోతీశ్ వర్మ అనే నాలుగేళ్ల బాలుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడు తున్నారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు వాడరేవు కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లి బాలుడు దీన పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,72,875 నగదును వైద్య ఖర్చులు కోసం మంత్రి మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని బాలుడు వైద్య కోసం వినియోగించాలని కోరారు. బాలుడు తల్లీ శిరీషా, కుటుంబ సభ్యులు మంత్రి అచ్చేంనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. కోటబొమ్మాళిలో తెదేపా కార్యాలయంలో శనివారం చెక్కులను అందజేశారు. కూటమి నాయకులు లింగుడూ కుమార్, బత్సల బ్రహ్మానందం, గోపాల్, పాపారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పల్స్ పోలియో చుక్కలు !!!

### మండలంలో 4230 మంది చిన్నారులకు వేయనున్న పోలియో చుక్కలు

సంతబొబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలో ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్ర మంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్స రాలలోపు 4230 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.నందిని ఆధ్వర్యంలో 805, బోరు భద్ర వైద్యాధికారి డా.చిరంజీవినాయుడు ఆధ్వర్యంలో 1023, దండుగోపాలపురం వైద్యాధికారి డా.ఎం.విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో 897, నౌపడ పిహెచ్సి వైద్యాధికారిణి డా.పరిమళ ఆధ్వర్యంలో 1505 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. అందుకు ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వైద్యాధికారులు కోరుతున్నారు. దీనిపై ఆయా పిహెచ్సి పరిధిలో గల గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించడం వైద్య సిబ్బంది ఆశలకు పోలియో చుక్కలు వేసే ప్రక్రియపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ముందుగానే నిర్వహించారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



సంతబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలో ఉమిలాడ గ్రామానికి చెందిన కొయిరి అర్జున్ అనా రోగ్యంతో బాధపడడంతోరూ. 41500 వేలు ఆర్థిక సహాయాన్ని ఉమిలాడ సీమేన్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉమిలాడ సీమేన్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు బుక్స్, పెన్ సెట్స్, స్కెచ్ పెన్స్, డ్రాయింగ్ బుక్స్ అందజేశారు. సీమేన్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బోరుభద్ర వైద్యాధికారిగా చిరంజీవి నాయుడు



సంతబొమ్మాళి, డిసెంబర్ 20,ప్రభాతవార్త

మండలంలోని బోరుభద్ర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గా డా.టి.చిరంజీవి నాయుడు శనివారం పదవి బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి డా.అవని పదోన్నతిపై జిల్లా ఆరోగ్యశ్రీ డైరెక్టర్ గా పదోన్నతిపై వెళ్లిపోయారు. దీంతో ఇక్కడ ఖాళీ అయింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.అనిత ఆదేశాలు మేరకు జాయిన్ అయినట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తామన్నారు.

## జిఎంఆర్ఐటిలో ఘనంగా ముగిసిన కృత్రిమ మేధస్సు ప్రభావంపై ప్రీ-సమ్మిట్



శ్రీకాకుళం, డిసెంబర్ 20,ప్రభాతవార్త

వికసిత్ భారత్ 2047 దిశగా దేశాన్ని ముందుకు నడిపించాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢ సంకల్పానికి అనుగుణంగా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి సౌజన్యంతో జిఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాజాంలో ఈ నెల 20వ తేదీ శనివారం నిర్వహించినకృత్రిమ మేధస్సు ప్రభావం"పై ప్రీ-సమ్మిట్ ఘనంగా ముగిసింది. బోధన-అభ్యాస ప్రక్రియ, పాఠ్యబోధనా విధానంపై కృత్రిమ మేధస్సు ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన ఈ ప్రీ-సమ్మిట్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ వి.వల్లీ కుమారి, వైజాగ్ ప్రొఫైల్స్, ఛైర్మన్ డా.ఈ. శంకరరావులు ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. ప్రొఫెసర్ వి.వల్లీ కుమారి మాట్లాడుతూ అనేది ఉపకారక సాంకేతికత మాత్రమే తప్ప, ఉపాధ్యాయులను భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ సెషన్లో వక్తలతో పాటు కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.కూన రాంజీ పాల్గొని విలువైన అభిప్రాయాలను పంచు కున్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 700 మంది ఉపాధ్యాయులు, అధ్యాప కులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. డైరెక్టర్ ఎడ్యుకేషన్ డా.జె.గిరీష్, ప్రిన్సి పాల్ డా.సి.ఎల్.వి.ఆర్. ఎస్.వి.ప్రసాద్‌లు కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించారు. అసోసియేట్ డీన్ డా.ఎం.వి. నాగేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేయగా, డా.కె.రవీంద్రనాథ్ వందన సమర్పణ చేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, డిసెంబర్ 20,ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలంలోని తోటాడ, అక్కివరం పంచాయతీల పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ. 3.86 కోట్లతో రహదారులు, కాలువలు, నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కివరం గ్రామంలో గ్రామీణ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, టీడీపీ నాయకులు బుడుమూరు సీతారాం, కోట శ్రీను, హనుమంతు బాలకృష్ణ, బెండి రామ్మోహన్రావు, కూన అమ్మాజీ, తాండ్ర హరి, తోటాడ సర్పంచ్ బి శ్రీనివాసరావు, అక్కివరం సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలారావు, దువ్వాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భ కోసం వ్యాధులపై జగన్నాధవలసలో ఉచిత పశు వైద్య శిబిరం



వంగర, డిసెంబర్ 20,ప్రభాతవార్త

డిఎల్‌డిఏ శ్రీకాకుళం డా.రాధాకుమారి ఆధ్వర్యంలో శనివారం మద్దువలస గ్రామపంచాయతీ జగన్నాథ వలసగ్రామంలో శనివారం గర్భకోస వ్యాధులపై ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 81 పశు గర్భ కోస వ్యాధులను తనిఖీ చేశారు. ఈ శిబిరంలో పశువులకు అవసరమైనటు వంటి మినరల్ మిక్చర్. లీవరుటానిక్ నాలు మందులు. వంటివి ఈ పశు వైద్య శిబిరంలో ఉచితంగా పంపిణీ చేశారు. డా.రాధాకుమారి రైతులతో మాట్లాడుతూ రైతులు పశువులకు ఆడ దూడ పుట్టేందుకు ప్రతి ఒక్క రైతు ఆడదూడల అభివృద్ధికి సహకరించి ఆడదూడలను అభివృద్ధి పరచాలని ఆడదూడలు అభివృద్ధి చెందుతే. రైతులకు ఎంతో ఉపయోగమని ఆమె అన్నారు. డా.అనిల్. డా.వి.రాము. బి. గోపాల్ ఎల్ హెచ్ ఎ.ఏహెచ్ఏలు సిహెచ్ స్వాతి చక్రధర్ భాగ్యరాజు నరసింహులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



వంగర, డిసెంబర్ 20,ప్రభాతవార్త

వంగర మండలం ఎం.సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాజాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఎమ్మెస్సార్ పురం ఐసీడీఎస్ సూపర్వైజర్ మేరీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వంగర ఎంపీడీవో రాజారావు మాట్లాడుత బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలకు ప్రోత్స హించకూడదని ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని బాల్య వివాహాలతో ఆరోగ్య, సామాజిక, సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్య వివాహాలు జరిపినట్లైతే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, ప్రసాద్, స్కూల్ హెచ్ఎం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ హాస్పిటల్ ఉదారత..... ఆర్టీసీ బస్సులకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పంపిణీ



వీరఘట్టం, డిసెంబర్ 20,ప్రభాతవార్త

వైద్య రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంత రించుకొని, ఎంతో పేరుగాంచిన పాల కొండలోని శ్రీ విజయ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవ రంగంలో కూడా ఒక అడుగు ముందుకు వేసి మేమున్నామంటూ అభయమిస్తున్నారు. ఆసుపత్రి ఎండి దూబ పద్మావతి తాజాగా శనివారం పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 100 ఉచిత ఫస్ట్ ఎయిడ్ బాక్సులను పంపిణి చేసి తమ ఉదారతను చాటుకున్నారు. వీటిని ఆర్టీసీ డిపో మేనేజర్ పట్నాల వెంకటేశ్వరరావు, సీఎంఈ కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ బి.రమేష్ బిఎస్ఎన్ మూర్తి సమక్షంలో వీటిని అందజేశారు. శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి ఆరోగ్యశ్రీ మేనేజర్ రాంబాబు ఆర్టీసీ డిపోకి సంబంధించి 100 బస్సులు నడుపుతున్నడంతో 100 ఫస్ట్ ఎయిడ్ బాక్సులను వారు అందజేశారు. స్థానిక విలేకరుల సమావేశంలో దూబ పద్మావతి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణ కులు ప్రయాణించడం ఎంత సురక్షి తమో అలాగే ప్రయాణించేటప్పుడు మధ్యలో ఏమైనా అనారోగ్య సమస్యలు వచ్చిన వారికి మొదట ప్రాధాన్యత ప్రథమ చికిత్స అందించడం వలన కొంత మేలు జరుగుతుందన్న ఆలోచనతో తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ప్రజలు అనారోగ్యానికి గురైనా అలాగే దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయినా, ఎటువంటి శస్త్ర చికిత్సలు అవసరమైనా వీరికి ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందనిఅన్నారు. వీటిని ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు సిబ్బంది శ్రీ విజయ హాస్పిటల్ అడ్మిన్ డా.ఎం.అనుపమ డా.వెళాంగిణి డా.రత్నం వైద్య సిబ్బంది పిఆర్ఓ రవి

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు



వీరఘట్టం డిసెంబరు 20 ప్రభాతవార్త

బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.విజయ్ కుమార్ హెచ్చరించారు శనివారం చైల్డ్ లేబర్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలో ఆయనతోపాటు ఒక బృందం షాపులకు వెళ్లి నిశితంగా పరిశీ లించారు. 18సం.ల లోపు వయసు కలవారిని పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరమని అటు వంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు షాపుల్లో గాని ఇతర వాణిజ్య సముదాయాల్లో గాని ఎక్కడైనా అటువంటి బాల బాలికలను పనిలో పెట్టుకోవద్దని ఆయన షాప్ యజమానులకు సూచిం చారు. ఈయనతో పాటు శక్తి టీం జి.ఝాన్సీ భాయ్, స్థానిక హెడ్ కానిస్టేబుల్ వి.కృష్ణము నాయుడు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆర్.హరికృష్ణ, అప్ ఓల్డ్ ఎన్జీవో విభాగం ఎన్.నిరుపమ ఉన్నారు.

## వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సిందే

వీరఘట్టం డిసెంబరు 20 ప్రభాతవార్త



పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను ప్రతి పాఠశాలలోనూ ఖచ్చితంగా అమలు చేయవలసిందే నని మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు అన్నారు. శని వారం మండలంలోని కత్తుల కవిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవ తరగతిలో అందరూ విద్యార్థులు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించి తీరాలని ఆయన అన్నారు ఎఫ్ఎల్ఎన్ 75 రోజులు ప్రోగ్రామ్‌లో భాగంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు అందరూ విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ తో పాటు గణితంలో చదవటం, రాయటం, అలాగే గణితంలో బేసిక్స్ బాగా చేయగలిగేలా ఉండాలని అన్నారు. కలెక్టర్ నూతనంగా అమలు చేసిన ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో తప్పకుండా అమలు చేయాలన్నారు. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా ఉండి మంచి వాతావరణంలో విద్యా నైపు ణ్యాలతో అభ్యశించాలని అన్నారు.ఇందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలనీ ఎంఈఓ అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట



కోటబొమ్మాళి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఎన్టీఆర్ భవన్ వద్ద శనివారం ముఖ్య మంత్రి సహానిధి చెక్కుల పంపిణీలో భాగంగా 37 మంది లబ్ధిదారులకు రూ.25,44,580 లక్షల విలువైన చెక్కుల ను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరు వాత టెక్కలి నియోజకవర్గస్థాయిలో 237 మంది ముఖ్య మంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా 194 మందికి 2 కోట్లు, 26 లక్షలు మంజూరు ప్రభుత్వం మంజూరు చేసిందని, లబ్ధిదారులక పంపిణీ చేయడం జరగిందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. పేదవాడి ఆరో గ్యం ప్రభుత్వ బాధ్యత అనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ఎవరికీ వైద్యం కోసం చేయి చాచే పరిస్థితి రానివ్వబోమని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జనవరి నుంచి పేదలకు రూ.25 లక్షలవరకూ వైద్య భీమ సౌకర్యాన్ని కల్పించనున్నామని తెలిపారు.

## పాఠశాలను ముస్తాబుగా మారుస్తాం..



కంచిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల సంయుక్తంగా పాఠశాల ను ముస్తాబు చేస్తూ చిన్నారులను చూడముచ్చటగా చేసేం దుకు ప్రధానోపాధ్యాయులు హితవు పలికారు. ప్రధానో పాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు బల్ల కాంతారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లలకు రోజు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటుగా మార్చాలి నిరంతరం పాఠశాలకు వచ్చేలా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సదుపాయాలను ఇందుమూలంగా తెలియజేశారు. క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నాయ కత్వ లక్షణాలు పెంపొందించాలి. మూడవ శనివారం స్వస్థాంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాలని ముస్తాబు పరిచారు. సెక్రెటరీ చంద్రశేఖర్ కాంతారావు చలపతి రోజా రాణి నిరంజన్ కడంగా సోమేశ్వరరావు గణేష్ ఎంవి రమణమూర్తి ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన పాఠశాల సముదాయం



కంచిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కంచిలి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగినది హిందీ భాష విభాగానికి చెందిన ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం బోధన పరికరాల తయారీ ఉపయోగాలను ఎంఈఓ 1 2 శివరాం ప్రసాద్ చిట్టిబాబులు పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రయోగాత్మక పాఠాలు బోధించాలి. విద్యార్థికి సులభరీతిలో మార్కులు వచ్చే విధంగా మీరు ప్రయత్నాలు చేసి మెలుకువలు నేర్పించాలని ఇందుమూలంగా కోరారు. హిందీ భాషా విభాగానికి సంబంధించిన ఉపాధ్యాయులు వ్యాసరచనను లేఖలను సులభరీతిలో వ్రాసే విధంగా వారి వారి అభిప్రాయాలను తెలిపారు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు హిందీపై ఎక్కువ దృష్టి సారించాలని తద్వారా ఎనిమిది తొమ్మిది పదిలో మంచి మార్కులు వస్తాయని అన్నారు కార్యక్రమంలో వెంకట్రావు నిరంజన్ ఘనంగా మూర్తి కృష్ణారావు రమణ త్రిలోచన్ హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు



కంచిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కంచిలి జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలక్షి ్మ కృష్ణారావు శ్రీకాకుళం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటూ మండలం ఉన్న పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు అందించారు. కంచిలి హైస్కూల్‌లో విద్యార్థులు భోజనం కోసం వంటగది మంజూరు, ఉపాధ్యాయులు కోసం వాష్ రూమ్స్, మంచి నీరు బోరు, ఖాళీ ప్రదేశలో పిచ్చి మొక్కలు శుభం చేసి, గ్రావెల్, పోసి గ్రౌండ్‌గా తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేసరిపడ, బెల్లుపడ పంచయతీల ఏకగ్రీవం నిధులు విడుదల కోసం విజ్ఞప్తి చేశారు. మండలంలో ఉన్న గిరిజన గ్రామాలు అయిన నౌగడ, కుమ్మరినౌగం పంచాయతీలలో ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయలేదు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు పాడించిన ధాన్యాన్ని కొనుగోలు విషయంలో, దోపడిని అరికట్టి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న ఐటీడీఏ ఉద్యోగులు



సీతంపేట డిసెంబర్20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో పరిసరాలు పరిశుభ్రం చేసి ప్రతిజ్ఞ చేశారు. తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని ఇతరులు కూడా పాటించాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి. సీతంపేట ఎస్సై వై.అమ్మన్నరావు. డిడి అన్నదొర. సునీల్. జి సి డి ఓ రాములమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముస్తాబు కార్యక్రమం



పాతపట్నం, డిసెంబర్20 ప్రభాతవార్త

కమీషనర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ టి హేమ సుందరరావు శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా ప్రతిరోజు కళాశాలకు వచ్చేటప్పుడు చక్కగా తయారై రావాలని, కళాశాలలో కూడా శానిటరీ వస్తువులను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అద్దం, దువ్వెన, పౌడర్, సబ్బు నెయిల్ కట్టర్, శానిటైజర్ మొదలగు వస్తువులను అందుబాటులో ఉంచారు.



ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ పలాస బ్రాంచ్ ఆధ్వర్యంలో ట్రాక్ మెయింటైనర్స్ సమస్యలపై స్పందిస్తూ ఈ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.



సంత నుండి అర్జునపురం గ్రామం మీధుగా రేఖాదేవిపురం గ్రామం వరకు ఒక కోటి 90 లక్షలు గ్రాంట్‌తో శరవేగంగా జరుగు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే విప్ డాక్టర్ బెందాళం అశోక్ బాబు

## లాడ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి?

సీతంపేట డిసెంబర్20 ప్రభాతవార్త

సీతంపేట మండలంలోని లాడ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఐదు గ్రామాలకు చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఆ మేరకు అధికారులకు వినతి పత్రం అందజేశారు. కొత్తగా లాడ పంచాయతీని ఏర్పాటు చేసినట్లయితే తమకు ఎంతగానో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు. లాడ పరిధిలో పాండ్రగూడ. గొయ్యి పాండ్ర. పాండ్ర బాపన్న గుడా. పాండ్ర ఇ ప్పమానుగూడ. పాండ్ర మల్లయ్య గూడా 7 గిరిజన గ్రామాలు లో 251 గిరిజన కుటుంబాలు 1270 గిరిజన జనాభా 14 గ్రామ ల పరిధిలో కలరు ఈ గ్రామాల పరిధిలో 724 ఓటర్లు ఉన్నారని లాడను కొత్తగా పంచాయతీని ఏర్పాటు చేసినట్లయితే పాలనా సౌలభ్యం ఉంటుందని గిరిజనులు కోరుతున్నారు. ఈనెల 22 తేదీలోపు కొత్త పంచాయతీ జాబితా అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే స్పష్టం చేశారు.

## పాతపట్నం సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జి

పాతపట్నం, డిసెంబర్20 ప్రభాతవార్త



పాతపట్నంలోని సబ్ జైలును శనివారం జిల్లా 3వ అదనపు న్యాయమూర్తి వివేక్ ఆనంద్ మరియు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ సెక్రెటరీ కె హరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలులోని ఖైదీలను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న న్యాయ సహాయం గురించి ఆరా తీశారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందుతుందో లేదో ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలుకు సంబంధించిన అడ్మిషన్ రిజిస్టర్లు, ఇతర ముఖ్యమైన రికార్డులను తనిఖీ చేశారు. జైలు నిబంధనల అమలుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పలు సూచనలు చేశారు.

## అన్నా క్యాంటీన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, డిసెంబర్20 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న అన్నా క్యాంటీన్ పనులను శనివారం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పరిశీలించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో కలిసి వెళ్లి పనుల పురోగతిని మరియు క్యాంటీన్‌లోని సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నాణ్యమైన భోజనం అతి తక్కువ ధరకే పరిశు భ్రమైన భోజనాన్ని సామాన్యులకు చేరువ చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. క్యాంటీన్ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని సూచించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, శాసనపురి మధుబాబు, అక్కంధ్ర సన్యాసిరావు, మద్దు రామారావు, రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించండి ..వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి కొర్ల శిరీష

వీరఘట్టం డిసెంబరు 20 ప్రభాతవార్త



ఈనెల 21వ తేదీన వైకాపా పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కొర్ల శిరీష పిలుపునిచ్చారు ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలను పరిష్కరించి, ప్రజామనిషిగా నిలిచి గొప్ప పరిపాలనా దక్షుడిగా పేరుగాంచిన మహానేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చిరస్థాయిగా నిలిచిపోవాలని అమే అన్నారు ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి సేవా కార్యక్రమాలను నిర్వహించి జగనన్న పై ఉన్న నమ్మకాన్ని, అభిమానాన్ని ఈ విధంగా నిరూపించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్రంలో జగనన్న జన్మదిన వేడుకలు ఒక సంబరంలో జరగాలని ఇందులో అందరూ పాలుపంచుకోవాలని శిరీష పిలుపునిచ్చారు.

## కేజీబీవీలో వినియోగదారుల అవగాహన..

హిరమండలం, డిసెంబరు 20 ప్రభాతవార్త

వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా శనివారం హిరమండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో వినియోగదారుల అవగాహన కార్యక్రమంను తహసీల్దార్ ఎన్ని జోగారావు, వినియోగదారుల జిల్లా సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్‌లు నిర్వహించారు. తహసీల్దార్ జోగారావు, సురేష్‌లు మాట్లాడు చూ విద్యార్థుల్లారా ఏ వస్తువును కొనినా వస్తువులు నాణ్యత తూకం సరిగ్గా ఉన్నది లేనిది చూసుకోవాలని కాలపరిమితి తూకం సరిగ్గా ఉన్నది లేనిది చూసుకొని కొనుగోలు చేయాలని ఎప్పుడు వస్తువులు ను కొనేటప్పుడు వినియోగదారుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణ వేణి ఉపాధ్యాయుని లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హరిపురం బ్రాంచ్ (15307), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532243.

సంక్షిప్త డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: 1. మెస్సర్స్ చందేశ్వరి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : దున్న హరికృష్ణ, తండ్రి : లేటు దున్న రాజారావు, 1/89, రట్టి రోడ్డు, హరిపురం బ్రాంచ్, మందస మండలం, శ్రీకాకుళం - 532243. 2. దున్న హరికృష్ణ, తండ్రి : లేటు దున్న రాజారావు, మెస్సర్స్ చందేశ్వరి ఎంటర్‌ప్రైజెస్ యొక్క ప్రొప్రయిటర్, డోర్ నెం.2-23, బిడిమి గ్రామం, దున్నవూరు పంచాయితీ, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా. హామీదారులు: 1. మచ్చా నిర్మల, భర్త: మచ్చా కొండలరావు, వీరభద్ర గ్రామం, రంగోయి పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా. 2. మచ్చా కొండలరావు, తండ్రి: కృష్ణారావు, వీరభద్ర గ్రామం, రంగోయి పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: CC - 32921575895

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.20.09.2025 నాటికి రూ.9,83,977/- (అక్షరాల తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) తేది:21-09-2025 నుండి + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలైనవి.

(IV) డిమాండ్ నోటీసు తేది : 24-09-2025. ఎన్‌పిఏ తేది: 31-05-2025.

V) ఆస్తి వివరములు: పార్ట్-1: మెస్సర్స్ చందేశ్వరి ఎంటర్‌ప్రైజెస్‌లోని స్టాక్స్‌తో కూడిన యావత్తు చరాస్తులు. పార్ట్-2 : 1) శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, దున్నవూరు పంచాయితీ, బిడిమి గ్రామం వద్ద సమీప డోర్ నెం.2-23, ఎస్.నెం.32/6 లోని 133.33 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనంతో గల యావత్తు ఆస్తి శ్రీ దున్న హరికృష్ణ, తండ్రి : లేటు రాజారావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.532/2012, తేది. 27.06.2012 ప్రకారం). హద్దులు: తూర్పు : తెప్పల మాధవరావు గారి స్లాబ్ ఇల్లు, దక్షిణం : రాజమార్గం, పడమర : జుట్టు పల్లభ నారాయణ గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: జుట్టు కూర్మారావు గారి గార్డెన్.
2) శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, బలిగం పంచాయితీ, వీరభద్ర గ్రామం వద్ద ఎస్.నెం. 43/1 లోని 113.33 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి మచ్చా నిర్మల, భర్త : మచ్చా కోదండరావు, తండ్రి : కృష్ణారావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.422/2012, తేది. 23.05.2012 ప్రకారం). హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : బాలసరస్వతీ దయానిధి భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం: కె. మోహనరావు గారి భూమి.
3) శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, బలిగం పంచాయితీ, వీరభద్ర గ్రామం వద్ద ఎస్.నెం. 43/1 లోని 100 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి మచ్చా నిర్మల, భర్త : మచ్చా కోదండరావు, తండ్రి : కృష్ణారావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.421/2012, తేది. 23.05.2012 ప్రకారం). హద్దులు: తూర్పు : వాటర్ ఫాల్, దక్షిణం: బాలసరస్వతీ దయానిధి భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం: మచ్చా నిర్మల గారి భూమి.
4) శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, బలిగం పంచాయితీ, వీరభద్ర గ్రామం వద్ద పట్టా నెం.87, ఎస్.నెం. 25/11 లోని 165 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీ మచ్చా కోదండరావు, తండ్రి : కృష్ణారావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.505/2012, తేది.19.06.2012 ప్రకారం). హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం: దాసరి వెంకటరావు గారి స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం: దాసరి వెంకటరావు గారి స్థలం.

పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హరిపురం బ్రాంచ్ (15307), శ్రీకాకుళం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున/ తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఇప్పటి నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హరిపురం బ్రాంచ్, శ్రీకాకుళం

తేది : 24-09-2025
ప్రదేశం : హరిపురం



## రైల్వే వంతెన నిర్మించి తమ ఇళ్ళు కూల్చొద్దు

### ఎమ్మెల్యే కిమిడికి కొండలక్ష్మీపురం ప్రజానీకం వేడుకోలు

గరివిడి డిసెంబర్,20 ప్రభాతవార్త

తమ గ్రామ రైల్వే క్రాసింగ్ వద్ద నిర్మించతలపెట్టిన వంతెన నిర్మాణం వలన తాము నివశిస్తున్న ఇళ్ళు ,గుడులు,సామాజిక భవనాలు, ఆలయ నిర్మాణ స్థలం కోల్పోవలసి వస్తుందని, వంతెన నిర్మాణ ప్రదేశంలో మార్పు చేయాలని కోరుతూ చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావుకి ఆ గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామ రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే శాఖ ఇటీవల బ్రిడ్జి నిర్మాణానికి గాను సర్వే చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు.నిర్మాణం చేపట్టడంతో గ్రామంలో కొన్ని ఇళ్ళు, ఇతర స్థలాలు, కొన్ని ఆలయాలు కూల్చి వేయాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తమ ఆస్తులు కాపాడాలని, వేరే మార్గంలో వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతూ ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించారు. అలాగే గరివిడి తహసీల్దార్ చింత బంగార్రాజుకి గ్రామస్తులు వినతిపత్రం అందించి తమకు న్యాయంచేయాలని వారు కోరారు.

## పేదలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం :డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ

శృంగవరపుకోట,డిసెంబర్20,ప్రభాతవార్త..



పేదలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విజయనగరం ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ తెలిపారు.ఎస్.కోట శ్రీనివాస కాలనీకు చెందిన ఆదారి లక్ష్మీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె వెన్నముకకు తీవ్రంగా గాయమవడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది.ఈవిషయం తెలుసుకున్న చైర్మన్ గొంపక్రిష్ణ విశాఖ ఎంపీ భరత్ దృష్టికి తీసుకెళ్ళి వారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 67,000వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా బాధితరాలు వైద్య సహాయం నిమిత్తం వారి కుటుంభ సభ్యులకు ఎంపీ భరత్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

## స్నేహ కళా సాహితి అభివృద్ధికి కృషి చేస్తా : మాజీ జడ్పీటీసీ కోటేశ్వరరావు

కురుపాం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



స్నేహ కళా సాహితి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కళా సాహితీ సభ్యులు మాజీ జడ్పి టీసి అందవరపు కోటేశ్వరరావు అన్నారు. శనివారం సభ్యుల సమావేశం ప్రతేకంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇకపై సాహితీ సమావేశా లు విరివిగా నిర్వహించాలని కోరారు అలాగే సభ్యులు కోసం 30 కుర్చీలను, భవానికి అవసరమైన ఫ్యాన్, విద్యుత్ సామాగ్రి విరాళంగా ఇచ్చారు. కురుపాం ఉపసర్పంచ్ ఆదిల్ భవనానికి అవసరమైన పెయింటింగ్ లు విరాళం గా అందించారు. గోవింద కృష్ణా రావు, జామి దేవి ప్రసాద్, ఆకుల జగదీశ్వరరావు. బి. ఎల్. ప్రకాష్, జి. వెంకటరావు, జి. నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ధన్యవాదాలు : జిల్లా సర్పంచ్ల సంఘం

రామభద్రపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ల సంఘం, పంచాయతీ రాజ్ ఛాంబర్ వినతి మేరకు రాష్ట ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 15వ అర్థక సంఘం నిధులు 1026 కోట్ల రూపాయలను పంచాయతీలకు, మండల జిల్లా పరిషత్ లకు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవణ్ కళ్యాణ్ లకు మూడున్నర కోట్ల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నామని విజయనగరం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు,మిర్తివలస సర్పంచ్ మజ్జి రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు.



## బీసీ సెల్ అధ్యక్షునిగా బెల్లాన..

చీపురుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షునిగా చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామానికి చెందిన బెల్లాన త్రినాధరావు నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు త్రినాధరావుకు చేరాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలకు గతంలో చీపురుపల్లి నియోజకవర్గం అధ్యక్షునిగా త్రినాధరావు సేవలు అందించారు. బెల్లాన త్రినాథ్ తాజాగా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మాకు న్యాయం చేయండి.. మా సమస్యలు పరిష్కారించండి.. నిర్వాసితులు వినతి..

శృంగవరపుకోట,డిసెంబర్20, ప్రభాతవార్త



ఎమ్మెల్యే లలితకుమారి మీరైనా మామొర ఆలకించండి మాకు న్యాయం చేయాలని కోరుతూ జిందాల్ నిర్వాసితులు విన్నవించుకుంటున్నారు. శనివారం మండలంలోని బొడ్డవర లో చేపడుతున్న నిరాహారదీక్ష కార్యక్రమంలో జిందాల్ నిర్వాసితులు మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత 18ఏళ్ల క్రితం భూమిలిచ్చామని అప్పుడు ఎన్నో హామీలు ఇచ్చారని అయినా ఇప్పటికీ జిందాల్ యాజమాన్యం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. పరిశ్రమ కోసం భూములు లాక్కుని జిందాల్ సంస్థ మమ్మల్ని నట్టేట ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయం అంతా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికు తెలుసునని ఇక్కడ జరుగుతున్న పరిణామాలన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేసేలా గట్టిగా నమ్ముతున్నామని రైతులు తెలిపారు.

## క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టు..

### 'ముస్తాబు'తో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం. ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వల్లనే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం చీపురుపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారు కేవలం చదువులోనే కాదు, క్రమశిక్షణ వ్యక్తిగత పరిశుభ్రతలోనూ ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ముస్తాబు' కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమం అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై, వారికి ఆరోగ్యం మరియు శుభ్రత పట్ల అవగాహన కల్పించారు. స్వయంగా ఎమ్మెల్యే కళావెంకటరావు విద్యార్థుల దగ్గరకు వెళ్లి, వారి గోళ్లు, జుట్టు మరియు దుస్తుల శుభ్రతను పరిశీలించి, తగు సూచనలు చేశారు. డీడీఓ హేమ సుందర్, తాసిల్దార్ డి ధర్మరాజు, ఎండీఓ సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు, కే త్రిమూర్తుల రాజు, ముల్లు రమణ,జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, కోట్ల కృష్ణ, మహిళా ప్రతినిధులు పప్పు సోనియా, హారతి సాహూ, కళాశాల ప్రిన్సిపాల్ ఏ రాణి శ్రీ, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవన నిర్మాణం పరిశీలన..

చీపురుపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలోని లావేర్లోట్ నిర్మాణంలో గల చీపురుపల్లి మెజిస్ట్రేట్ కోర్టు నిర్మాణపు పనులను శనివారం విజయనగరం జిల్లా జడ్జి భవిత గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు, చీపురుపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) న్యాయవాది నాగ భూషణరావు, చీపురుపల్లి ఎస్పై ఎల్ దామోదర్ రావు,పట్టణ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

చీపురుపల్లి డిసెంబర్ 20 ప్రభాత వార్త

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈనెల 21న ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ శనివారం విలేకరులకు వివరించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ శ్రీనివాసరావు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సారధ్యంలో గరివిడి పార్టీ కార్యాలయం వద్ద పండగ వాతావరణం లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. [illegible]

## స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలి : చైర్ పర్సన్ బంగారు సరోజిని

నెల్లిమర్ల,డిసెంబర్ 20, ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయతీ కమిషనర్ జనార్ధన రావు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ "పరిసరాలు, నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా మార్చడం ద్వారా స్వయం ఉపాధి, వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై సచివాలయ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది వ్యాపారస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ సంచుల బదులుగా గుడ్డ సంచులను మాత్రమే వాడాలని అన్నారు. వైస్ చైర్పర్సన్ బంగారు సరోజినీతోపాటు, నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ సముద్రపు రామారావు, నగర పంచాయతీ కమిషనర్ ఎస్ జనార్ధన రావు, నగర పంచా యతీ మేనేజర్ టి.జయరాం, పలు వార్డుల కౌన్సిలర్లు, మెప్మా సీఎం గేదెల రాము కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత అందరి లక్ష్యం కావాలి.. ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారు రాజు

భోగాపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రం భోగాపురంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బంగార్రాజు మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యమని అన్నారు. చెత్తను వేరు చేసి వినియోగయోగ్యంగా మార్చే ఈ కేంద్రం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి పిడుగు తోట రావు, ఎంపీటీసీలు పిడుగు వెంకట సత్యం, గనగళ్ళ బాబాజీ, సీనియర్ నాయకులు కొమ్మూరు శుభోషణరావు, బొడ్డ హరిబాబు, పసుపులేటి లోకేష్ బాబు, ఏఎంసి డైరెక్టర్ గరి వెంకటరమణ, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలి..డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

శృంగవరపుకోట,డిసెంబర్20, ప్రభాతవార్త



మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలని ఎస్.కోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు తెలిపారు. శని వారం ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ తాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సి పాల్ పాల్గొని మాట్లాడుతూ మన పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకుటునే మనం ఆరోగ్యంగా ఉంటామని అందువలన ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు,పలువురు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## కొత్త బ్రిడ్జిపై ట్రైల్ రన్: ఎమ్మెల్యే బోనెల విజయ్చంద్ర

పార్వతీపురం, డిసెంబర్20, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ విజనరీ నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో నియోజకవర్గంలో కీలక మైన రహదారులు, బ్రిడ్జల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని ఎమ్మెల్యే విజయ్చంద్ర అన్నారు. సీతానగరం వద్ద సువర్ణముఖి నదిపై 12 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జను, శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే బ్రిడ్జిపై ట్రైల్ రన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ బ్రిడ్జికి శంకుస్థాపన చేసిందని గత ప్రభుత్వం వైసిపి హయాంలో బ్రిడ్జి పనులు నత్త నడకన నడిచాయని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రిడ్జి పనులను వేగవంతం చేసి పూర్తి చేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రదానవసరంగా త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టులను ప్రజలకు అందుబాటులోకి తెస్తుందనిఅన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవటం మన అందరి బాధ్యత- ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం డిసెంబర్ 20 ప్రభాత వార్త



మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నియోజకవర్గంలో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం లో ఎల్విన్ పేట కూడలిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.వి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆమె పాల్గొన్నారు. ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. మనం నివసించే పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, తోఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలస్యమైతే అడిగే వారెవరు?

మక్కువ డిసెంబర్ 20 ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన లేకుండా వెళుతున్నారు. పాఠశాలకు 9 గంటల కన్నా ముందే వెళ్లాల్సినప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం తొమ్మిది గంటలకు మండల కేంద్రంలో బయలుదేరుతున్న దృశ్యాలు కనబడుతున్నాయి. ప్రభుత్వం ఫేస్ రికగ్నేషన్ ద్వారా ఉపాధ్యాయులకు హాజరు పెట్టినప్పటికీ హాజరును పర్యవేక్షించేవారు ఉన్నారా లేరా అనేది ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గిరి శిఖర గ్రామాలైన బాగుజోల వంటి పాఠశాలలకు సమయానికి ముందే ఉపాధ్యాయులు వెళ్లినప్పటికీ మైదాన ప్రాంతంలో మాత్రం ఉపాధ్యాయులు లేటుగా వెళ్లినా మనని ఎవరు అడిగేది అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సమయపాలన లేకుండా పాఠశాలలకు వెళుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని సమయానికి పాఠశాలకు వెళ్లేలా చూడాలని కోరుకుంటున్నారు.

## గరివిడిలో ఉత్సాహంగా స్వచ్ఛ ఆంధ్రా ..స్వర్ణాంధ్ర

గరివిడి డిసెంబర్,20 ప్రభాత వార్త



కొండపాలెం(గరివిడి)మేజర్ పంచాయతీ లో శనివారం స్వచ్ఛ ఆంధ్రా.. స్వర్ణాంధ్ర కార్యక్రమం ఉత్సాహ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు విద్యార్థులు కాలువలు పరిశుభ్ర పరిచారు.రహదారుల్లో నెలకొన్న చెత్త తొలగించారు.మొక్కలు నాటి పచ్చ ధనానికి శ్రీకారం చుట్టారు. పరిశుభ్రతపై ర్యాలీ చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం వి బి సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు, ఈఓఆర్ డి పుష్పాంజలి, కొండపాలెం కార్యనిర్వహణాధికారి వేణు గోపాల్ ,కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, టిడిపి పట్టణ అధ్యక్షుడు తూట శ్రీను,గరివిడి మండల టిడిపి కార్యదర్శి శీరపు శ్రీను పంచాయతీ అధికారులు,సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రామానుజన్ గణిత టాలెంట్ టెస్ట్కు అనూహ్య స్పందన

సాలూరు డిశంబర్ 20 ప్రభాతవార్త




సాలూరు పట్టణంలో రామానుజన్ మ్యాథమెటిక్స్ క్లబ్ స్థాపించి 25 ఇయర్స్ అయిన సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకులు మాస్టర్ రంభ రజనీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం అందులో భాగంగా నియోజకవర్గం స్థాయిలో 10వ తరగతి స్టూడెంట్స్కు రామానుజన్ గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు.ఈ టాలెంట్ టెస్ట్ కు నియోజకవర్గంలో ఉన్న 24 హై స్కూల్స్కు చెందిన 389 మంది స్టూడెంట్స్ హాజరయ్యారు. మాస్టర్ మాట్లాడుతు మ్యాథమెటిక్స్లో విద్యార్థులకు ఆసక్తి కలిగించలని మాస్టారు 2001 ఏడాదిలో స్థాపించామన్నారు. అలాగే అప్పటి నుండి ప్రతి సంవ త్సరం గణిత ప్రతిభా పోటీలు నిర్వహిస్తు న్నామని క్లారిటీ ఇచ్చారు.అలాగే ఈనెల 22వ తేదీ రామానుజన్ జయంతి సందర్భంగా టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని స్థానిక విలేకరులకు తెలియజేశారు.కొల్లి.గిరిబాబు,ప్రసాద్, సంతోష్,రాజేష్, ఉమామ హేశ్వరరావు పాల్గొన్నారు.

## బంగ్లాదేశీయులకు చిక్కిన మత్స్యకారులను తీసుకొస్తాం.. ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు

భోగాపురం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి పొరపాటున వెళ్లి బందీలుగా మారిన మత్స్యకారులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. బందీలైన వారి కుటుంబ సభ్యులు శనివారం మండలంలోని పోలిపల్లి గ్రామంలో బంగార్రాజును కలిశారు. తమ ఆవేదనను తెలియజేశారు. తమ కుటుంబ సభ్యులను వెంటనే స్వగ్రామాలకు తీసుకురావాలని వారు కన్నీటి పర్యంతమవుతూ కోరారు. బంగ్లాదేశ్లో బందీలుగా ఉన్న 9 మంది మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించిన బంగార్రాజు, ప్రతి కుటుంబానికి 5 వేల రూపాయల వంతున నగదు సహాయం చేశారు. ఒక్కో బియ్యం ప్యాకెట్ చొప్పున వితరణగా అందజేసి భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి, మత్స్యకారులు త్వరగా విడుదలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ చిన్నారావు, టీడీపీ నాయకులు గురుమూర్తి, బడే నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు

విజయనగరం డిసెంబర్,20 ప్రభాతవార్త ప్రతినిధి




పట్టణంలోని పోర్ట్ సిటీ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టు కున్నాయి. లెర్నింగ్ ఫెస్ట్ 2025u26 పేరిట నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం పాఠశాల లో పండగ వాతావరణం నెలకొంది. స్టేట్, సిబిఎస్ ఈ విభాగాల విద్యార్థులు 850 ప్రదర్శనలు చేసి తమలో ఉన్న ప్రతిభను ప్రదర్శించుకున్నారు. పోర్ట్ సిటీ పాఠశాల చైర్మన్ శివ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పదును పెట్టేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదకారిగా నిలుస్తాయన్నారు.వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొని పలు అంశాలను వివరించారు. కాగా విద్యార్థులు రక్త ప్రసరణ వ్యవస్థ,పైథాగ్రసి సిద్ధాంతం, సైన్స్, గణితం, సోషల్ ,తదితర విభాగాల విభిన్న ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింప జేసాయి. ప్రదర్శనలు తిలకించే వారికి వైజ్ఞానిక ప్రదర్శన అంశాలను విద్యార్థులు వివరించి వారినుండి ప్రశంసలు అందుకున్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త



## క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

బొబ్బిలి డిసెంబరు 20 ప్రభాతవార్త

స్థానిక అభ్యుదయ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది శనివారం అభ్యుదయ పాఠశాల అభ్యుదయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన క్యాన్సర్ ఉచిత శిబిరానికి విం్ర క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో అవగాహన శిబిరంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు ఎం కూర్మినాయుడు ప్రిన్సిపాల్ చింత శారద వైద్య శిబిరం ప్రతి సంవత్సరం ఇలా సామాజిక సేవలు చేయడం అభ్యుదయ పాఠశాలకు పరిపాటుగా మారిందని చెప్పవచ్చు ఇలా చేయడంపై పలువురు ఆ కుటుంబానికి అందించారు వీరిలో కొంతమందికి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని వైద్యులు సూచించారు.

## శ్యామాయవలసలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

మెరకముడిదాం, డిసెంబరు 20 ప్రభాతవార్త



మెరకముడిదాం మండలం శ్యామాయవలసలో డిప్యూటీ ఎంపిడిఓ ఎస్.వి.ఆర్.కె పట్నాయక్ ఆధ్వ ర్యంలో శనివారం 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' నిర్వహించారు. ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ, తడి - పొడి చెత్తలు వేరు చేయుటపై నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ, మానవహారం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక సాధికారత కోసం "ఒక కుటుంబం ఒక పారి శ్రామికవేత్త" విధానాన్ని ప్రోత్సహిస్తుందని.. పర్యావరణ సమస్యలకు, స్థానిక పరిష్కారాలను గుర్తించేందుకు యువత కోసం నెట్ వర్కింగ్ కార్యక్రమాలలును ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి శాంతమ్మ, ఆరోగ్య, అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులతో చెత్త బండ్లు పంపిణీ

మెరకముడిదాం, డిసెంబరు 20 ప్రభాతవార్త

మండలంలో మెరక ముడిదాం పంచాయతీలో గ్రీన్ అంబాసి డర్లకు మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, సర్పంచ్ ప్రతినిధి కెవిఎస్ఆర్ కె ప్రసాద్ చేతుల మీదుగా 15వ ఆర్థిక సంఘ నిధులతో చెత్త బండ్లు పంపిణీ చేశారు. ఎట్టకేలకు పంచాయతీకి చెత్త బండ్లు రావడంతో పారిశుద్ధ్య కార్మికుల తో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి చందక శ్రీరాములు నాయుడు, పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో గ్రామాలలో విస్తృత ప్రచారం

కొత్తవలస డిసెంబర్ 20, ప్రభాతవార్త

వియ్యంపేట పిహెచ్సి పరిధిలో వైద్యాధికారి ఆదేశాలు మేరకు 8 సచివాలయాలలో 27 గ్రామాలలో మైక్ ద్వారా ఆటోలో పల్స్ పోలియో పై విస్తృత ప్రచారం చేసినట్లు హెల్త్ అసిస్టెంట్ ఎల్.సత్యారావు తెలిపారు. డిసెంబరు 21,22, 23తేదీలలో పోలియో చుక్కలు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## లెప్రసీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్ రామునాయుడు

వేపాడ, డిసెంబరు 20, ప్రభాతవార్త



గ్రామస్తులు లేప్రసి వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని చినగుడిపాల గ్రామ సర్పంచ్ భోజంకి రామునాయుడు కోరారు.వేపాడ మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ విజ్ఞప్తి మేరకు వేపాడ పీహెచ్సీ వైద్యాధికారి ఎం.వేణు పర్యవేక్షణలో శనివారం అత్యవసరంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చినగుడిపాల గ్రామంలో ఇద్దరు వ్యక్తులకు లెప్రసీ వ్యాధి సోకినట్టు గుర్తించడం జరిగిందని, ఈ నేపథ్యంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వ్యాధి నిర్మూలనకు సహకరించాలని కోరారు. అలాగే ఈనెల 21, 22, 23 తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి ఎం వేణు కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఆంజనేయులు, సత్యనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాయ ఉత్పత్తిపై శిక్షణ

మెరకముడిదాం, డిసెంబరు 20, ప్రభాతవార్త

ఒ.ఎస్.ఆర్.పై శిక్షణా కార్యకమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అయింది. ఇంచార్జి ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగినది. పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ సహాయ కులు, సర్వే సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, వీఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగినది. డిప్యూటీ ఎంపీడీవో చందక శ్రీరాములు నాయుడు, ఎస్విఆర్ కె.పట్నాయక్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ ఉత్పతి ప్రక్రియ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇంచార్జి ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్, చెరువులు, నీటి సరఫరా వ్యవస్థ, రోజువారి మార్కెట్లు, వాణిజ్య భవనాలు ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులుగా వనరులుగా ఉపయోగపడతాయని సూచించారు. రిసోర్స్ పర్సన్సగా పి.రాంబాబు, వీఆర్వో పి.తిరుపతి, ఇంజనీరింగ్ సహాయకులు ప్రసన్న, డిజిటల్ సహాయకులు ఎం.అరవింద్, సర్వేయర్ సహాయకులు లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యతతో పంచాయతీల ఆదాయ ఉత్పత్తిపై శిక్షణ

దత్తిరాజేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



సాంకేతిక నైపుణ్యతతో పంచాయతీలను సొంతఆదాయ వనరులు ఉత్పత్తి పెంచుకోవచ్చని ఇంచార్జ్ ఎంపీడీవో శివాజీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు డిజిటల్ సహాయకులు సర్వే సహాయకులు ఇంజనీరింగ్ సిబ్బంది వీఆర్వోలకు సమ్మెత్వ ఓఎస్ఆర్పై శనివారం శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శివాజీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న ఇల్లులు ఖాళీ స్థలాలకు పార్సెల్ పోర్టు మ్యాప్ ద్వారా స్థలాలు గుర్తించి పట్టాలు మంజూరు చేయాలన్నారు డంపింగ్ యార్డ్ చెరువులు నీటి సరఫరా వ్యవస్థ గ్రామ పంచాయతీ ఆదాయ వనరులుగా ఉపయోగపడతాయని వాటిద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి శివరామకృష్ణ శ్రీను రిసోర్స్ పర్సన్గా శిక్షణఇచ్చారు.

## సొంత వనరులను మెరుగుపరచాలి: ఎంపీడీవో

మక్కువ డిసెంబర్ 20 ప్రభాతవార్త



స్వమిత్వ టెక్నాలజీ ఉపయోగించడం ద్వారా గ్రామ పంచాయితీల సొంత వనరుల ఆదాయాలను మెరుగుపరిచడానికి వ్యూహాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం పంచాయితీ కార్యదర్శుల కు, డిజిటల్ సహాయకులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, విలేజ్ సర్వేయర్లకు, విఆర్ఓలకు మండల ప్రజా పరిషత్ మక్కువ మండలములో ఎంపీడీఓ అర్జునరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. డిఎల్పిఓ ఎం.నాగభూషణరావు, ఎన్.సూర్యనారాయణ- డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ. గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో, ఎం.ఫణిభూషణ్ పాల్గొన్నారు.



## వైసీపీ నుండి జనసేన పార్టికి..

కురుపాం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలో తిత్తిరి పంచాయతీ బల్లెరుగూడ గ్రామంలో కురుపాం మండల జనసేన పార్టీ అధ్యక్షులు నేరేడుబెల్లి వంశీ ఆధ్వర్యంలో తిత్తిరి పంచాయతీ వైసీపీ మాజీ సర్పంచ్ బిడ్డిక ఆడాయి. సుమారుగా 80 కుటుంబాలు వైసీపీ నుండి జనసేన పార్టీలో శనివారం చేరారు. పవన్ కల్యాణ్ ఆశయాలు వారు చేస్తున్న అభివృద్ధి జనసేన పార్టీ నిబద్ధత సిద్ధాంతాలు నచ్చి పార్టీ కండువాలు ధరించి జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నేరేడుబిల్లీ. వంశీ, అధికారి అనిల్ ఇకపై అన్ని విషయాల్లో సమస్యలో అండగా ఉంటామని పార్టీ కూడా అండగా ఉంటుందని తెలిపారు. గిరి శిఖర గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నియోజక వర్గ నాయకులు అధికారి అనిల్ గండిమాని అజయ్ కుమార్ బిడ్డిక సురేష్ కె.కామేశ్వరరావు పత్తికి మాధవ రాంబాబు నూకరాజు వెంకట్రావు జనసైనికులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కొమరాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త



బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి దామోదర్రావు సూచించారు. శనివారం కొమరాడ మండలం కేజీబీవీ విద్యాలయం లో బాల్యవివాహాల నిర్మూలనకు బాల్య వివాహ ముక్తభారత్ కార్యక్రమం చేపట్టి న్యాయ విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బాలివివాహం వల్ల బాలికల విద్య రక్షణ ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకొని అవకాశాలను దూరం చేస్తుందన్నారు. కొమరాడ ఎస్సై కె.నీలకంఠం మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నటువంటి కొత్త చట్టాలపైన అవగాహన, సమాజంలో మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల జరుగుతున్న నేరాలను, ఆన్లైన్ మోసాలను, గంజాయి వంటి మారకద్రవ్యాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.




## పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివాస్

**అడ్డతీగల, డిసెంబర్ 20, ప్రభాతవార్త**




అడ్డతీగల గ్రామ పంచాయతీలో శనివారం సెక్రెటరీ కె.రాంబాబు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉన్నది అని స్వచ్ఛ ఆంధ్ర దివాస్ ర్యాలీ నిర్వహించినారు. అనంతరం మార్కెట్ యార్డ్ అంతా శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, వీఆర్వో రాదయ్య. సర్వేరు. సచివాలయం స్టాఫ్, సి.ఎల్.ఏ.పి మిత్ర, ఎస్.హెచ్. జి మెంబెర్స్, సి. ఆర్.పి లు పాల్గొన్నారు.

## 23న జిల్లా స్థాయి టీచర్స్ టోర్నమెంట్

**పాడేరు,డిసెంబం 20, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న టీచర్స్ టోర్నమెంట్,, క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 23 వ తేదీన ప్రభుత్వ ఉన్నత పాఠశాల/ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో, మేల్ టీచర్స్ కు క్రికెట్ మరియు ఫీమేల్ టీచర్స్ కు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖాధికారి కె. రామకృష్ణరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు, ముందుగా మండల స్థాయిలో సెలెక్షన్స్ చేయడం జరిగినదని, తరువాత డివిజన్ స్టాయిలో పోటీలు నిర్వహించడం జరిగిందని ఇప్పుడు జిల్లా స్తాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్తాయిలో మరల సెలెక్షన్ చేసి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని డి ఈ ఓ తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీల సెలెక్షన్స్ లో ప్రతిభ అధారంగా సెలక్షన్స్ చేయడం జరుగుతుందని,, తెలిపారు, ఈ జిల్లా స్థాయి పోటీలకు,, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాంగి సూరిబాబు సమక్షంలో జరుగుతుందని అయన తెలిపారు.

## 104 ఉద్యోగుల సమస్యలపై వినతి

**అడ్డతీగల, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



రాష్ట్ర కార్యాచరణలో భాగంగా 104 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శనివారం దుప్పులపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన కు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో పైలట్ బి.వి.రమణ, డీఈవోస్ రామకృష్ణ పాల్గొన్నారు.అర్జీ ద్వారా 104 ఉద్యోగులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న సేవా సంబంధిత ఇబ్బందులు, విధి భద్రత, జీతభత్యాల అంశాలు, ఉద్యోగ హక్కుల పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. ఈ సమస్యలు ఉద్యోగుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ స్పందన స్పందిస్తూ, అర్జీలో ప్రస్తావించిన అంశాలను సమగ్రంగా పరిశీలించి, ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## విద్యా ప్రమాణాలను మెరుగు పరచండి. ఎంఈఓ

**డుంబ్రిగుడ: డిసెంబర్ 20: (ప్రభాతవార్త**



చిన్నారుల్లో విద్యా ప్రమాణాల మెరుగు పరచాలని మండల విద్యాశాఖ అధికారి2 గెన్ను చెప్పారు. కిల్లోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో" మాసాంతర క్లస్టర్ సమావేశాన్ని నిర్వహిస్తూ ప్రతిఒక్క చిన్నారి బడిలో వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల నిర్వాహణతోపాటు పిల్లల హాజరు శాతాన్ని పెంచి విద్యాభివృద్ధిని పెంపొందించాలని సూచించారు. సమయపాలన, చిన్నారుల్లో విద్యా ప్రగతియే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో ప్రేమ్‌సాగర్

**డుంబ్రిగుడ: డిసెంబర్ 20: ప్రభాతవార్త**



ఆరోగ్యకర జీవన శైలిని అవలంభించడడినికి స్వచ్ఛతతోనే సాధ్యపడుతుందని స్థానిక ఎంపీడీఓ ప్రేమా సాగర్ అన్నారు. మండల కేంద్రంలో స్వర్ణాంధ్రస్వచ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీని నిర్వహించి, మూడు రోడ్ల కూడలిలోని జాతీయ రహదారిలో మానవహారాన్ని చేపట్టి ప్రతిజ్ఞను చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పంతో గ్రామాలు స్వచ్ఛత ఉండాలనే ఆకాంక్షతో పని చేస్తున్నాయన్నారు స్వచ్ఛతకు సమన్వయంతో కలిసి ముందడుగు వేసి గ్రామాల పరిశుభ్రతకు తోడ్పాటునిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవం

**- 10 కిలోమీటర్లు పరిధిలో ఇంటివద్దకే పార్సిల్ డెలివరీ: ఆర్టీసీ డియం పీ.శ్రీనివాసరావు**

**పాడేరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త**

ఈ నెల 20 వ తేదీ నుంచి జనవరి 19 వ తేదీ వరకు ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవం నిర్వహించనున్నామని పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పీ.శ్రీనివాసరావు పేర్కొన్నారు.2021 ఏడాది సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ఆర్టీసీ కార్గో విభాగం నందు డోర్ డెలివరీ ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రచార మాసోత్సవంలో భాగంగా ఆర్టీసీ కార్గో లోబుక్ చేసిన యాభై కేజీలు పార్సిల్,కొరియర్ ను మీ ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేయనున్నట్టి డిఎం శ్రీనివాసరావు తెలిపారు.పార్సిల్ కౌంటర్ నుంచి 10 కిలోమీటర్లు పరిధిలో ఈ డోర్ డెలివరీ మీ ఇంటి వద్దకే వస్తుందని డి ఎం తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ 84 ముఖ్యపట్టణాల్లో ఈ డోర్ డెలివరీ సదుపాయం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నివర్గాల ప్రజలను పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పీ.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు.

## పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆదుకోండి

**హుకుంపేట, డిసెంబర్ 20,ప్రభాతవార్త**




సామాజికఅసమానతల, పోరాట యోధుడు, ప్రజానాట్యమండలి కళా కారుడు,సీపీఎం పార్టీ నాయకుడు, కామ్రేడ్, పెంచులయ్య కుటుంబా నికి విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు జీవన్ కృష్ణ కార్తీక్ చిన్నారావు ఆధ్వర్యంలో ఈరోజు శనివారం వారపు సంతలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాయులు టి క్రిష్ణరావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ విరాళాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువతరం అనేక చెడు వ్యసనాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకొంటున్నారన్నారు. మానవతావాదులు తమకు తోచిన విరాళలు ఇచ్చి పెంచులయ్య కుటుంబానికి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ ,జీవన్ కృష్ణ, నాయకులు చిన్నారో, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కె నందిని,జాన్ పడాల్ టీ.చరన్ ,శదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా పాయం వెంకయ్య

**కూనవరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా కూనవరం మండలానికి చెందిన పాయం వెంకయ్య నియమతులయ్యారు. గతంలో ఈయన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్ర పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర సెల్ అధ్యక్షుడు పాంజి రాజారావు ఉత్తర్వులను అందజేశారని పార్టీ వర్గాలు వెల్లడించారు.

# 10 అంబులెన్స్‌లను ప్రారంభించిన ఎంపి తనూజరాణి,కలెక్టర్ దినేష్‌కుమార్

**పాడేరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ మరుమూల ప్రాంతాల నుండి రోగులకు తరలించుటకు, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను అప్పటి రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి పార్లమెంట్ నిధుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన 10 నూతన అంబులెన్స్‌లను సమకూర్చి అరకు ఎంపి డా. గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, పాడేరు ఐ.టి.డి.ఏ కార్యాలయం ఆవరణలో శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు డా. గుమ్మ తనూజరాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్‌లు ఎంతో దోహదపడతాయని గిరిజన ప్రాంత ప్రజలు,రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి తనుజరాణి పిలుపు నిచ్చారు. అత్యవస రోగులకు ఈ అంబులెన్స్ సేవలు వినియోగ పడనున్నాయన్నారు. కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్‌లు ఏర్పాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికే పి.హెచ్.సి అంబులెన్స్ లు, 108 అంబులెన్స్ సేవలు, 102 (తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్) వాహన సేవలు, 104 వాహన వైద్య శిబిరాలు, బైక్ అంబులెన్స్ సేవల ద్వార రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు, ఎం.ఎల్.సి డా. కుంబా రవిబాబు,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సి హెచ్ కమల కుమారి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) డా కిరణ్ కుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు, పాడేరు యం.పి.పి ఎస్ రత్నకుమారి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

**: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**పాడేరు,డిసెంబర్ 20, ప్రభాతవార్త**



ఈ నెల 21వ తేది ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడు తున్న పల్స్ పోలియో కార్యక్రమనికి ముందుగా అవగాహన ర్యాలీని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పాడేరు ఐ.టి.డి.ఏ కార్యాలయ ఆవ రణలో జెండా ఊపి పల్స్ పోలియో ర్యాలీను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు గాను అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి విధిగా పోలియో వేయించాలని పిలుపునిచ్చారు. ఈనెల 21, 22, 23, తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులను అవగాహన కలిపించి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యాక్రమంపై గోడ ప్రతులు, బ్యానర్లు, పోస్టర్లు అతికించాలని అవగాహన కార్యాక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని తెలియజేసారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లు, పర్యవేక్షకులు, సి.హెచ్.వోలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల యాజమాన్యం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఎంహెచ్ఓ డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. అనంతరం వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు ఎంపి గుమ్మ తనూజ రాణి, పాడేరు శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు, ఏం.ఎల్.సి డా.కుంబ రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి, యం.పి.పి ఎస్ రత్నాలమ్మ, ప్రజా ప్రతినిధులు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సి.హెచ్ కమల కుమారి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) డా కిరణ్ కుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు, నైస్ ఫౌండేషన్ సంస్థ ప్రోగ్రాం కొ ఆర్డినేటర్ శిల్పా ప్రోగ్రాం అధికారి జగన్నాధరావు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గున్నారు.

## బాల్య వివాహాలు అరికట్టే బాధ్యతా మనందరిది

**రంపచోడవరం. డిసెంబర్ 20: ప్రభాతవార్త**




ఏజెన్సీలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే బాధ్యత మన అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే విధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులతో, విద్యార్థులతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నివారించే విధంగా ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత ముఖ్య అతిథులు హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడ వరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలన కొరకు ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని అదేవిధంగా అన్ని పాఠశాలలలో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీల నివారణ కొరకు ఎక్కడికక్కడ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓలు కె ఉమా, ఎల్ శాంతికుమారి, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌పై యుద్ధం చేద్దాం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రను సాధిద్దాం

**- టిడిపి అరకు ఇన్చార్జి, సియ్యారి దొన్ను దొర**

**అరకు రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**




ప్లాస్టిక్‌కు మనకు జరిగే యుద్ధంలో మనుషులే గెలవాలని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ప్లాస్టిక్ అనే భూతాన్ని నాశనం చేయకపోతే అది మనల్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. అరకు టౌన్షిప్ లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై ప్రజల నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక రూపాలలో ప్లాస్టిక్ వినియోగంపై ప్రచారం చేస్తున్న ప్రజలు ఆ స్థాయిలో వినియోగం తగ్గించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్‌ను ఉపయోగించొద్దని సూచించారు. బజారుకు వెళ్లినా, ఇతర ఏ సామాగ్రి కొనాలన్నా గుడ్డ లేదా నార సంచులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఏఎంసిచైర్మన్ బోరి లక్ష్మీ, నాయకులు కిల్లో కుమార్, సోనాయి గంగ, జ్యోతి, కొమ్ములు నాయుడు, గొల్లోరి సుబ్బారావు, చందు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో పల్స్ పోలియో ర్యాలీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త**



రాజవొమ్మంగిలో శనివారం పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. సుష్మ ఆధ్వర్యంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీని నిర్వహించారు. అల్లూరి జంక్షన్‌లో మానవ హారం నిర్వహించారు. డా.సుష్మ మాట్లాడుతూ 0 నుండి 5సం. పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాల న్నారు. పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్ములిద్దామన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, పోలియో రహిత భారత్ మన లక్ష్యమని, చిన్నారుల భవిష్యత్తు మనందరి బాధ్యత అంటూ నినాదాలను చేశారు.డా. సుష్మ, పద్మావతి చీడిపల్లి ప్రసాద్, శ్రీధర్, అప్పలనర్స, లక్ష్మణ్, దేవి, రామారావు,నాగేశ్వరరెడ్డి, సత్యనారాయణ, ఫార్మసిస్ట్ అప్పలరాజు, అర్జున్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు ముర్రం రాజుబాబు, అధికారి సత్యనారాయణ, చింతల నానీబాబు, లక్ష్మయ్య,ఆశావర్కర్స్, యం. ఎన్. ఓ.గోపి, ఆశ్రమోన్నత విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మన హిందూ సాంప్రదాయాలు దేశానికే ఆదర్శం

**రాజవొమ్మంగి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



మన హిందూ సాంప్రదాయాలు దేశానికే ఆదర్శమని సమర సతసేవా ఫౌండేషన్ విభాగ ధర్మ ప్రచారక్ జగన్నాద్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి వెంకటేశ్వరస్వామి ఆలయం ధర్మకర్త అడ్డూరి సత్యంబాబు అధ్యక్షతన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ మన సాంప్రదాయాల్లో చెట్లు, నీరు, భూమి, ప్రకృతిని ఆరాధిస్తామన్నారు. కార్యక్రమంలో అడ్డూరి సత్యంబాబు, పల్లాల నారాయణ రెడ్డి, ఈక లక్ష్మీ, కినపర్తి రాజబాబు, వెంకట కృష్ణారావు, విశ్వనాథ్ రెడ్డి, మల్లుదొర, శివకృష్ణ,శేషగిరి భక్తులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

**చింతూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త**



భవ్య భవ్య యాజమాన్యం 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని 104 ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 104 ఉద్యోగుల సమస్యలను కార్యదర్శి ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోవడంతో అతని సస్పెండ్ చేస్తూ భవ్య యాజమాన్యం లెటర్ ఇవ్వడం జరిగిందని, దాన్ని రద్దుచేసి అతనిని విధుల్లోకి తీసుకోవాలని 104 చింతూరు ఉద్యోగులు డిమాండ్ చేశారు. తగ్గించిన జీతాలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, ఏడాదికి 15 రోజులు క్యాజువల్ లీవ్స్ ఏర్పాటు చేయాలని, బఫర్ ఉద్యోగులు నియమించాలని, పే స్లిప్పులు, ఐడి కార్డులు మంజూరు చేయాలని, గ్రామాల్లో 104 సేవలతో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, మందుల్లో అందుబాటులో ఉంచాలని, గతంలో అరబిందో యాజమాన్యం పెట్టిన బాకీలను చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 104 ఉద్యోగులు చింతూరు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**చింతూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త**



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చింతూరు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ జెండా ఊపి ప్రారంభించారు. డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమం ఉండటంతో అపుడే పుట్టిన శిశువుల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించినట్టు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య, తులసిపాక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. చింతూరు మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలను కలిగి ఉండడంతో సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాలు, కొండలపై ఉన్న చిన్నారులకు సైతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టి నూటికి నూరు శాతం విజయవంతం చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ర్యాలీలో చింతూరు ఎస్సై రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి జహంగీర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ముస్తాబ్ కార్యక్రమం ప్రారంభం

**పాడేరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



అల్లూరిసీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, తలార్ సింగి లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ముస్తఫా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలోని వసతులు,తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారి అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి బి కె పరిమల, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె రామకృష్ణారావు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో జాతీయ ఇంధన పొదుపు దినోత్సవ ర్యాలీ

**కొయ్యూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త**



జాతీయ ఇందన పొదుపు దినోత్సవ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైవ్ స్టార్ రేటింగ్ గల విద్యుత్ పరికరాలను వాడాలని, ఎల్ఈడి బల్బులు విధిగా వాడాలని, అనవసర విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, తడి చేతులతో ఎలక్ట్రికల్ పరికరాలను ముట్టుకోవద్దని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకం ద్వారా వచ్చే విద్యుత్ వినియోగ పరికరాలను వినియోగించుకోవాలని,ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించాలని, విద్యుత్తు పొదుపువలన భావితరాలకు ఉపయోగమని తెలుసుకోవాలని సూచించారు.

## ప్రతి విద్యార్థి పరిశుభ్రతతో ముందుకు వెళ్లాలి

**రంపచోడవరం, డిసెంబర్ 20. ప్రభాతవార్త**



ఏజెన్సీలో ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి ప్రతిరోజు ముస్తాభుగా ఉంటే మంచి ఆరోగ్య కరంగా ఉంటారని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం మండలం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల ఇర్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముస్తాబు ప్రోగ్రాం ప్రారంభోత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఐటీడీఏ పిడి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, ఏకలవ్య పాఠశాలలలో, కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న బాలబాలికలు ప్రతిరోజు ఉదయం లేవగానే కాలకృత్యాల అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్లే ముందు ముస్తాబు అవి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఏ రోజుకారోజు పాటలు చదువుకొని పై తరగతిలకు వెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, సహాయక అధికారి జె.శంభుడు, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాయపడిన ఎంపీటీసీని పరామర్శించిన వైసీపీ నేతలు

**కొయ్యూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త**



ఈ శుక్రవారం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న మండలంలోని డౌనూరు ఎంపీటీసీ, మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావును శనివారం మండల వైసీపీ నేతలు పరామర్శించారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, అలాగే వంకల కుమార్ తదితరులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీటీసీ బిడిజన అప్పారావు త్వరితగతిన కోలుకోవాలని నేతలు ఆకాంక్షించారు.

## కూనవరం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ

**కూనవరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**




కూనవరం నూతన ఎస్సైగా బొడ్డు రామకృష్ణ శనివారం రోజున బాధ్యతలను స్వీకరించారు. బదిలీలలో భాగంగా గతంలో వై. రామవరంలో పనిచేసిన ఈయన బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. ఇక్కడ పనిచేసిన ఎస్సై లతాశ్రీ పాడేరు మహిళా పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లడం జరిగింది.